అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 12-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 312 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

రాజ్యాంగ విలువలపై ఆర్‌ఎస్‌ఎస్‌ చీఫ్‌ దాడి

మోహన్‌ భగవత్‌ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : ముస్లింలపై విద్వేషాన్ని వెళ్లగక్కుతూ ఆర్‌ఎస్‌ఎస్‌ చీఫ్‌ మోహన్‌ భగవత్‌ చేసిన వ్యాఖ్యల్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఆర్‌ఎస్‌ఎస్‌ వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ...5లో

తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా శాంతికుమారి..

బీఆర్‌కే భవన్‌లో బాధ్యతల స్వీకరణ

- సీఎం సహా మంత్రులు, పలువురు ఉన్నతాధికారుల శుభాకాంక్షలు
- ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెడతా : శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్‌

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్‌)గా సీనియర్‌ ఐఏఎస్‌ శాంతి కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌ నిర్ణయం తీసుకున్నారు. తద్వారా తెలంగాణ తొలి సీఎస్‌గా ఆమె ఘనత సాధించారు. సోమేశ్‌ కుమార్‌ ఉందంతం నేపథ్యంలో సీఎస్‌గా ఆమెను నియమిస్తూ సాధారణ పరిపాలనాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వెంటనే మధ్యాహ్నం 3.15 గంటలకు ఆమె బాధ్యలను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.

1989 ఐఏఎస్‌ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి... ఎమ్మెస్సీ మెరైన్‌ బయాలజీ చదివి, అమెరికాలో ఎంబీఏ కూడా పూర్తి చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య వైద్య ఆరోగ్య రంగాలు, స్కిల్‌ డెవలప్‌మెంట్‌, అటవీశాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేండ్లపాటు పనిచేశారు. గతంలో నాలుగేండ్లపాటు సీఎం కార్యాలయంలో ప్రిన్సిపల్‌ సెక్రటరీగా, టీఎస్‌ ఐపాస్‌లో ఇండస్ట్రీ ఛేజింగ్‌ సెల్‌ స్పెషల్‌ సెక్రటరీగా కూడా ...2లో

కేంద్రం పెట్టదు.. అడుక్కోనివ్వదు

సాగునీటి ప్రాజెక్టులకు సహాయ నిరాకరణ పార్ట్‌-1

- పోయే పన్నులెక్కువ..వచ్చే రొక్కం తక్కువ
- కేసీఆర్‌ ప్రభుత్వం గరంగరం
- అప్పులకూ మోడీ సర్కారు ససేమిరా

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కారు వైఖరితో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నది. తెలంగాణ నుంచి పోయే పన్నులెక్కువ కాగా, ఢిల్లీ నుంచి వచ్చే రొక్కం మాత్రం చాలా తక్కువగా ఉంటున్నది. అంతేగాక సాధారణ కేటాయింపులు సైతం అత్తెసరే. దీంతో గులాబీ ప్రభుత్వం కేంద్రంపై గుర్రుమంటున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేంద్రం ఉత్తచేయి చూపిస్తుండటంతో సీఎం కేసీఆర్‌ తీవ్ర అసహనంలో ఉన్నారు.



ప్రాజెక్టులు-వ్యయం(రూ.కోట్లలో)

సంవత్సరం	కేటాయింపులు	ఖర్చు
2014-15	6489	8014.54
2015-16	11271.42	10933.57
2016-17	26625.32	15723.72
2017-18	25008.69	1 2994.27
2018-19	25000	956684
2019-20	8476.17	10521.44
2020-21	11043.36	11358.15
2021-22	16919.94 (రివైజ్డ్‌)	16919.94(రివైజ్డ్‌)
2022-23	22675.07	22675.07
మొత్తం	153508.97	118647.48

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్‌

ప్రతిష్టాత్మంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, మిషన్‌ భగీరథ, ఇతర పథకాలకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలంటూ పలుమార్లు స్వయంగా సీఎం, మంత్రులు ప్రధాని మోడీతోపాటు ఇతర కేంద్ర మంత్రులనూ కలిశారు. పదే పదే వినతులూ ఇచ్చారు. అయినా కేంద్రం కనీకరించలేదు. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి ప్రతియేటా వచ్చే నిధులకు గండీ కొట్టింది. రాష్ట్రాల ఆదాయాన్ని తన నియంత్రణలోకి తీసుకుని సమాఖ్య స్వభావాన్ని దెబ్బతిసింది. కేంద్రం ఇవ్వకపోగా, అప్పులు చేయడానికి సైతం ఎఫ్‌ఆర్‌బీఎం నిబంధనల పేర ఆటంకాలు సృష్టిస్తూ రాజకీయ కక్షకు ...5లో

పీఎల్‌జీఏ అగ్రనేత హిడ్మా హతం?

- బీజాపూర్‌-తెలంగాణ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్‌
- ధృవీకరించని పోలీసులు



(ఫైల్‌)

నవతెలంగాణ-చర్ల

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పీఎల్‌జీఏ అగ్రనేత మడవి హిడ్మా బీజాపూర్‌-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్టు సరిహద్దులో ప్రచారం జరిగింది. తెలంగాణ గ్రేహౌండ్స్‌, సీఆర్పీఎఫ్‌ కోబ్రా జాయింట్‌ ఆపరేషన్‌ నిర్వహించిందని, అందులో హిడ్మా మృతి ...2లో

గుంట భూమి వదిలిపెట్టం

- మాస్టర్‌ప్లాన్‌ రద్దు చేయకుంటే భవిష్యత్‌ కార్యాచరణ ప్రకటిస్తాం
- కామారెడ్డి మున్సిపల్‌ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
- భూములు పోతున్నాయని ఆందోళనలు
- తెల్లవారు జామునుంచే ముందస్తు అరెస్టులు

వివరాలు 3లో..

మనువాదుల ఆటలు సాగనివ్వం

టీచర్‌ మల్లికార్జునకు అండగా ఉంటాం

- దాడిచేసిన వారిని 24 గంటల్లోగా అరెస్ట్‌ చేయకుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- చలో కోటగిరికి వామపక్ష, బహుజన,విద్యార్థి సంఘాలు

వివరాలు 3లో..

నాటు పాటకు గోల్డెన్‌ గ్లోబ్‌



తొలిసారి ఆసియా పాటకు ప్రతిష్టాత్మక అవార్డు

చంద్రబోస్‌ సాహిత్యం..సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి

వివరాలు సినిమాలో..

కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మోటర్‌ వాహన చట్టం-2019 రద్దు చేసి ఆర్టీసీని పరిరక్షించాలి

- పెండింగ్‌ వేతన ఒప్పందం అమలు చేయాలి
- రవాణా రంగ కార్మికులు ఐక్యంగా పోరాడితే హక్కులు సాధ్యమే
- సంగారెడ్డిలో సంఘర్ష యాత్ర ముగింపు
- పట్టణంలో భారీ ర్యాలీ
- ముగింపు సభలో మాట్లాడిన చుక్క రాములు, ఎస్‌.వీరయ్య





నవతెలంగాణ-మెదక్‌ ప్రాంతీయ ప్రతినిధి

రవాణా రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల సంక్షేమం కోసం కేరళ తరహా సంక్షేమ బోర్డును తెలంగాణలోనూ ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్‌ చేశారు.ఆల్‌ఇండియా పబ్లిక్‌ అండ్‌ ప్రయివేట్‌ రోడ్‌ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్‌ ...5లో

నూతన విద్యావిధానంతో జాతివిభజన

రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా బీజేపీ ఏకపక్ష నిర్ణయం

- శాస్త్ర సాంకేతిక యుగంలో తిరోగమన పోకడలు
- విద్యాకార్పొరేటీకరణే మోడీ సర్కారు లక్ష్యం
- తెలంగాణలో సీపీఎస్‌ను రద్దు చేసి కేంద్రంపై బీఆర్‌ఎస్‌ పోరాడాలి
- రాష్ట్ర ప్రభుత్వాలకు ఓపీఎస్‌ అమలు చేసే హక్కు లేదనడం దుర్మార్గం
- 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి
- 'మన ఊరు-మనబడి' ప్రచారార్భాటం కావొద్దు
- ఉపాధ్యాయ ఖాళీలతో విద్యార్థులకు నష్టం
- పదోన్నతులు, బదిలీలు, నియామకాల కోసం ఐక్యఉద్యమాలు నిర్మిస్తాం : నవతెలంగాణతో టీఎస్‌యూటీఎఫ్‌ ప్రధాన కార్యదర్శి చావ రవి



ములాఖాత్‌

నూతన విద్యావిధానం(ఎన్‌ఈపీ)-2020ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతివిభజన కోసమే ఏకపక్షంగా తెచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ (టీఎస్‌యూటీఎఫ్‌) ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. ఎన్‌ఈపీ రాజ్యాంగ విలువలకు విరుద్ధమని చెప్పారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ఆధునిక కాలంలో తిరోగమన పోకడలతో విద్యావిధానాన్ని రూపొందించడం సరైంది కాదన్నారు. ఆర్టిఫిషియల్‌ ఇంటెలిజెన్స్‌ అండ్‌ మెషిన్‌ లెర్నింగ్‌, నానో టెక్నాలజీ, రోబోటిక్స్‌, సైబర్‌ సెక్యూరిటీ, డేటాసైన్స్‌ వంటి కోర్సులు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో సంస్కృతం, జ్యోతిష్యం వంటి కోర్సులు చదవాలనడం తిరోగమన విధానమేనని విమర్శించారు. విద్యాకేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణ, కార్పొరేటీకరణ కోసమే ఎన్‌ఈపీని తెచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ విధానం (సీపీఎస్‌)ను రద్దు చేసి కేంద్రంపై బీఆర్‌ఎస్‌ పోరాడాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. అయితే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ విధానం (ఓపీఎస్‌)ను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ కేంద్రం ప్రకటించడం దుర్మార్గమని విమర్శించారు. పెన్షన్‌ ఫండ్‌ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్‌ అథారిటీ (పీఎఫ్‌ఆర్డీఏ) చట్టాన్ని రద్దు చేయాలనీ, లేదంటే నిబంధనలను సవరించాలని కేంద్రాన్ని డిమాండ్‌ చేశారు. ఈనెల 13,14 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సాగర్‌ రోడ్‌ మన్నెగూడలో ఉన్న బీఎంఆర్‌ సార్థా కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ...5లో



జాతీయ యువ దినోత్సవం

స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా ప్రతి ఏట జనవరి 12న "జాతీయ యువ దినోత్సవం" ఘనంగా నిర్వహిస్తున్నాం. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలు, యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడం, ఆధునిక నైపుణ్యాలను అందించడం లాంటి పలు అంశాలను చర్చించే వేదికలుగా జాతీయ యువ దినోత్సవాలు వినియోగపడుతాయి. భారత ప్రభుత్వం 1984లో తీసుకున్న తీర్మానం ప్రకారం 12 జనవరి 1985 నుంచి ప్రతి ఏట స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా "జాతీయ యువ దినం (నేషనల్ యూత్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. వివేకానందుడి జీవితం లోంచి స్ఫూర్తిని నింపాలనే సదుద్దేశంతో దేశ నలుమూలల విస్తరించి ఉన్న విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, పౌర సమాజంలో యువతకు సంబంధించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సెమినార్లు, యోగాసనాలు, ర్యాలీలు, రక్తదాన శిబిరాలు, అవయవదాన ప్రతిజ్ఞలు, ప్రదర్శనలు, సంగీత వేదికలు, ధ్యానాలు, ప్రాణాయామాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, చర్చాగోష్టులు, యువజనోత్సవాలు, రేడియో ఉపన్యాసాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

నరేంద్రనాథ్ దత్త లేదా స్వామి వివేకానందుడు 12 జనవరి 1863న బెంగాలీ కుటుంబంలో భువనేశ్వరి దేవి-విశ్వనాథ దత్త దంపతులకు కలకత్తాలో జన్మించారు. రామకృష్ణ పరమహంస శిష్యరికంలో భారతీయ ఆత్మను, హిందూమత సారాన్ని, వసుధైక కుటుంబ భావనలను విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ మానవాళిని కుల మతాలకు అతీతంగా ఏకం చేసే ప్రయత్నాలు కొనసాగించారు. మత సామరస్యాన్ని కోరుకున్నారు.. నిస్వార్థ యువశక్తి వినియోగంతోనే దేశ భవిత సుసాధ్యమని గట్టిగా నమ్మి దేశ యువతను జాగృత పరిచారు. తన 39వ ఏట 4 జూలై 1902న మరణించిన వివేకానందుడు భారత జాతిని నిరంతరం జాగృత పరుస్తూనే ఉంటారు. సామాజిక పునరుజ్జీవనం, ఆధునిక భావనలను ప్రచారం చేయడంలో సఫలీకృతమైన వివేకానందుడి బోధనలు విశ్వజనీనాలు, నిత్య ప్రేరణలుగా నిలుస్తూనే ఉంటాయి. వాటిని అందిపుచ్చు కోవడం నేటి యువత బాధ్యత.


భారత దేశానికి మాత్రమే అందుబాటులో ఉన్న అపూర్వ వనరు అత్యధిక యువశక్తి అని మనకు తెలుసు. దేశ జనాభా(దాదాపు 140 కోట్లు)లో 15-59ఏండ్ల ఉత్పత్తి సామర్థ్య జనాభా దాదాపు 62శాతం ఉండడం, 25ఏండ్ల లోపు జనాభా 54శాతం ఉండడంతో మన దేశానికి యువ భారతం అని పేరుంది. భారతీయుల సగటు వయస్సు 29ఏండ్లు ఉండగా, అమెరికన్లకు 40ఏండ్లు, యూరోపియన్లకు 46ఏండ్లు, జపనీయుల సగటు వయస్సు 47ఏండ్లు ఉండటం గమనించాలి. యువ శక్తి అధికంగా ఉన్నప్పటికీ 73ఏండ్ల స్వతంత్ర భారతాన్ని పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, లింగ అసమానతలు, మతవిద్వేషాలు, అనారోగ్యాలు, అత్యాచార హత్యలు, హింసలు, పోషకాహార లోపం, అవినీతి, ఆర్థిక-సామాజిక-రాజకీయ అసమానతలు లాంటి పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 130వ ర్యాంకు, హ్యూమన్ కాపిటల్ ఇండెక్స్‌లో 115వ ర్యాంకు, గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 100వ ర్యాంకు, వరల్డ్ హాపినెస్ ఇండెక్స్‌లో 122వ ర్యాంకు, ఇన్‌క్లూజివ్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 62వ ర్యాంకు, జెండర్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 141వ ర్యాంకు, గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజెస్‌లో 145వ ర్యాంకులో ఉండడం అత్యంత విచారకరం. దేశం ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నింటికీ యువశక్తే సరైన సమాధానాన్ని వెదకాలి. యువత నాయకత్వం వహించి సమతా భారతిని నిర్మించాలి. శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను ప్రోది చేసుకుంటూ, వివేకానందుడి వారసులుగా మతోన్మాదాన్ని ఎండగట్టాలి. భరతమాత ముద్దు బిడ్డలుగా మానవీయ విలువలతో కూడిన ఆధునిక భారతాన్ని సుసాధ్యం చేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పదేపదే పాకిస్థాన్‌తో పోలికెందుకు?

"గోధుమ పిండి ధర కిలో రూ.150కి పెరిగింది. వంట గ్యాస్ 11.8కిలోల బండ ధర రూ.2,550. విద్యుత్ ఉత్పత్తి తగినంత లేక దుకాణాలను ముందుగానే మూసివేయాలని ఆదేశిస్తున్న అధికారులు. లీటరు పాల ధర రూ.108.71, కిలో బియ్యం రూ.245, డజను గుడ్ల ధర రూ.240, కోడి మాంసం కిలో రూ.548, కిలో ఉల్లి రూ.86, బ్రెడ్ రూ.108." పాకిస్థాన్ నుంచి వస్తున్న వార్తలివి. అక్కడ విద్యుత్ కొరత ఉంది. (మన గుజరాత్‌లో కూడా గత వేసవిలో గంటల కొద్దీ ఇండ్లకు, వారానికి ఒకసారి పరిశ్రమలకు కోత విధించారు) అక్టోబరులో సవరించిన ధరల ప్రకారం 50 యూనిట్లకు రూ.2 నుంచి 700 వరకు శ్లాబుల వారీ పెరుగుతూ రూ.20.82, అంతకు మించితే ప్రతియూనిట్‌కు రూ.23.92, ఇవి గాక ఇతర పన్నులు అదనం. అక్కడి ధరలతో పోల్చుకొని మన దేశంలో ధరలను చూడండి, నరేంద్రమోడీ పాలన జనాలకు మంచి రోజులు తెచ్చిందా లేదా అని భక్తులు రెచ్చిపోతున్నారు, అడ్డు సవాళ్లు విసురుతున్నారు. పాకిస్థాన్ తీవ్ర మైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నమాట నిజం. అక్కడ పరిస్థితులన్నీ సజావుగా ఉన్నట్లు, జరుగు తున్నదంతా సరైనదే అని ఎవరూ చెప్పటం లేదు. అవసరమూ లేదు. అలాంటి దేశం గురించి ఎక్కువగా చెబుతున్నదీ, పోలుస్తున్నదీ ఎవరంటే బీజేపీ నేతలు, మద్దతుదారులే. ఎందుకంటే అంతకంటే మెరుగైన దేశంతో పోల్చుకోనేందుకు వారి దగ్గర ఏమీ లేకపోవటమే. అక్కడ పెట్రోలు, డీజిలు ధరలు తక్కువ అంటే వెళ్లి అక్కడి నుంచి తెచ్చుకోవాలని ఎద్దేవా చేస్తారు.

పాకిస్థాన్ కంటే మన దేశంలోనే ధరలు తక్కువగా ఉన్నాయి కదా! అని ఎవరికైనా సందేహం కలుగుతుంది. నిజమే కనిపించేదాన్ని కాదని ఎలా అంటాం? ఎఎన్ఐ వార్తా సంస్థ జనవరి 7న పేర్కొన్నదాని ప్రకారం పాక్ పంజాబ్‌లో 15కిలోల గోధుమ పిండి సంచి ధర రూ.2,250 (కిలో 130 నుంచి 150వరకు ఉంది), అదే వార్తలో మండ్ గోధుమల ధర రూ.5,000కు తాకినట్లు కూడా పేర్కొన్నది. మండ్ అంటే 37 కిలోల 324 గ్రాములకు సమానం. ఈ లెక్కన కిలో గోధుమలకు అక్కడి రైతులు రూ.134 పొందుతున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక పేర్కొన్న ప్రకారం అదే మన రైతులు పొందుతున్నది రూ.28.50 మాత్రమే! ఇది ఘోరం అని అనిపించటం లేదూ! పాక్ రైతులు అంత మొత్తం పొందుతుండగా మన రైతులకు ఎందుకు ఇవ్వటం లేదు? మన రైతుల్ని పాకిస్థాన్ వెళ్లి అమ్ముకోమంటారా? ఒక డాలరుకు మన కరెన్సీ రూపాయి విలువ జనవరి 8న రూ.82.27 ఉంది. పాకిస్థానీ రూపాయి విలువ రూ.227.25గా ఉంది. మన ఒక రూపాయి 2.76 పాక్ రూపాయలకు సమానం. మన దేశ బహిరంగ మార్కెట్‌నుంచి పాకిస్థాన్ ఒక క్వింటాలు గోధుమలను దిగుమతి చేసుకుంటే వారు చెల్లించాల్సిన మొత్తం రూ.7,866 అవుతుంది. (మన బహిరంగ మార్కెట్ ధర కిలోకు రూ.28.50, దాన్ని పాక్ కరెన్సీలోకి మారిస్తే రూ.78.66, ఆ లెక్కన క్వింటాలు ధర రూ.7,866. కానీ పాక్ రైతులకు కిలోకు 134 వంతున 13,400 దక్కుతున్నట్లు ఎఎన్ఐ వార్తా సంస్థ పేర్కొన్నది. పాక్‌లో గ్యాస్ కిలో ధర రూ.216. మన దేశంలో రూ.76.20. గ్యాస్‌ను మనమూ దిగుమతి చేసుకోవాలి, పాకిస్థాన్ కూడా దిగుమతి చేసుకోవాల్సిందే. అందువలన తక్కువగా ఉన్న పాక్ కరెన్సీ విలువను చూపి అక్కడ ఎంతో ఎక్కువగా ఉన్నట్లు చిత్రించటాన్ని ఏమనాలి? రెండు కరెన్సీల పేర్లు రూపాయి కావటంతో మభ్య పెట్టేందుకు వీలు కలుగుతోంది. మన దేశంలో తక్కువ ఆదాయం వచ్చే వారు పెరిగిన ధరలతో ఎలా ఇబ్బందులు పడుతున్నారో పాకిస్థాన్‌లో కూడా మన కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుదల ఉన్నందున అక్కడి పేదలు కూడా ఒకింత ఎక్కువగా ఇబ్బందులు



పడుతున్నారు. అందువల్లనే పెట్రోలు, డీజిలు ధరలకు పన్నులు వడ్డిస్తే భారం మరింతగా పెరుగుతుంది కనుక మన మాదిరి పన్నులు లేనందున, దాని కరెన్సీ విలువ ఎంత తగ్గినా మనతో పోలిస్తే తక్కువ ధరలకు పెట్రోలు, డీజిలు అందుబాటులో ఉంటున్నది. విదేశీ చెల్లింపుల సంక్షోభం, రుణ భారంతో శ్రీలంక తీవ్ర పరిస్థితి ఎదుర్కొన్నట్లుగానే పాకిస్థాన్ కూడా అదే బాటలో ఉన్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. దివాలా కోరు విధానాలను అనుసరిస్తే ఏ దేశమైనా అదే విధంగా మారుతుంది. ప్రస్తుతం అస్థిరమైన జీడీపీ వృద్ధి రేటు, కరెన్సీ విలువ రికార్డు స్థాయికి పతనం, దానితో పాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, విస్తృతం అవుతున్న కరంట్ ఖాతా లోటు ఉంది. ప్రజల జీవనం తీవ్రంగా ప్రభావితం అవుతున్నది. వ్యవస్థాగతమైన ఆర్థిక సమస్యలేమిటో నిర్ధారించ కుండా రాజ్యం రెంటియర్ ఆర్థిక వ్యవస్థను తయారు చేసింది. (దీని అర్థం ఏమంటే కొత్త నిర్మాణాలేమీ లేకుండానే ఉన్న ఇండ్లకు అద్దె వసూలు చేసుకోవటం, బతకటం) సమాజంలో ఆర్థికంగా ఉన్నతులైన వారందరూ అనేక సబ్సిడీలు పొందటంలో నిమగ్న మయ్యారు. దీంతో ఉన్న అప్పులకు తోడు మరింతగా పెరిగాయి. అప్పులు పెరిగినప్పుడు పెట్టుబడులను ఆకర్షించటం, నవీకరణలు ప్రోత్సహించటం పాకిస్థాన్‌కు పెద్ద సవాలుగా ఉంది. చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కోవ టానికి ఒక కారణం నాలుగు దశాబ్దాలుగా వ్యవ సాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయటం. 1993-2020 సంవత్సరాలలో పాకిస్థాన్ కేవలం రెండు సార్లు ఆరుశాతం కంటే ఎక్కువగా వృద్ధి రేటును సాధించగా భారత్‌లో పద్దెనిమిది సార్లు ఉంది. పాకిస్థాన్ ఇప్పుడు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నమాట వాస్తవం. దీంతో వెంటనే దీనికి కారణం చైనా నుంచి తీసుకున్న అప్పులే అనే ప్రచారం మొదలైంది. డాన్ పత్రికలో రాసిన విశ్లేషణ ప్రకారం పాక్ పాలకులు అనుసరించిన విధానాలే ప్రస్తుత స్థితికి కారణం. గతంలో 22సార్లు ఐఎంఎఫ్ ఎందుకు రుణాలిచ్చి ఆదుకున్నట్లు? అప్పుడేమీ చైనా నుంచి ప్రాజెక్టు రుణాలు లేదా ఇతర రుణాలేమీ లేవు కదా? పాక్ అవసరాలకు లేదా అభివృద్ధికి పశ్చిమ దేశాలు తగినన్ని అప్పులిచ్చి పరిస్థితిని మెరుగుపరచి ఉంటే చైనా ప్రవేశానికి అవకాశం ఉండేది కాదు కదా! అవెందుకు ఇవ్వలేదు అంటే పాకిస్థాన్ లేదా మరొక దేశం అభివృద్ధి చెందితే వాటి మీద ఆధారపడటం లేదా దిగుమతులను తగ్గించు కుంటే వాటికి ఒరిగేదేమీ ఉండదన్న ఆలోచన తప్ప మరొకటి కాదు. మరి చైనా ఎందుకు పెట్టుబడులు పెడుతోంది, అప్పులు ఇస్తోంది అంటే పరస్పరం లబ్ది చేకూరుతుంది గనుక. చైనా -పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ (సిపిఇసి) 2015 నుంచి ఉనికిలోకి వచ్చింది. గల్ఫ్ దేశాల నుంచి చైనా దిగుమతి చేసుకుంటున్న ఇంధన ఓడలు మలేషియా - ఇండోనేషియా మధ్యన ఉన్న మలక్కా జల సంధి గుండా రాకపోకలు సాగించాలి. ఏ కారణంతోనైనా వాటికి ఆటంకం కలిగితే చైనా ఆర్థిక రంగం మీద తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. అందువలన ప్రత్యామ్నాయ మార్గ అన్వేషణలో వచ్చిందే సిపిఇసి. అట్లాంటిక్ - పసిఫిక్ సముద్రాలను కలుపుతూ పనామాలో 82కిలోమీటర్ల పొడవున ఒక కాలువను తవ్వితే కొన్ని వేల కిలోమీటర్ల మేరకు ఓడల ప్రయాణ దూరం, ఖర్చు తగ్గుతుందన్న ఆలోచకు ప్రతి రూపమే అది. అదే ప్రాతిపదికన సూయజ్ కాలువను కూడా తవ్వారు. పశ్చిమాసియా నుంచి పన్నెండువేల కిలోమీటర్లు ప్రయాణించి చమురు ఓడలు చైనా వస్తున్నాయి. అరేబియా సముద్రతీరంలోని పాకిస్థాన్ గ్వాదర్ వద్ద రేవు నిర్మాణం చేసి అక్కడి నుంచి చైనాలోని షింజియాంగ్ వరకు రైలు మార్గం నిర్మాణం చేస్తే కేవలం 2,395 కిలోమీటర్ల దూరంతోనే చమురును తెచ్చుకోవచ్చు. దీనివలన చైనాకు ఏటా 200 కోట్ల డాలర్లు ఆదా అవుతుంది. ఈ మార్గంలో అనుబంధంగా అనేక పథకాలను ఏర్పాటు చేస్తే అది పాకిస్థాన్‌కూ లబ్ది చేకూరుస్తుంది. మౌలిక సదుపాయాలు వృద్ధి చెందుతాయి. ఇవన్నీ శాశ్వతంగా ఉండేవి, రాబడిని పెంచేవి. ఈ పథకంలో చైనా 25.4బి.డాలర్ల పెట్టుబడులు పెడుతుందని, పాకిస్థాన్‌కు 2.12 బి.డాలర్ల మేరకు పన్ను ఆదాయం, లక్షా 92వేల మందికి ఉపాధి దొరుకుతుందని చైనా రాయబారి చెప్పాడు. గతంలో 22సార్లు రుణం ఇచ్చిన ఐఎంఎఫ్ ఇతర దేశాలు ఇచ్చిన రుణాలతో ఇలాంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఉంటే చైనా ప్రవేశానికి అవకాశం ఉండేదా? పాక్ పాలకులు గానీ ఐఎంఎఫ్ సలహాదారులు గానీ ఆ దిశగా గతంలో ఎందుకు

> మన దేశంలో తక్కువ ఆదాయం వచ్చే వారు పెరిగిన ధరలతో ఎలా ఇబ్బందులు పడుతున్నారో పాకిస్థాన్‌లో కూడా మన కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుదల ఉన్నందున అక్కడి పేదలు కూడా ఒకింత ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్లనే పెట్రోలు, డీజిలు ధరలకు పన్నులు వడ్డిస్తే భారం మరింతగా పెరుగుతుంది కనుక మన మాదిరి పన్నులు లేనందున, దాని కరెన్సీ విలువ ఎంత తగ్గినా మనతో పోలిస్తే తక్కువ ధరలకు పెట్రోలు, డీజిలు అందుబాటులో ఉంటున్నది. విదేశీ చెల్లింపుల సంక్షోభం, రుణ భారంతో శ్రీలంక తీవ్ర పరిస్థితి ఎదుర్కొన్నట్లుగానే పాకిస్థాన్ కూడా అదే బాటలో ఉన్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఆలోచించలేదు? ఇప్పుడు చైనా మీద తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నట్లు?ఇప్పుడు పాకిస్థాన్ విదేశీ చెల్లింపుల సమస్యను ఎదుర్కొంటోంది. పారిస్ క్లబ్, ఇతర సంస్థలు ఇచ్చిన రుణాల చెల్లింపు గడువు దగ్గరపడింది తప్ప చైనా రుణాలు కాదు. పారిస్ క్లబ్ పేరుతో ఉన్న 22 ధనిక దేశాలు వంద దేశాలకు 610 బి.డాలర్లు రుణాలిచ్చాయి. పాకిస్థాన్‌కు పది బి.డాలర్లు వాటిలో ఉంది. ఇప్పటి వరకు రెండు సార్లు పారిస్ క్లబ్ రుణాల చెల్లింపు గడువును పెంచి వెసులు బాటు కల్పించింది. ఉగ్రవాదం మీద పోరులో అమెరికాతో కలసి పాకిస్థాన్ పోరాడింది కనుక రుణాలు చెల్లించలేనందున 15ఏండ్ల పాటు కిస్తీ గడువు పెంచింది. తరువాత కరోనా కారణంగా మరో ఐదేండ్లు పెంచింది. ఇప్పుడు మరోసారి ఆ పని చేసి ఆదుకోవాలని పాక్ కోరుతోంది. డిసెంబరు నాటికి కిస్తీ సొమ్ము 110కోట్ల డాలర్లు చెల్లించాల్సి ఉంది. ఇలాంటి రుణాలను తీర్చేందుకు, దిగుమతుల అవసరాల కోసం ఐఎంఎఫ్‌తో మరింత అప్పు కోసం పాక్ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది.

సత్య, 8331013288

పీఎల్‌జీఏ అగ్రనేత హిడ్మా హతం?

(మొదటిపేజీ తరువాయి)

చెందాడని అటు ఛత్తీస్‌గఢ్ ఇటు తెలంగాణ మీడియాలో బ్రేకింగ్ న్యూస్ వేస్తున్నారు. అయితే మావోయిస్టు కేంద్ర కమిటీ రాత్రి వరకు హిడ్మా మృతిని ధృవీకరించలేదు. గతంలోనూ హిడ్మా చనిపోయాడని, పోలీసులకు లొంగిపోయాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత మావోయిస్టులు హిడ్మా బతికే ఉన్నట్టు ప్రకటన జారీ చేశారు. అంతేకాక హిడ్మా లొంగిపోయారంటూ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వ సైకలాజికల్ వార్ చేస్తున్నదని దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ అప్పట్లో ఓ ప్రకటన జారీ చేసింది. 43 ఏండ్ల హిడ్మా దాదాపు దశాబ్ద కాలంగా దండకారణ్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులను హతమార్చాడు. దక్షిణ బస్తర్ ప్రాంతంలోని సుక్మా జిల్లా పువర్తి గ్రామం ఆదివాసీ తెగకుచెందిన వ్యక్తి హిడ్మా. 1996-97లో తన 17వ ఏట మావోయిస్టు పార్టీలో చేరిన అతను శత్రువులను మట్టుపెట్టుడంలో దిట్ట.

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 'ఆపరేషన్ హిడ్మా' :

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు అడవుల్లో పోలీసు బలగాలు ఇటీవల "ఆపరేషన్ హిడ్మా" చేపట్టింది. బలగాలకు మావోయిస్టు మోస్ట్ వాంటెండ్‌గా మడవి హిడ్మా ఉన్నాడు. ఆయన ప్రస్తుతం మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) ఒకటో బెటాలియన్ కమాండర్‌గా ఉన్నాడు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందేందు కు తెలంగాణ సరిహద్దు ప్రాంతానికి హిడ్మా వచ్చా రని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీంతో బలగా లు అడవులను జల్లెడ పట్టాయి. మడవి హిడ్మా చదివింది 7వ తరగతి వరకే అయినా మావోయిస్టు అగ్రనేతగా అంచెలంచెలుగా ఎదిగారు. అటవీ ప్రాంతంలో పోలీసులను, సీఆర్పీఎఫ్ జవాన్లను టార్గెట్ చేయడంతో అతను పోలీసుల హిట్ లిస్టులో ఉన్నాడు. సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని ఉర్పల్ మెట్లలో 2007లో జరిగిన 24 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతి ఆ రోజుల్లో దేశమంతా సంచలనం సృష్టించింది. అదేవిధంగా తాడిమెట్లలో 2011లో జరిగిన దాడిలో 76 మంది, 2017లో 12 మంది జవాన్లు మృతి ఘటనల్లో మావోయిస్టు మాస్టర్ మైండ్ హిడ్మా కీలకపాత్ర పోషించాడని తెలిసింది. మావోయిస్టు పార్టీలో మూడు విభాగాల్లో పనిచేసిన హిడ్మాపై ప్రభుత్వం రూ.45 లక్షల రివార్డు ప్రకటించింది.

హిడ్మాపై విష ప్రయోగం

హిడ్మాపై స్లో పాయిజన్ ద్వారా విష ప్రయోగం జరిగిందన్న ప్రచారమూ జరిగింది. కాగా, అతను వైద్యం కోసం తెలంగాణకు వచ్చాడని కొన్ని వర్గాలు తెలిపాయి. ఆర్కే మృతికి కారణాలను ఆరా తీసేందుకు వచ్చాడని మరికొన్ని వర్గాలు అన్నాయి. పలిమెల, మహాదేవపూర్, మహాముత్తారంతోపాటు.. ములుగు జిల్లా కన్నాయిగూడెం, తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట అడవుల్లో హిడ్మా తలదాచుకునే అవకాశాలున్నట్టు అప్పట్లో నిఘా వర్గాలు అంచనా వేశాయి. అయితే పీఎల్‌జీఏ అగ్రనేత అయిన హిడ్మాకు నాలుగంచెల భద్రత ఉంటుందని, అంటే కనీసం పాతిక మంది సాయుధులైన మావోయిస్టులు అతనికి అంగరక్షకులుగా ఉంటారని తెలుస్తోంది. ఏదేమైనాప్పటికీ హిడ్మా ఎన్‌కౌంటర్‌ను పోలీసులు బుధవారం రాత్రి వరకు ధృవీకరించలేదు.

తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా శాంతికుమారి..

(మొదటిపేజీ తరువాయి)

సేవలందించారు. బుధవారం వరకూ అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శిగా వ్యవహరించిన ఆమె... కేసీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ కలెక్టర్‌గా పనిచేశారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం.. శాంతి కుమారి ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. తనను సీఎస్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు. సోమేశ్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం సమర్థించిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే.. తెలంగాణ నుంచి సోమేశ్‌కుమార్ రిలీవ్ కావాలంటూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొత్త సీఎస్ నియామకం అనివార్యమైంది. ఆ అంశంపై సీఎం కేసీఆర్ కసరత్తు చేసి శాంతికుమారి పేరును ఖరారు చేశారు. ఆమె ఆ పదవిలో 2025 వరకు పదవీలో కొనసాగనున్నారు.

నిరుపేదలకు అండగా నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

నవతెలంగాణ దినపత్రిక.. నిత్యం సమస్యలను వెలికి తీస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి బుధవారం ఆమె నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు. సమస్యలపై వార్తలు రాస్తూ ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎంసీ విఠల్, ముకుందారెడ్డి, లక్ష్మణ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లక్ష్మి దుర్గారెడ్డి, నవతెలంగాణ రిపోర్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుంట భూమి వదిలిపెట్టం


మున్సిపల్ ఎదుట ధర్నా చేపట్టిన రైతులు

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, నేడు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ముసాయిదా ప్రతిపాదనను రద్దు చేస్తున్నట్టు తీర్మానించాలని రైతులు డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, ఇకపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రాణం పోయినా గుంట భూమి కూడా వదిలిపెట్టేది లేదని తేల్చిచెప్పారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కాగా ధర్నాలో పాల్గొనకుండా పలువురు రైతులను పోలీసులు తెల్లవారుజాము నుంచే ముందస్తుగా అరెస్టు చేశారు. ముందే అనుమతి తీసుకున్నా అరెస్టులు చేయడం పట్ల పోలీసుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్నా సమాయనికి ముందే మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ స్థాయిలో చేరుకున్నారు. ర్యాపిడ్ ఫోర్స్‌ను రంగంలోకి దించారు. కార్యాలయ గేటును మూసివేశారు. మున్సిపల్ సిబ్బంది, మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు తెలిపే రైతులు, ఇతర ఎమర్జెన్సీ పనులు ఉన్నవారిని మాత్రమే పోలీసులు లోపలికి అనుమతించారు. అల్లర్లు జరిగితే అరెస్ట్ చేయడానికి సిద్ధమయ్యారు. అందుబాటులో రెండు డీసీఎం వ్యానులనూ ఉంచారు. ఇటీవల కలెక్టరేట్ వద్ద జరిగిన ఘటనలు జరగకుండా ఉండేందుకు పక్కాగా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే రైతులు శాంతియుతంగా నిరసన చేపట్టి అనుకున్న సమయానికి విరమించారు. ధర్నాలో అడ్లూర్ ఎల్లారెడ్డి టీఆర్ఎస్ నాయకులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..

తాము చేసే ఉద్యమం తమ పిల్లల భవిష్యత్తు కోసమేనన్నారు. ఉన్న భూమిని కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందన్న ఆవేదన ప్రభుత్వానికి తెలియజేయడం కోసమేనని తెలిపారు. తమకు జీవనాధారంగా ఉన్న భూమిని కాపాడుకోవడం కోసమే పోరాటం చేస్తున్నామే కాని రాజకీయంగా తమకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. తమకు మద్దతు తెలిపి మాస్టర్ ప్లాన్ రద్దు చేయాల్సిన నాయకులు భిన్న ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఉద్యమానికి మద్దతివ్వాల్సింది పోయి పెయిడ్ వర్కర్లు అంటూ హేళన చేసి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము రైతులం కాదా.. తమ వద్ద ఓట్లు అడుక్కోలేదా అని నిలదీశారు. న్యాయం కోసం రోడ్డెక్కితే పెయిడ్ వర్కర్లుగా కనిపిస్తున్నమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒకరేమో పెయిడ్ వర్కర్లు అంటారు. మరొకరేమో ఇది మున్సిపల్ చేసిన తీర్మానం కాదని, అధికారులు, కన్సల్టెన్సీ వాళ్ళ తప్పిదమంటారు. తప్పిదమని రైతులు రోడ్డెక్కిన నెల రోజులకు గుర్తించారా అని ప్రశ్నించారు. మీ తప్పిదం లేకపోతే.. వాళ్లదే తప్పిదం అయితే ఇన్నాళు ఎందుకు ఊరుకున్నారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మొదటి రోజే మున్సిపల్ ముట్టడి సమయంలో ఈ విషయం చెప్పి ముసాయిదా డ్రాఫ్ట్‌ను మారుస్తామని, ఇండస్ట్రియల్ జోన్‌ను ప్రభుత్వ భూముల్లోకి మళ్లిస్తామని ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ మాట నిలుపుకోవాలని, మాస్టర్ ప్లాన్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.రమేశ్, శ్రీకాంత్‌మిశ్రా కోశాధికారిగా బిఎస్.రవి


వి.రమేశ్,


శ్రీకాంత్ మిశ్రా,


బీఎస్ రవి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.రమేశ్, శ్రీకాంత్ మిశ్రా, కోశాధికారిగా బీఎస్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో పాటు 18 మంది ఆఫీస్‌బేరర్లుగా (9 మంది ఉపాధ్యక్షులు, 9 మంది సహాయ కార్యదర్శులు) ఉండనున్నారు. కలకత్తా నగరంలో ఆ అసోసియేషన్ 26వ అఖిల భారత మహాసభలు బుధవారం ముగిశాయి. అందులో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రమేశ్, శ్రీకాంత్ మిశ్రా మీడియాతో మాట్లాడారు. తమ అసోసియేషన్ మహాసభల్లో ఉద్యోగుల, వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితం కాకుండా దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులను కూడా చర్చించామని తెలిపారు. మహాసభలో 1,500 మంది ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొన్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా నిలిచిన ప్రభుత్వ రంగాల రక్షణ కోసం నిరంతర క్యాంపెయిన్ చేసేలా ఉద్యోగులను చైతన్యపర్చాలని తీర్మానించామని చెప్పారు. ఇన్సూరెన్స్ రంగంలో అపరిష్కృతంగా ఉన్న ఫ్యామిలీ పెన్షన్ పెంచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ, నిరుద్యోగ యువతకు ఉపాధి తక్షణమే కల్పించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రెండు గంటల సమ్మె కూడా చేయాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా రాబోయే రెండేండ్లల్లో ఉద్యోగులను, ప్రజలను చైతన్య పరుస్తూ సదస్సులు, సమావేశాలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ రంగాల్లో వాటాల ఉపసంహరణకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.



పోరాడితేనే బతుకు

ఆ దిశగానే విద్యుత్ ఉద్యోగుల కార్యాచరణ ఉండాలి

- టీఎస్‌యూఈఈఈ డైరీ ఆవిష్కరణలో నవతెలంగాణ ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల పరిరక్షణ కోసం మిలిటెంట్ పోరాటాలే శరణ్యమనీ, అప్పుడే ఉద్యోగులు, వ్యవస్థ బతకగలుగుతాయని నవతెలంగాణ దినపత్రిక సంపాదకులు ఆర్ సుధాభాస్కర్ అన్నారు. పోరాటాలు ఉంటేనే యూనియన్లూ బలపడతాయని చెప్పారు. తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈఈ) ఆధ్వర్యాన బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై డైరీ ఆవిష్కరించి, మాట్లాడారు. విద్యుత్ శాఖలో ఒకప్పుడు అధికారులు కాంట్రాక్ట్ కార్మికులతో టిఫిన్ బాక్సులు కడిగించేవారనీ, వారంతా సంఘటితం అయ్యాక ఆపని చేయించేందుకు ఎవరూ సాహసించట్లేదనీ, సంఘానికి ఉండే బలం అదేనని ఉదహరించారు. విద్యుత్‌రంగంలో 1996 నుంచి ప్రయివేటీకరణ విధానాలు ప్రారంభమయ్యాయనీ, 2001లో విద్యుత్ చట్టం తయారైతే, 2003లో అప్పటి ప్రధాన మంత్రి వాజ్‌పేయి ప్రభుత్వం దాన్ని ఆమోదించిందనీ, చట్ట సవరణల పేరుతో ఇప్పుడు మోడీ ప్రభుత్వం దాని అమలును మరింత వేగవంతం చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం విద్యుత్ చట్టాన్ని వ్యతిరేకించట్లేదనీ, సవరణ బిల్లు-2022ను మాత్రమే వ్యతిరేకిస్తున్నదనే విషయాన్ని గమనించాలని సూచించారు. మహారాష్ట్రలో ఎన్రాన్ వంటి బహుళజాతి సంస్థలు ప్రజాధనాన్ని లూటీ చేసి, బోర్డులు తిప్పేస్తే, ఆ విద్యుత్‌ప్లాంట్లను గెయిల్, ఎన్టీపీసీ వంటి ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహణ చేపట్టాయని గుర్తుచేశారు. ప్రయివేటు పెట్టుబడిదారుల వల్ల ఇలాంటి దుష్పరిణామాలు ఉంటాయనే అనుభవం ఉన్నా, కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకొనే దిశగా ఎలాంటి ప్రయత్నం చేయట్లేదని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లులో 'ఆవరణ' (ప్రెమిసెస్) అనే పదాన్ని విస్తరించి, దాన్ని దేశవ్యాప్తం చేశారని చెప్పారు. ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో ఎక్కడ తక్కువ ధరకు కరెంటు దొరికితే, అక్కడి నుంచి పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ఎక్కడికైనా విద్యుత్‌ను తెప్పించుకొనే సౌకర్యం కల్పించారని తెలిపారు. దీనివల్ల ఆయా రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) పరిధి కుదించుకుపోతుందనీ, ఇక ఉద్యోగులు, హక్కులు, రెగ్యులరైజేషన్, వేతన సవరణలు వంటి వాటికి ఆస్కారం ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఈ ప్రమాదాలను విద్యుత్ ఉద్యోగులు గుర్తించాలని హెచ్చరించారు. మహారాష్ట్రలో ఓ ప్రాంత విద్యుత్ పంపిణీని అదానీకి అప్పగించే ప్రయత్నం చేస్తే, అక్కడి ఉద్యోగులు పోరాటాల ద్వారా తిప్పికొట్టగలిగారనీ, ఛత్తీస్‌గఢ్, పాండిచ్చేరిలోనూ ఇలాంటి ఉద్యమాలే ప్రభుత్వ విద్యుత్ సంస్థల్ని కాపాడాయని గుర్తుచేశారు. టీఎస్‌యూఈఈఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ గోవర్ధన్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు పరిష్కరించుకోవాల్సిన సమస్యలు, సాధించాల్సిన హక్కులు అనేకం ఉన్నాయని చెప్పారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భవిష్యత్ ఉద్యమ రూపానికి వేదిక అనీ, విద్యుత్ ఉద్యోగులు మెడపై ప్రయివేటీకణ కత్తి వేలాడుతూనే ఉన్నదని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటు స్టాండింగ్ కమిటీకి పంపిందనీ, ఆ కమిటీలో మెజారిటీ సభ్యులు బీజేపీకి చెందినవారే ఉన్నందున, అక్కడ ఆ బిల్లును తిరస్కరిస్తారనే భ్రమలు తమకేం లేవని స్పష్టం చేశారు. కేంద్రం మొండిగా ఆ బిల్లును చట్టరూపంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తే దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు మెరుపు సమ్మె చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు కూడా ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు కలిసికట్టుగా కొట్లాడితేనే కేంద్రం మెడలు వంచి, ఈ బిల్లును తిప్పికొట్టగలమని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులకు 2022 పీఆర్సీ బకాయి ఉన్నదన్నారు. సంస్థల పరిరక్షణ, హక్కుల సాధనలో భాగంగా ఈనెల 17న రాష్ట్రంలోని అన్ని ఎస్ఈ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 10 నుంచి 24వ తేదీ వరకు అన్ని విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులను చైతన్యపరుస్తూ జీపు జాతాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి టీఎస్‌యూఈఈఈ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు అధ్యక్షత వహించి, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వీ కుమారచారి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, ఉపాధ్యక్షులు కే మధు, వెంకటేశ్వర్లు, టీఎస్ఎస్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ చంద్రారెడ్డి, కే సత్యం, టీఎస్-ఎన్పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనువాదుల ఆటలు సాగనివ్వం



నవతెలంగాణ-కోటగిరి

'కొందరు రాష్ట్రాన్ని మరో ఉత్తరభారతం చేయాలని తెలంగాణలో కలలు కంటున్నారని, తెలంగాణ ఉద్యమాల గడ్డ. ఎందరో వీరుల త్యాగాల వలన తెచ్చుకున్న తెలంగాణలో మనువాదుల నాటకాలు ఇక్కడ సాగనివ్వబోమని, మను ధర్మానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడి టీచర్ మల్లికార్జునకు అండగా ఉంటామని వామపక్ష, బహుజన, విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టంచేశారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్‌ను కులంపేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి అవమానించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల, బహుజన, విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం చలో కోటగిరికి తరలివెళ్లారు. కోటగిరి కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం న్యాయవాది ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. దళితుడైన మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించి దాడి చేయడంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినా నిందితులను ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం సరికాదన్నారు. నాలుగు నెలల కిందట వినాయక చందా కోసం వచ్చిన వారికి చందా ఇవ్వలేదన్న కారణంతో.. ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌ను అవమానించి దేవాలయంలోకి తీసుకువెళ్లడం ఎంతవరకు సమంజసమని ముక్తకంఠంతో ఖండించారు. రాజ్యాంగ హక్కుల కోసం, భావప్రకటన స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడుతూనే, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేలా శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా విద్యను బోధించడం మంచిది కాదా అని ప్రశ్నించారు. మతోన్మాద శక్తులకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ఆర్టికల్ 24 ప్రకారం భావ ప్రకటన హక్కును కాలరాసే హక్కు ఎవరిచ్చారని 48 గంటల్లో గాండ్ల శ్రీను తదితరులను అరెస్టు చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మల్లికార్జున్‌పై ఈగ వాలితే చూస్తూ ఊరుకోమని, రుద్రూర్ నాయకులు మల్లికార్జున ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేశాడని, వెంటనే అతన్ని అరెస్టు చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు, సీపీఐ ప్రజాపంథా నాయకులు ప్రభాకర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అధ్యక్షులు శంకర్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు యేశాల గంగాధర్, బహుజన సమాజ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నీరడి ఈశ్వర్, కుల నిర్మాణ రాష్ట్ర నాయకులు అభినవ్, మానవ హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ సరిత, అట్రాసిటీ పరిరక్షణ నాయకులు చెన్నయ్య, దళిత నాయకులు బంగారు సాయిలు, స్వేరోస్ రాష్ట్ర నాయకులు కలిగోడు సాయన్న, సేవ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లింబూర్ లక్ష్మణ్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, బీఎస్పీ జిల్లా కోశాధికారి గణేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు గైక్వాడ్ రాం చందర్, చిలుక శ్రీనివాస్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు, మాల మహానాడు మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైఫిల్ ఇప్పించండి సారూ..

- గురి తప్పిన జాతీయ ట్రయల్స్,
- షూటర్ మారియాకు అవస్థలు
- గురుకులం నుంచి జాతీయ స్థాయికి చేరిన వైనం
- ఆమె ఖాతాలో అనేక పతకాలు



నేడు యూత్ డే

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ ట్రయల్స్‌లో పాల్గొనే అర్హత సాధించాలంటే ఆషామాషి కాదు.. మొదట జిల్లా స్థాయిలో.. తదుపరి రాష్ట్ర స్థాయి ఆ తర్వాత జాతీయ స్థాయిలో అర్హత పాయింట్లు సాధిస్తూనే, జాతీయ జట్టు కోసం నిర్వహించే ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కుతుంది. ఇలాంటి అవకాశం కోసం రైఫిల్ షూటింగ్ క్రీడాకారులు ఏండ్ల కొద్దీ సాధన చేసి ఒక్కొక్క క్రీడాకారుడు నాలుగు నుంచి ఆరు సార్లు జాతీయ పోటీల్లో పాల్గొని అర్హత సాధించిన సందర్భాలు ఎన్నో. అలాంటి పరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్న తెలంగాణ బిడ్డ రైఫిల్ షూటర్ మారియా గురుకులం నుంచి జాతీయ స్థాయికి ఎదిగింది. ఇప్పటి వరకు సెకండ్ హ్యాండ్ రైఫిల్‌తోనే నెట్టుకొచ్చినా.. ఇకపై అది సరిలేక జాతీయ స్థాయి ట్రయల్స్‌లోనే పాల్గొనే అవకాశం కోల్పోయింది.



తెలంగాణ రైఫిల్ షూటర్ మారియా తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2018లో తన రైఫిల్ షూటింగ్ ప్రస్థానం మొదలుపెట్టి.. జిల్లా స్థాయిలో బంగారు పతకం, రాష్ట్ర స్థాయిలో వెండి పతకం సాధించింది. 2019లో భోపాల్‌లో జరిగిన 63వ జాతీయ పోటీలలో అడుగుపెట్టిన మారియా, జాతీయ స్థాయి 508వ ర్యాంక్‌లో నిలిచింది. అంచెలంచెలుగా తన శిక్షణను మెరుగుపరచుకుంటూ, 2021లో ఢిల్లీలో జరిగిన 64వ జాతీయ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో 286వ ర్యాంక్ సాధించింది. మారియా ప్రతిభను ప్రోత్సహించిన తండ్రి ఖదీర్ ఉత్తమ శిక్షణ కోసం పూణేలోని బాలివాడి శిక్షణా కేంద్రంలో చేర్పించారు. 2022 సెప్టెంబర్‌లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన ఇండియన్ పబ్లిక్ స్కూల్స్ ఛాంపియన్ షిప్(ఐపీఎస్‌సీ) పోటీల్లో వ్యక్తిగత రజత పతకం, టీమ్ బంగారు పతకం సాధించింది. 2022 డిసెంబర్, కేరళలోని తిరువనంతపురంలో జరిగిన 65వ జాతీయ రైఫిల్ షూటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో జాతీయ స్థాయి 116వ ర్యాంక్ సాధించిన మారియా జనవరి 16వ తేదీ నుంచి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న ట్రయల్స్‌లో పాల్గొనే అర్హత సాధించింది, కానీ తన



రైఫిల్ తరచూ మొరాయిస్తూ సహకరించనందున ట్రయల్స్ స్థాయి పోటీలకు ఆడలేక పోతున్నానని అంటోంది మారియా. మారియా తండ్రి ఖదీర్ ప్రయివేటు ఉపాధ్యాయుడు. నేటి వరకు ఎవరి ఆర్థిక సహాయ సహకారం లేకుండానే నెట్టుకొస్తున్నారు. మారియాకు సెకండ్ హ్యాండ్ రైఫిల్ షూటింగ్ కిట్, ప్రతి నెలా పదిహేను రోజులు పూణేలోని బాలివాడి శిక్షణా కేంద్రంలో ప్రముఖ శిక్షకులు సుందర్ ఘాటే వద్ద శిక్షణ, ఫిజియో, మొదలగు సౌకర్యాలు కల్పించి మూడుసార్లు జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు.

కానీ కరోనా తదుపరి ఉదరంలో హెర్నియా శస్త్రచికిత్స కారణంగా ఆర్థిక పరిస్థితులు బాగా దెబ్బతిన్నందున, మారియాకు శిక్షణ, కొత్త రైఫిల్ కొనలేక పోయాననీ తండ్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి విన్నపం ద్వారా అభ్యర్థించాననీ, ప్రభుత్వం సహకరిస్తే మారియా జాతీయ జట్టులో స్థానం దక్కించుకుని, దేశం కోసం ఆడుతుందని ఖదీర్ వేడుకుంటున్నారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

- బీజేపీ ఆగడాలను అడ్డుకోవాలి: విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలన్నారు. మిగిలిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు,పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ఈ ఏడాది రైతుబంధు కింద రూ.4600 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఇంకా రూ.3000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని విడుదల చేసి రైతులందరికీ న్యాయం చేయాలన్నారు.

పోడు భూముల విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పట్టాలివ్వాలని కోరారు. లిఫ్టుల పరిస్థితి అధ్వానంగా ఉందని, ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మరమ్మతులు చేపట్టి ప్రాజెక్టు అంతర్భాగంగా చూడాలన్నారు. ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని పోయి దాన్ని అడ్డుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డా.మల్లుగౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతిరామ్మూర్తి, లక్ష్మీనారాయణ,పాల్వాయి రాంరెడ్డి ఉన్నారు.

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా నూతన కార్యదర్శివర్గం ఎన్నిక



నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కమిటీ నూతన కార్యదర్శివర్గ సభ్యులుగా 11 మందిని మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైన వారిలో మల్లు నాగార్జునరెడ్డి(కార్యదర్శి), నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, ధీరావత్ రవినాయక్, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, నగరపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులకు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామ రైతులకు 2013భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం రిజర్వాయర్ కట్టమీద 44 రోజులుగా దీక్షలు చేస్తున్న తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు వ్యకాస జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ.. తరాల నుంచి గ్రామాన్ని ఏర్పాటు చేసుకొని అనేక కష్టనష్టాలకోర్చి జీవనం సాగిస్తున్నారనీ, ఇప్పుడు సర్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిమ్మాపురం నిర్వాసితులకు అండగా ఉండాల్సిందిపోయి ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. గ్రామస్తులు 44 రోజులుగా దీక్షలు చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామస్తులు భూములు, గూడు, ఆస్తులన్నీ ప్రాజెక్టుకు ఇవ్వకపోతే ఎలా కట్టగలరని ప్రశ్నించారు. తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు ఎకరానికి రూ.50 లక్షలు ఇచ్చినా తక్కువేనన్నారు. కూత వేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌కు నిర్వాసితుల బాధ తెలియడం లేదా, వారితో మాట్లాడటానికి తీరిక లేదా అని నిలదీశారు. ఇప్పటికైనా బస్వాపురం రిజర్వాయర్‌లో సర్వం కోల్పోతున్న తిమ్మాపురం గ్రామస్తులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని చదువుకున్న యువతీయువకులకు ఇరిగేషన్ డిపార్టుమెంటులో, యాదాద్రి టెంపుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడారు. నిర్వాసితుల విషయంలో ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ, సందెల రాజేష్, సర్పంచ్ పిన్నం లలిత రాజు, ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

కావాల్సింది అంకుశాలే...

ఇప్పుడు వాతావరణ రీత్యా శీతాకాలం నడుస్తోంది. దాంతోపాటు బడ్జెట్ల కాలం ముందుకొస్తున్నది. ఈ సీజన్ ఇటు రాజకీయ పరంగా.. అటు ఆర్థిక పరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలకం. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు ఎంత బలంగా ఉంటే కేంద్రం అంత బలంగా ఉంటుందంటూ మన పెద్దలు ఏనాటి నుంచో చెబుతూ వస్తున్నారు. కానీ

'రాష్ట్రాలను చిన్న చూపు చూస్తున్న మత్తగజం లాంటి కేంద్రం మెడలు వంచాలంటే చిన్న చిన్న సూదులు, దబ్బణాలు సరిపోవు. దాన్ని వంచి, మన నిధులను మనం దక్కించుకోవాలంటే పెద్ద పెద్ద అంకుశాలకు పని చెప్పాల్సిందే...' ప్రజలను సమీకరించి, ప్రతిపక్షాలను కలుపుకుని పెద్ద పెద్ద పోరాటాలు చేయటమే ఆ అంకుశాలు తప్ప వేరేమీ కాదు.

నేటి మోడీ సర్కారు ఆ వాస్తవాన్ని విస్మరించి రాష్ట్రాలను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూస్తూ అడుక్కు తినేలా చేస్తోంది. నిధుల విషయంలో అనేక కొర్రీలు వేస్తూ ఆర్థికంగా ఇబ్బందుల పాల్జేస్తున్నది. తెలంగాణ విషయంలోనూ ఇదే తంతు నడుస్తున్నది. గత ఎనిమిదిన్నరేండ్లుగా రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్, బడ్జెటేతర నిధులు, గ్రాంట్లు, వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలకు ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సాయాల విషయంలో ఉద్దేశపూర్వక నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇది అంతిమంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నదంటూ పలువురు మంత్రులు ఆవేదన వ్యక్తం చేయటం సత్యదూరమేమీ కాదు.


నిధుల విషయంలో తెలంగాణ పట్ల మోడీ సర్కారు కొనసాగిస్తున్న వివక్ష ఇటీవల మరింత పరాకాష్టకు చేరిందని చెప్పొచ్చు. పంట పొలాల్లో ఉపాధి హామీ నిధుల ద్వారా కల్లాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది. ఫలితంగా వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు పనులు దొరకగా.. రైతులకు ఈ కల్లాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. అయితే వాటి నిర్మాణం కోసం వెచ్చించిన రూ.150 కోట్ల నిధుల్ని తిరిగి తమకు ఇచ్చేయాలంటూ కేంద్రం హుకూం జారీ చేయటం అత్యంత దారుణం. దీంతోపాటు గతంలో ఉపాధి కింద చేసిన పనులకు గాను కూలీలకు ఇవ్వాల్సిన రూ.వెయ్యి కోట్లను ఇప్పటిదాకా రాష్ట్రానికి విడుదల చేయకుండా తాత్సారం చేయటం ద్వారా మోడీ ప్రభుత్వం అత్యంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపే గాకుండా పేద కూలీల పొట్టగొట్టడం కూడా. ఇది రాష్ట్రాల పట్ల బీజేపీ అనుసరిస్తున్న వైఖరికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. చెప్పుకుంటూ పోతే ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.



ఇక రాష్ట్ర సర్కారు వైపు నుంచి చూస్తే... తెలంగాణలోని పరిశ్రమలు, వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతులు, ఉపాధి కల్పన, ఐటీ, చేనేత, జౌళి, పురపాలక, పట్టణాభివృద్ధి తదితర రంగాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలంటూ ప్రభుత్వ పెద్దలు అనేకసార్లు కేంద్రానికి మొరపెట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రతీయేడాది సెంట్రల్ బడ్జెట్ సందర్భంగా ఆయా రంగాలపై శ్రద్ధ వహించాలంటూ కోరుతూ వస్తున్నా... మనకు అందింది సున్నా. ఆయా రంగాల కోసం కేంద్రం తెలంగాణకు అందించిన ప్రోత్సాహాలు, రాయితీలేవీ లేకపోవటం ఆందోళనకరమే. మంత్రి కేటీఆర్ ఇదే విషయమై ఇటీవల లేఖల మీద లేఖలు రాసిన సంగతి విదితమే. అయినా ఢిల్లీ పెద్దలకు చీమ కుట్టినట్టయినా లేకపోవటం అత్యంత శోచనీయం. వచ్చే ఏడాది (2024)లో లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి... మోడీ సర్కారు ఈ యేడాది మార్చిలో ప్రవేశపెట్టబోయేదే పూర్తి స్థాయి బడ్జెట్ అవుతుంది. ఆ తర్వాత 2024లో సమర్పించబోయేది ఓటాన్ అకౌంట్ మాత్రమే. అందువల్ల ఈ యేడాది నిర్మలమ్మ ప్రవేశపెట్టబోయే పద్దు... అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా దేశానికి, తెలంగాణకు అత్యంత కీలకమైన బడ్జెట్. అందులో ఏమైనా రాయితీలు, ప్రోత్సాహకాలు, అదనపు నిధులు, గ్రాంట్లు వస్తే వచ్చినట్టు, లేకపోతే లేదు.

ఇక్కడే మనం ఒక విషయాన్ని పరిశీలించాలి. గత ఎనిమిదిన్నరేండ్లుగా కేంద్రం రాష్ట్రం పట్ల తీవ్ర వివక్షను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నా బీఆర్ఎస్ గానీ, కేసీఆర్ సర్కారు గానీ అంతగా పట్టించుకున్న దాఖలాల్లేవు. మోడీ సర్కారు వైఖరిపై సీఎం నుంచి అమాత్యుల వరకూ ప్రకటనల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించటం, ప్రెస్‌మీట్లలో పరుష పదజాలంతో విరుచుకుపడటం తప్పితే ఇతమిద్ధంగా కార్యాచరణ ప్రకటించిందీ లేదు.. పోరాటం సల్పిందీ లేదు. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయటం, జాతీయ రహదారులను దిగ్బంధించటం మినహా కేంద్రం చర్యలపై పోరాడింది లేదు.. ఇదే విషయమై ఒక మంత్రినీ, మరో ఎంపీనీ ప్రశ్నించినప్పుడు... 'మమ్మల్ని ఏం చెయ్యమంటవ్.. కేంద్రం మీద బాంబులెయ్యమంటవా...' అంటూ ఛలోక్తి విసిరి తప్పించుకున్నారే తప్ప స్పష్టమైన సమాధానం చెప్పలేకపోవటం విషాదకరమైన అంశం. కానీ ఆ అమాత్యుడు, లోక్‌సభ సభ్యుడే కాదు... సీఎం కేసీఆర్ సాబ్ కూడా గుర్తించాల్సింది ఏమంటే... 'రాష్ట్రాలను చిన్న చూపు చూస్తున్న మత్తగజం లాంటి కేంద్రం మెడలు వంచాలంటే చిన్న చిన్న సూదులు, దబ్బణాలు సరిపోవు. దాన్ని వంచి, మన నిధులను మనం దక్కించుకోవాలంటే పెద్ద పెద్ద అంకుశాలకు పని చెప్పాల్సిందే...' ప్రజలను సమీకరించి, ప్రతిపక్షాలను కలుపుకుని పెద్ద పెద్ద పోరాటాలు చేయటమే ఆ అంకుశాలు తప్ప వేరేమీ కాదు.

రాష్ట్రాల హక్కులన్నీ కేంద్రం అధీనంలోకే...



సారంపల్లి మల్లారెడ్డి

రాష్ట్రాల ఆదాయాన్ని క్రమంగా కేంద్రం తన నియంత్రణలోకి తీసుకున్నది. పన్నులు వసూలు చేసి వినియోగించుకోవడం రాజ్యాంగ రీత్యా రాష్ట్రాల బాధ్యతలో ఉంది. కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చిన 2014 నుండి క్రమంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులపై దాడిచేసి తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటోంది. ఆర్థిక హక్కులు కోల్పోయిన రాష్ట్రాలను కేంద్రం తమ జేబు సంస్థలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నది. ఫలితంగా ఆర్థిక స్వాతంత్ర్యత కోల్పోయిన రాష్ట్రాలు, రాజకీయ స్వాతంత్ర్యతను కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రాలు అన్ని రంగాల్లో కేంద్రంపై ఆధారపడే విధంగా ప్రస్తుత కేంద్ర విధానాలు అమలు జరుగుతున్నాయి.

రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి 4 ప్రధాన బాధ్యతలున్నాయి. 1. కరెన్సీ ప్రింటింగ్ 2. ఎగుమతి - దిగుమతుల అమలు 3. విదేశాంగ విధానం 4. దేశ రక్షణ. వీటితోపాటు విశ్వ విద్యాలయాల నిర్వహణ ఉన్నప్పటికీ ప్రాథమిక ఉన్నత విద్య రాష్ట్రాల జాబితాలో కూడా ఉంది. కానీ నేడు కేంద్రం రాష్ట్రాల హక్కులైన 1. వ్యవసాయం 2. విద్యుత్ 3. పన్నులు 4. నీటి వనరులు 5. విద్య మొదలగు వాటినన్నిటినీ పార్లమెంటులో చట్టాలు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకుంటోంది. కేంద్ర విధానాలను వ్యతిరేకించిన

సబ్సిడీలన్నిటికీ క్రమంగా కోత పెట్టడంతో బలహీనవర్గాల కొనుగోలు శక్తి తగ్గింది. నేటికీ 140 కోట్ల జనాభాలో 80కోట్ల మంది అర్థాకలితో ఉన్నట్లు దారిద్ర్య నివేదికలు చెబుతున్నాయి. 37 కోట్ల మంది కటిక దారిద్ర్యంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం దారిద్ర్యం నిర్మూలనకు కృషి చేయకపోగా, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికే విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది.

రాష్ట్రాలను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టడమేగాక, రాజకీయంగా ఫిరాయింపులను ప్రోత్సహించి పాలన కొనసాగిస్తున్నది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో మత సామరస్యాన్ని కొనసాగించడానికి బదులు దాన్ని విచ్ఛిన్నం చేసి మత తగాదాలను సృష్టిస్తున్నది. మనువాద సిద్ధాంతాన్ని అమలుచేసి దేశాన్ని 2వేల సంవత్సరాల వెనక్కి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నది.

ఆర్థిక హక్కులు కాజేయడం

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి, దాని స్థానంలో నిటి అయోగ్ తెచ్చింది. ప్రణాళికా బద్ధంగా దేశాన్ని అభివృద్ధి చేయడానికి 1951 నుండి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ప్రణాళికను రూపొందించి, ప్రణాళికలో రూపొందించిన కార్యక్రమాలను అమలు జరుపుతూ అభివృద్ధిలోకి రావడం జరిగింది. ప్రతీ ప్రణాళికకు నిధులు కేటాయించి ఆయా రంగాలను అభివృద్ధి పర్చడం జరిగింది.


నిటి అయోగ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేయడం మొదలైంది. ప్రణాళికా బోర్డు రద్దుతో క్రమంగా దేశాభివృద్ధి కుంటుబడింది. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడం మొదలైంది. ప్రస్తుతం 120 భారీ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అమ్మివేశారు. లక్షల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వారికి అప్పజెప్పడంతో ఆ సంస్థల యజమానులు ప్రపంచ ధనికవర్గంలో చేరిపోయారు. ప్రజలు మాత్రం దారిద్ర్యంలో మునిగిపోతున్నారు. అయినా ఆ అమ్మకపు ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

జీఎస్టీ ఏర్పరచి రాష్ట్రాల పన్నుల ఆదాయాన్ని తగ్గించడం

మార్చి 1998 నుండి మే 2004 వరకు అటల్ బీహారీ వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న కాలంలో జీఎస్టీ ప్రతిపాదన తెచ్చారు. ఒకేదేశం - ఒకేపన్ను విధానాన్ని రూపొందించి బహు పన్నుల విధానాన్ని రద్దు చేయాలని సెలవిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఇప్పుడు తమ మందబలంతో బిల్లును ఆమోదింపజేసుకుని, జీఎస్టీ కౌన్సిలు ఏర్పాటుచేసి ముఖ్యమంత్రులను, రాష్ట్రాల ఆర్థిక మంత్రులను సభ్యులుగా చేశారు. 2015 నుండి జీఎస్టీని కౌన్సిల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. 3శాతం, 5శాతం, 8శాతం, 12శాతం, 28శాతంగా కేటగిరీలను నిర్ణయించారు. గతంలో వచ్చే ఆదాయం తగ్గినచో ఆ రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల వరకు పరిహారం చెల్లిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. కానీ ఆ హామీని అమలు జరపడానికి నిధుల కొరతను కారణంగా చూపుతున్నారు. ప్రతిపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాలకు నిధుల విడుదలలో జాప్యం చేయడంవల్ల ఆ రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా కార్యక్రమాలు ఆగిపోతున్నాయి. జీఎస్టీలో కేంద్రం పన్ను, రాష్ట్రాల పన్ను, సమగ్ర పన్నుల పేర్లతో వసూళ్ళు సాగిస్తున్నారు. కేంద్రంతో సమానంగా రాష్ట్రాల పన్నును వసూలు చేస్తున్నప్పటికీ కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆదాయం తగ్గింది.

ఆర్థిక కమిషన్లు

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక కమిషన్లు వేసి తమకు వచ్చే పన్నుల్లో కొంతభాగాన్ని రాష్ట్రాలకు గతంలో నుండి ఇస్తున్నది. ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ (2021-2026) అమలు జరుగుతున్నది. ఈ ఆర్థిక కమిషన్ ముందస్తుగానే రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ణయిస్తుంది. 13వ ఫైనాన్స్ కమిషన్‌లో (2010-15) రాష్ట్రాలకు 32శాతం వాటా ఉండగా, 14వ ఫైనాన్స్ కమిషన్‌లో (2016-2020) 42శాతంగా పెంచారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో తిరిగి తగ్గించి 41శాతంగా నిర్ణయించారు. ఉదాహరణకు 13వ ఫైనాన్స్ కమిషన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 7.37 శాతం వాటా ఉండగా, రాష్ట్రం విడిపోయిన తర్వాత 14వ ఫైనాన్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్‌కు 4.305 శాతం, తెలంగాణాకు 2.437 శాతానికి తగ్గించారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 4.047శాతం, తెలంగాణకు 2.102శాతానికి మళ్ళీ తగ్గించారు. ఈ విధంగా తగ్గింపులు చేయడంతో రాష్ట్రాల ఆదాయం భాగా తగ్గిపోయింది. రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు 15వ ఫైనాన్స్ కమిషన్ కాలానికి రూ.2,94,514 కోట్లు కేటాయించాలని కమిషన్ సూచించింది. అలాగే స్థానిక సంస్థలకు, ఆరోగ్యానికి, ప్రకృతి వైపరీత్యాలకు, పాఠశాల, ఉన్నత విద్యకు, వ్యవసాయ సంస్కరణలకు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కలిపి రెవెన్యూ లోటుతో సహా రూ.10,33,062 కోట్లు కేటాయించింది. అంటే ఏడాదికి రూ.2.60 లక్షల కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు. ప్రస్తుతం కేంద్రానికి ఏటా రూ.27,57,820 కోట్లు పన్నుల రూపంలో వస్తున్నది. ఇందులో 10శాతం కూడా రాష్ట్రాలకు కేటాయించ లేదు. ఈ విధంగా ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల కేటాయింపులను తగ్గిస్తూ రావడంతో స్థానిక సంస్థలకు (గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు) నిధుల కొరత ఏర్పడింది. దీనికితోడు



ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు కూడా తగ్గించింది.

ఉపాధి హామీ పథకాన్ని రూ.1,11,171 కోట్ల నుండి రూ.73 వేల కోట్లకు తగ్గించడం జరిగింది. కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన సబ్సిడీలన్నిటికీ క్రమంగా కోత పెట్టడంతో బలహీనవర్గాల కొనుగోలు శక్తి తగ్గింది. నేటికీ


వివరం	సంవత్సరం	కేటాయింపు	సంవత్సరం	కేటాయింపు
ఆహార సబ్సిడీ	2020-21	5,41,330	2022-23	2,06,831
ఎరువులు	2020-21	1,27,922	2022-23	1,05,222
పెట్రోల్ - గ్యాస్	2020-21	38,455	2022-23	5,813
ఇతరములు	2020-21	50,459	2022-23	37,773
	మొత్తం	7,58,165		3,55,639

ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు.

140 కోట్ల జనాభాలో 80కోట్ల మంది అర్థాకలితో ఉన్నట్లు దారిద్ర్య నివేదికలు చెబుతున్నాయి. 37 కోట్ల మంది కటిక దారిద్ర్యంలో ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం దారిద్ర్యం నిర్మూలనకు కృషి చేయకపోగా, ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడానికే విధానాలు రూపొందించి అమలు చేస్తున్నది.

అందులో భాగంగానే 27 బ్యాంకులను 12 బ్యాంకులుగా కుదించి నిధులను ఒకచోట పోగేసి, గతంలో అప్పులు తీసుకుని ఎగవేసిన వారికి తిరిగి రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకులను కేంద్రం పురమాయిస్తున్నది. బహిరంగంగా ఆర్థిక వేత్తలు నిరంతరం చర్చ జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం రుణాలు ఎగవేసిన వారికే మద్దతు తెలుపుతున్నది. ఇప్పటికే కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. అంతేకాక, ప్రభుత్వ రంగ సంస్థలను బుక్ వాల్యూ కన్నా తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు అంటగడుతున్నది. భారీ పరిశ్రమలైన జీవిత భీమా, గనులు, విద్యుత్, ఓఎన్‌జీసీ లాంటి ఆయిల్ సంస్థలను సైతం అడ్డగోలుగా వాటాల ఉపసంహరణల పేరుతో ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కూడా అమ్మివేసి ఉద్యోగులను తగ్గించడమో, జీతాలు తగ్గించడమో చేస్తున్నారు. కార్మికుల హక్కులను మొత్తంగాను కాజేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని భూములతో సహా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ ప్రయత్నాలే సాగుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాజేసి వాటిని దివాళా తీయించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఉపాధిని కూడా దెబ్బ తీస్తున్నారు. విద్యా, వైద్యానికి దూరం చేస్తున్నారు. రాష్ట్రాల యూనియన్‌గా ఉన్న దేశాన్ని కేంద్రం హస్తగతం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండించాలి. ప్రజాస్వామ్య విధానాన్ని అమలు జరిపి ఫెడరల్ ప్రభుత్వంగా కొనసాగించడానికి ప్రజలందరూ సమాయత్తం కావాలి.

సెల్:949009866



అతడొక ప్రశ్నించే అక్షరం

"ప్రజలే నేను, ప్రజల వైపే నేను" అని ప్రకటించిన నిఖార్సైన ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్. "కలబడి నిలబడు... సంతకాలపై కాదు, సొంత కాళ్లపై" అంటూ యువతకు సందేశం ఇచ్చి "పాలరాతి బొమ్మయినా పార్లమెంట్ భవనమైనా వాడు చుడితేనే శ్రీకారం... వాడు కడితేనే ఆకారం" అంటూ శ్రమజీవి గొప్ప తనం చాటిన కవితా శిఖరం, అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్.

జగిత్యాలలో 1954 జనవరి 12న చిన్న రాజ్యం, లక్ష్మి దంపతులకు సాధారణ మధ్యతరగతి కుటుంబంలో అలిశెట్టి ప్రభాకర్ జన్మించాడు. చిన్నతనం నుండి తన చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేసాడు. తండ్రి ఉద్యోగ రీత్యా కరీంనగర్‌లో ఉండటం వల్ల పదవ తరగతి వరకు అక్కడే విద్యాభ్యాసం. తండ్రి మరణానంతరం తిరిగి కుటుంబం జగిత్యాల చేరుకుంది.

ప్రభాకర్ మొదట్లో పెన్సిల్‌తో బొమ్మలు వేసేవాడు. మిత్రుల సలహాతో కవితలకు ఇండియన్ ఇంక్‌తో బొమ్మలు వేయడం నేర్చాడు. కవితాతృష్ణ గల ప్రభాకర్ తెలుగు కవితా వినీలాకాశంలోకి రాకెట్ లా దూసుకొచ్చాడు. 1974లో ఆయన రాసిన "పరిష్కారం" అనే కవిత ఆంధ్ర సచిత్ర వార పత్రికలో మొట్టమొదటిసారిగా అచ్చయింది. సామాజిక రుగ్మతల మీద తన అక్షర అస్త్రాలను సంధించటం మొదలుపెట్టాడు. కుటుంబ భారం తన మీద పడటంతో సిరిసిల్లలో ఫొటోగ్రఫీ నేర్చుకుని జగిత్యాలలో 1975లో పూర్ణిమ స్టూడియో ప్రారంభించాడు. 1976లో తన ఆదర్శాలకు అనుగుణంగా పేద బీడీ కార్మికురాలు అయిన భాగ్యంను వివాహం చేసుకున్నాడు. చిత్రకారుడిగా, ఫొటోగ్రాఫర్‌గా రాణిస్తూనే యువతను కేంద్రంగా చేసుకొని కష్టజీవి, మహిళ, ఆకలి, కవితలు రాశాడు. కాబట్టే సమాజం ప్రభాకర్‌ను ప్రజాకవిని చేసింది. అల్పాక్షరాల్లో అనంత అర్థాలు ఇచ్చే అద్భుత కవితలు ప్రభాకర్ ప్రత్యేకత. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన కవిత అస్త్రాలు సంధించటం భరించలేని ఒక వర్గం ఆయనపై కక్ష కట్టింది. దీంతో ఆయన1978లో కరీంనగర్‌కి మకాం మార్చి శిల్పి స్టూడియోను నెలకొల్పాడు. కరీంనగర్‌లోని సాహితీ అభిమానులందరికీ ఆ స్టూడియోనే కేంద్రంగా ఉండేది. 1978లో "ఎర్రపావురాలు" మొదటి కవితా సంకలనం తదుపరి "మంటల జెండాలు "అనే మరో కవితా సంకలనం ఆవిష్కరించాడు. 1981లో వ్యంగ్యం, సామాజిక స్పృహల కలబోతగా గల "చురకలు" అనే కవితా సంకలనం విడుదల చేశారు. అందులోనే "న్యాయాన్ని ఏ కీలుకాకీలు విరిచే వాడే వకీలు" అంటూ వ్యంగ్యంగా న్యాయవ్యవస్థను వేలెత్తి చూపాడు. తను శవమై... ఒకరికి వశమై... తనువు పుండై... ఒకరికి పండై... ఎప్పుడూ ఎడారై... ఎందరికో ఒయాసిసై... అంటూ కేవలం 12 పదాలతో వేశ్యల హృదయ విదారక జీవితాన్ని కళ్ళముందు ఆవిష్కరించాడు. 1983లో భార్య ఇద్దరు పిల్లలతో హైదరాబాదుకు మకాం మార్చాడు. విద్యానగర్‌లో చిత్రకళ స్టూడియో ఏర్పాటు చేసి హైదరాబాదులో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. కానీ నగర జీవితం ప్రభాకర్‌కి ఏమాత్రం సరిపడలేదు. బతకడం, జీవించడం వేరు వేరు అంటాడు ప్రభాకర్.

నగరాల్లో బ్రతుకుదెరువు కోసం వచ్చిన చితికిన బతుకులు చూసి భరించలేకపోయాడు. కష్టజీవి గురించి "కాచిగూడ నిన్ను కాచి వడ పోస్తే ఒక నీళ్ల టీ... నారాయణగూడ నీపై నడిచి వెళ్తే ఒక దాల్ రోటీ. పట్నంలో బ్రతక వచ్చిన కష్టజీవి ఇక్కడ నీకు నీవే పోటాపోటీ" అంటూ నగర జీవితాన్ని కళ్లకు కట్టినట్లు స్పష్టీకరించాడు... "నగరాల్లో అత్యధికంగా, అత్యద్భుతంగా అస్థిపంజరాన్ని చెక్కే ఉలి ఆకలి" అంటూ ఆకలికి సరికొత్త నిర్వచనం ఇచ్చాడు. రిక్షా కార్మికులని చూసి "ఒక ఎముక ఒక మాంసం ముద్దను లాగుతున్నట్లు ఉంది" అని ఒకే ఒక వాక్యంలో రిక్షాకార్మికుడి జీవితాన్ని ఆవిష్కరించాడు. నాటి యువతరం నాలుకల మీద ప్రభాకర్ కవితలు అలవోకగా కదలాడాయంటే ఆ కవితలు వారి హృదయాలను ఎంతగా ప్రభావితం చేశాయో అర్థం చేసుకోవచ్చు. నిస్సత్తువగా ఉండే యువతరం అంటే ప్రభాకర్‌కు పరమ అసహ్యం. అందుకే "అలా సమాధుల్లా అంగుళం మేర కూడా కదలకుండా పడుకుంటే ఎలా... కొన్నాళ్ళు పోతే నీ మీద నానా గడ్డి మొలచి నీ ఉనికి నీకే తెలిసి చావదంటూ" యువతను హెచ్చరించారు. "ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందట ఇంక ఎవరిని మోసం చేయనని... ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట తోటి జంతువులను సంహరించనని .ఈ కట్టు కథ విని గొర్రెలు ఇంకా పుర్రెలూపుతూనే ఉన్నాయి" అంటూ నేటి రాజకీయ నాయకుల తీరును ఏకిపారేసాడు. ఎంత పేదరికాన్ని అనుభవించినా ఏనాడూ ఎవరి సహాయం ఆశించలేదు. ఒకవేళ ఎవరైనా మిత్రుడు సహాయం చేస్తే సున్నితంగానే తిరస్కరించే వాడు. ఏనాడూ సంపద కోసం ఆరాట పడలేదు. ఆత్మాభిమానం గల నిబద్ధ కవి ప్రభాకర్. కాబట్టే "గుడిసెలే మేడలను కడతాయి... అయినా మేడలు గుడిసెలను కొడతాయి" అంటూ, ఎవరీ హై హిల్స్ బంజారా హిల్స్ అంటూ, ధనస్వామ్య వ్యవస్థను ప్రశ్నించాడు. కవిత్వం సామాజిక ప్రయోజనం కోసమే అని నమ్మిన ప్రభాకర్ అహర్నిశలు అందుకోసం శ్రమించాడు. ఒక పత్రికలో సిటీ లైఫ్' పేరుతో ఆరు సంవత్సరాలు మినీ కవితలు రాశాడు. కేవలం ఆ కవితల కోసమే కొందరు ఆ పత్రికను కొనుగోలు చేసేవారు అంటే అతిశయోక్తి కాదు. అనారోగ్యం బారిన పడిన ప్రభాకర్ క్షయకు సరైన చికిత్స తీసుకోక 1993 జనవరి 12న కన్నుమూశారు.

"మరణం నా చివరి చరణం కాదు... మౌనం నా చితాభస్మం కాదు... నిర్విరామంగా నిత్య నూతనంగా కాలం అంచున చిగురించే నెత్తుటి ఊహను నేను" అంటూ నింగికెగిసిన కవితా కెరటం ప్రభాకర్.

(జనవరి 12న అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి)

- ములక సురేష్, 9441327666

జనాభా నియంత్రణ వివాదం - బీజేపీ రాజకీయం

గత డిసెంబరు పార్లమెంటు సమావేశాల్లో ఇద్దరు బీజేపీ ఎం.పి.లు - రవి కిషన్, నిశికాంత్ దూబే - లోక్‌సభలో జనాభా నియంత్రణపై ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. అధికార పార్టీకి చెందిన ఎంపీలు అయివుండి ప్రయివేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టడం, అందునా, అదేదో ఒక ప్రత్యేక ప్రాంతానికో, ప్రత్యేక పరిమిత తరగతికో చెందిన అంశం మీద కాకుండా యావత్ దేశానికీ సంబంధించిన విషయం మీద ప్రయివేటు మెంబర్ బిల్లు పెట్టడం అంటే దాని వెనుక దాగి ఉన్న బీజేపీ ఎజెండా ఏమిటో ఊహించుకోవచ్చు. వివాదా స్పద అంశం మీద ముందు వ్యక్తులుగా చిచ్చు రేపడం, ఆ తర్వాత దాని పర్యవసానాలు తమకు లాభదాయకంగా ఉంటాయన్నది ధృవపడితే అప్పుడు అధికారికంగా ఆ ఎజెండాను ముందుకు తేవడం బీజేపీకి పరిపాటి అయిపోయింది. ఒకవేళ వివాదం బెడిసికొడితే, మాకేమీ సంబంధం లేదు, అది ఆ సభ్యుడి వ్యక్తిగత అభిప్రాయం అని చెప్పి తప్పించుకోవడం కూడా బీజేపీ ఎత్తుగడలో భాగమే.

సదరు బిల్లులో తక్షణమే జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందంటూ ఆ ఇద్దరు ఎంపీలూ ప్రతిపాదించారు. ఈ బిల్లు లోక్‌సభలో పెట్టక ముందు ఇంకో ఆరు నెలల్లో యూపీ అసెంబ్లీకి ఎన్నికలు రాబోతున్నాయనగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం "ఉత్తరప్రదేశ్ జనాభా (నియంత్రణ, స్థిరీకరణ, సంక్షేమం) బిల్లు, 2021ని అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అందులో ఉన్న ప్రతిపాదనల్లో ఆచరణాత్మకమైనవి తక్కువగా, రాజకీయంగా వివాదాస్పదం అయ్యేవి ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాత జనాభా నియంత్రణ పక్షోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, యోగి ఆదిత్యనాథ్ వెలిబుచ్చిన అభిప్రాయాలు మరింత స్పష్టంగా హిందూత్వ ఎజెండా ఏమిటో సూచిస్తున్నాయి. "ఏదో ఒకానొక మతానికి చెందిన ప్రజల జనాభా తక్కిన తరగతుల ప్రజానీకం కన్నా ఎక్కువగా పెరిగిపోయి, ఇక్కడి మూలవాసుల (అంటే హిందువులు అని అనుకోవాలి) జనాభాను మాత్రమే స్థిరీకరించడం అనేది ఏ విధంగానూ అనుమతించబోము" అని ఆదిత్యనాథ్ ప్రకటించారు. ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.

ఇంతకూ జాతీయ సర్వే వెల్లడిస్తున్నది ఏమిటి?

1992-93 నాటికి ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటు (దీనినే ఫెర్టిలిటీ రేటు అంటారు)లో తేడా 1.1 ఉండేది. అంటే ఆనాటికి ముస్లిం జనాభా హిందువుల జనాభా కన్నా 1.1శాతం చొప్పున అధికంగా పెరుగుతూ ఉండేది. తాజాగా 2019-21లో చేసిన జాతీయ కుటుంబ సంక్షేమ సర్వే ప్రకారం ఈ తేడా 0.35కి తగ్గిపోయింది. అంటే గడిచిన ముప్పై సంవత్సరాల కాలంలో ముస్లింలలోనే జనాభా నియంత్రణ పథకాల ఫలితాలు ఎక్కువ ఫలితాలను ఇచ్చాయి.

ఉత్తరప్రదేశ్‌లో చూస్తే అక్కడ ముస్లిం జనాభా 20శాతం ఉంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1981 నాటికి 5.8శాతంగా ఉండేది కాస్తా 2011 నాటికి 2.7కి తగ్గిపోయింది. అదే అస్సాంలో ముస్లిం జనాభా 33శాతం. అక్కడ ఇప్పుడు సంతానోత్పత్తి రేటు 1.9శాతం ఉంది. జమ్ము-కాశ్మీర్‌లో ముస్లిం జనాభా చాలా ఎక్కువ. అక్కడ1981లో 4.5శాతంగా ఉండిన సంతానోత్పత్తి రేటు 2011 నాటికి 1.4శాతానికి పడిపోయింది. ఇది దేశం మొత్తం మీద సగటున ఉన్న సంతానోత్పత్తి రేటు 2శాతం కన్నా తక్కువగానే ఉంది. ఈ వివరాలను బట్టి హిందువులకన్నా ముస్లింలు కుటుంబ నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటిస్తున్నారు అని స్పష్టంగా చెప్పవచ్చు.

జాతీయ సర్వే ఫలితాలను చూస్తే జనాభా నియంత్రణ మనదేశంలో సరైన దిశలోనే కొనసాగుతోందని చెప్పవచ్చు. 1951 నాటికి 5.9శాతంగా ఉన్న సంతానోత్పత్తి రేటు ఇప్పుడు రెండు శాతానికి పరిమితం అవడం బట్టి ఈ విషయం బోధపడుతోంది. అటువంటప్పుడు ఇవే విధానాలను కొనసాగిస్తే సరిపోతుంది. కాని అదేదో తీవ్రమైన తక్షణ సమస్య అయినట్టు బీజేపీ చిత్రీకరించడం చూస్తే ఆ పార్టీ అసలు ఎజెండా జనాభా నియంత్రణ ఎంతమాత్రమూ కానేకాదని కనపడుతోంది. ముస్లింలకు, హిందువులకు మధ్య సంతానోత్పత్తి రేటులో తేడా తగ్గడం, ముస్లింలలో జనాభా నియంత్రణ పద్ధతులను మెరుగ్గా పాటించడం, ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలలో సంతానోత్పత్తి పెరుగుదల రేటు తక్కిన రాష్ట్రాలకన్నా సాపేక్షంగా తక్కువగా ఉండడం



వాస్తవాలు అయినప్పుడు వాటన్నింటినీ కప్పిపుచ్చి హిందువుల జనాభా తగ్గిపోతోం దంటూ విద్వేషాలను రెచ్చగొట్టడం హిందూత్వ మతోన్మాద రాజకీయ ఎజెండాలో భాగమే.

నిజానికి జరగాల్సినది ఏమిటి?

ఐక్యరాజ్యసమితి గణాంకాలు చూస్తే చాలా దేశాల్లో వయో వృద్ధుల శాతం జనాభాలో పెరుగుతూ, యువత శాతం తగ్గుతూ ఉంది. ఈ ధోరణి రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగనుందని ఐరాస అంచనా. ఈ ధోరణి తొలుత జపాన్, స్కాండినేవియన్ దేశాలు, తదితర సంపన్న దేశాల్లో మొదలైంది. ఇప్పుడు అది అభివృద్ధి చెందుతున్న దక్షిణాసియా దేశాల్లో సైతం కనిపిస్తోంది. అందులో ఇండియా కూడా ఉంది. అటువంటప్పుడు బలవంతంగా జనాభా నియంత్రణ చర్యలు ప్రవేశపెట్టడం ప్రతికూల ఫలితాలనిస్తుంది. యూపీ ప్రభుత్వం ఇద్దరు కన్నా సంతానం ఎక్కువ ఉంటే ఆ దంపతులలో ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదని తన ప్రతిపాదిత చట్టంలో పేర్కొంది. ఇది బలవంతంగా జనాభా నియంత్రణ అమలు చేయడం కిందే వస్తుంది. ఇటువంటి అనాలోచిత చర్యలు ఎంతమాత్రమూ పనికిరావు.

ప్రపంచంలో అధికంగా ప్రసూతి మరణాలు, నవజాత శిశువుల మరణాలు సంభవిస్తున్న దేశాల్లో భారతదేశం కూడా ఒకటి. వివిధ రకాల అంగవైకల్యాలతో జన్మిస్తున్నవారి సంఖ్య అధికంగా ఉన్న దేశాలలో కూడా భారతదేశం ఉంది. ఇక ఆకలి సూచికలో కూడా మన దేశం స్థానం దిగజారుతూనే ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైద్య, కుటుంబ సంక్షేమ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం తక్షణ ప్రాధాన్యతగా ఉండాలి. ఆ పని చేయడానికి ఈ బీజేపీ ప్రభుత్వం ముందుకు రాదు. పైగా వైద్యాన్ని మరింత ప్రయివేటుపరం చేస్తోంది. దాని ఫలితంగా పేద ప్రజానీకం సరైన వైద్యం పొందలేకపోతున్నారు. లేదా చేయించుకున్న వైద్యానికి ఫలితంగా అప్పులపాలవుతున్నారు. దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యల్లో గణనీయ భాగం వైద్యానికి చేసిన అప్పులను తీర్చలేకపోయినందు వలన జరిగినవే. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ, ప్రజల్లో రగిలే అసంతృప్తిని విద్వేష రాజకీయాల వైపు మళ్ళించడమే బీజేపీ వ్యూహం. ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

ఇప్పటికే ఉత్తర భారతంలో హిందీ ప్రాంతంలో ముస్లింల జనాభా హిందువులతో పోల్చితే ఎక్కువగా పెరిగిపోతోందన్న పొరపాటు భావన బలంగా ప్రచారంలో ఉంది. దానిని మరింత రెచ్చగొట్టి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ వ్యూహం. యూపీ ఎన్నికలముందు అక్కడ అసెంబ్లీలో రేపిన వివాదాన్ని ఇప్పుడు తాజాగా లోక్‌సభలో రేపుతున్నారు.ఇది మోడీ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకంలో మరో అంకం.

- ఎమ్వీయస్



బడి గీతం

పాఠశాల పూలతోటలో పరిమళించే పువ్వులం
పల్లెఒడిలో పరవశించే పసిడి మనసుల గువ్వలం

అందమైన పరిసరాలలో ఆకు పచ్చని మొక్కలం
చదువులనే ఆకాశమందున చక్కనైన చుక్కలం
పాలకడలికి తెల్లదనమును పంచి యిచ్చెడి నవ్వులం
ఆటపాటల అలసి మురిసే అలల తీరపు గవ్వలం

కల్లలెరుగని కపటమెరుగని ఎల్లలెరుగని పిల్లలం
భావి టభారత ప్రగతి బాటన పరుగులెత్తే బాలలం
చదువు సాగే దారి లోన చిన్ని వెలుగు దివ్వెలం
చదువులమ్మ పాదములకు చేర్చి కూర్చిన మువ్వలం

తల్లిదండ్రుల కలలనన్నీ తప్పకుండగ తీర్చెదం
తెలంగాణా రూపు రేఖల తళుకు బెళుకులు చేర్చెదం
తల్లి భారతి భాగ్య రేఖలు మల్లె మాలగ గూర్చెదం
అవనిలో మన దేశ కీర్తిని అద్భుతముగా నిలిపెదం

- వెన్నెల సత్యం
9440032210

కెరీర్‌లో ఎదగాలంటే..?



మంచి మార్కులు.. అదనంగా కొన్ని సాంకేతిక నైపుణ్యాలు ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా వీటిపై దృష్టిపెడుతుంటాం. అయితే సంస్థలకు అవే సరిపోవడం లేదు. ప్రవర్తనకీ ప్రాధాన్యమిస్తున్నారు. ఈ ఏడాది దృష్టిపెడుతున్న కొన్ని నైపుణ్యాలు ఇవి.. ఇంటర్వ్యూలోనూ వీటిని పరిశీలిస్తారు.

- కొత్తవాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సాధారణంగానే మన మహిళలకు ఎక్కువ. ఆలోచనా పరిధిని విస్తరించే ఈ నైపుణ్యం కోసం సంస్థలు చూస్తున్నాయట. అందుకోసమే.. ఇంటర్వ్యూ సమయంలో 'తరగతి గదిలో మీరడిగిన ఏ ప్రశ్న మీకు బాగా సాయపడింది, ప్రశంసలు కురిపించింది' వంటి ప్రశ్నలు అడుగుతున్నారట. దానికి ఉదాహరణతో మెప్పించగలిగితే ఉద్యోగం మీదే.
- చదువు.. అద్దైపోగానే ఉద్యోగం అన్న రోజులు కావివి. కాలంతో పరుగు తీయాలన్నా.. మారుతున్న సాంకేతికతను అంది పుచ్చుకోవాలన్నా నేర్చుకుంటూ ఉండటం తప్పనిసరి. కొత్తగా నేర్చుకుని.. వాటిని ప్రాక్టికల్‌గా ఉపయోగించినవీ.. నేర్చుకుంటున్నవీ చెబితే సరిపోతుంది.
- కొత్తగా ఈత నేర్చుకుంటున్న వారికి ఒక్కసారే గోదారి ఈదమంటే కష్టమే. అలాగని చిన్న చిన్న లక్ష్యాలనూ ప్రయత్నించనంటే మాత్రం పొరపాటే. స్వల్ప స్థాయి లక్ష్యాలను పెట్టుకోండి. వాటిని సాధించడానికి ఎప్పుడూ ఎలా సిద్ధంగా ఉంటారో ఆలోచించుకోండి. అలాగే వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో కూడా చెప్పగలగాలి. ఇక్కడ మీ ఓపిక, పోటీతత్వం, అవకాశాలను అందిపుచ్చుకునే గుణాలను పరిశీలిస్తారు.
- ఏదైనా సమస్య వచ్చినప్పుడు మన కోణంలో చూడటం, దాని ప్రకారం నిర్ణయం తీసుకోవడం మామూలే. అవతలి వారి కోణం నుంచీ చూసేవారే నిజమైన నాయకులు. ఇలాంటివారికే సంస్థలూ ప్రాధాన్యమిస్తాయి. ఏదైనా తగాదా, గొడవ.. వచ్చినప్పుడు ఎదుటివారి కోణం నుంచీ చూసి మీరు వెనక్కితగ్గారా? విభేదాల సమయంలో అవతలి వ్యక్తిని నేరుగా కలిసి మాట్లాడారా? గుర్తు చేసుకోండి.
- జీవితంలో గెలవాలని ఎవరికుండదు? ఏదైనా తిరస్కరణ ఎదురైతే అవతలి వాళ్లపై కోపం తెచ్చుకోవడం సహజమే. మరి వాళ్లూ అలాగే ఆలోచిస్తారు కదా! లేదు.. కాదు అని చెప్పేప్పుడు మీరు మాత్రం కచ్చితంగా ఉండటం, ఎవరైనా చెప్పినప్పుడు కోపం ప్రదర్శించడం మంచి లక్షణం కాదు. ఇది బృందస్ఫూర్తికి విరుద్ధం కూడా. సౌమ్యంగా.. నొప్పించని సమాధానాలు.. అందరితోనూ కలుపుగోలు ధోరణి అవసరం. ఇవన్నీ ఉంటే... ఇంటర్వ్యూలో మెప్పించడమే కాదు.. కెరియర్‌లో ముందుకెళ్లడమూ ఖాయం.

ఇట్ల చేద్దాం



ఈ మధ్య డిష్‌వాషర్ల వాడకం పెరిగిపోయింది.. అయితే ఈ కొంతమంది కత్తుల్ని కూడా ఇందులోనే వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల కత్తులు పదును కోల్పోవడంతో పాటు డ్యామేజ్ కూడా కావచ్చు. అందుకే వాటిని చేత్తోనే శుభ్రం చేయడం మంచిది.



సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ప్రతీ ఇంట్లోనూ పిండి వంటల ఘుమఘుమలే ఉంటాయి. ఈ సమయంలోనే సిటీల్లో ఉండేవారంతా పట్నం బాట పడతారు. ఇళ్ళన్నీ కళకళలాడతాయి. దీంతో ప్రతీ ఒక్క ఇంట్లోనూ పిండివంటలు చేసుకుంటారు. ఇందులో ఎక్కువగా ఏమేం చేస్తారో ఇప్పుడు చూద్దాం.. సకినాలు, సక్కుబియ్యం చెక్కలు, నువ్వుల అరిసెలు, చంద్ర వంకలు.. ప్రాంతాలను బట్టి చాలా మంది ఇతర వంటలను కూడా చేస్తుంటారు. కానీ వీటినే ఎక్కువమంది చేసుకుంటారు. అయితే ఈ వంటల్లో ఒక్కో పిండి వంటకి ఒక్కో ప్రత్యేకత ఉంది. వాటిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..

సంక్రాంతి సకినాలు



సకినాలు..

కావల్సిన పదార్థాలు: బియ్యం - కేజీ, నువ్వులు - వంద గ్రాములు, వాము - పది గ్రాములు, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం: కొత్త బియ్యం లేదా పాత బియ్యాన్ని నీళ్ళల్లో ఒక రాత్రి మొత్తం నానబెట్టాలి లేదా కనీసం 5 గంటలైనా కచ్చితంగా నానబెట్టాలి. ఆ తర్వాత బియ్యం పట్టించాలి. పిండిని కాస్త తడి ఆరే వరకు ఎండబెట్టాలి. అందులో నువ్వులు, వాము, ఉప్పు వేసుకుని మొత్తం కలపాలి. ఇప్పుడు ఏదైనా కాటన్ గుడ్డలో దీనిని వేసుకుని దాని పైన ఈ పిండితో గుండ్రంగా చుట్టాలి. ఇలా సకినాల ఆకారం వచ్చే దాకా చుట్టాలి. ఇప్పుడు వీటిని మరిగించుకున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చే దాక ఫ్రై చేసుకోవాలి. అంతే ఎంతో సులువుగా వీటిని ఈ పండుగకి చేసేసుకోవచ్చు.

సగ్గుబియ్యం చెక్కలు



సంక్రాంతికి ప్రతి ఒక్కరి ఇంట్లో వండే పిండి వంటల్లో సాధారణంగా ఉండేవి చెక్కలు. వివిధ రకాల్లో వీటిని వండుతారు. ఇప్పుడు సగ్గుబియ్యం చెక్కల తయారీని చూద్దాం.

కావాల్సిన పదార్థాలు: బియ్యం - నాలుగు కప్పులు, పెసరపప్పు - రెండు కప్పులు, సగ్గుబియం - కప్పు, నువ్వులు - మూడు టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూను, వెన్న - ఒక స్పూను, కారం, ఉప్పు - రుచికి తగినంత, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ విధానం: బియ్యం, పెసరపప్పు, సగ్గుబియ్యాన్ని కలిపి మెత్తగా పిండి చేసుకోవాలి. అందులో నువ్వులు, జీలకర్ర, తగినంత ఉప్పు, కారం, వెన్న వేసుకుని బాగా కలుపుతు సరిపడా నీళ్ళు పోసుకుంటూ ముద్దలా చేసుకొవాలి. ఐదు నిమిషాల తర్వాత ఈ పిండిని చిన్న చిన్న చెక్కల్లా అద్దుకుని వేడినూనెలో బాగా వేగాక తీసేస్తే సరిపోతుంది.

నెలవంకలు



నెలవంకలు అనగానే అందరికి మూన్ బిస్కెట్స్ గుర్తొస్తాయి. కానీ ఇంట్లో వండే పిండి వంటల్లో కూడా ఈ వెరైటి ఉంటుందని తెలియదు కదూ. మరి అవి ఎలా చేస్తారో తెలుసుకుందాం.

కావాల్సిన పదార్థాలు: సెనగపప్పు - ఒక కప్పు, బియ్యప్పిండి - పావుకప్పు, పచ్చికొబ్బరి తురుము - పావుకప్పు, బెల్లం తురుము - ఒక కప్పు, యాలకుల పొడి - చెంచా, నూనె - వెయించడానికి సరిపడా.

తయారీ విధానం: సెనగపప్పు ఉడకబెట్టి ముద్దలుగా చేసుకోవాలి. అందులో బియ్యప్పిండీ, పచ్చికొబ్బరి తురుమూ కలుపుకోవాలి. దీన్ని కాస్త మందంగా చపాతీలా వత్తుకుని అర్ధచంద్రాకారంలో కట్ చేసుకోవాలి. ఇలా చేసుకున్న వాటన్నింటినీ వేడినూనెలో వేసుకుని బాగా వేగాక తీసుకోవాలి. ఇప్పుడు బెల్లం తురుమును మునిగేదాకా నీళ్ళు పోసుకుని తీగపాకం పట్టాలి. అందులో యాలకులపొడి వేసుకుని ముందుగా వేయించుకున్న నెలవంకల్ని అందులో వేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత బౌల్లోకి తీసుకుంటే సరిపోతుంది.

అరిసెలు



కావల్సిన పదార్థాలు: దొడ్డు బియ్యం - ఒకటిన్నర గ్లాసు, బెల్లం తురుము - ఒక గ్లాసు, నీళ్లు - పావు గ్లాసు, పంచదార - ఒక టీ స్పూను, నూనె - డీప్ ఫ్రైకు సరిపడా, నువ్వులు - నాలుగు టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం: ముందుగా బియ్యాన్ని రెండు నుండి మూడు సార్లు కడిగి తగినన్ని నీళ్లు పోసి రెండు రోజుల పాటు నాబెట్టుకోవాలి. ఈ బియ్యాన్ని మూడు పూటలా కడుగుతూ వేరే నీటిని పోస్తూ ఉండాలి. ఇలా నానబెట్టిన తర్వాత బియ్యాన్ని ఒక జల్లిగిన్నెలోకి తీసుకుని నీరంతా పోయేలా చేసుకోవాలి. తర్వాత ఈ బియ్యాన్ని జార్‌లోకి తీసుకుని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. తర్వాత ఈ పిండిని జల్లించి తడి ఆరిపోకుండా దానిపై మూత పెట్టుకోవాలి. ఎక్కువ మొత్తంలో తయారు చేసే వారు మర ఆడించిన పిండిని కూడా జల్లించుకోవాలి. ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నెలో బెల్లం తురుము, నీళ్లు, పంచదార వేసి వేడి చేయాలి. బెల్లం కరిగిన తర్వాత ఈ బెల్లం నీటిని వడకట్టి మరలా గిన్నెలోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బెల్లంలోని మలినాలు తొలగిపోతాయి. ఇప్పుడు ఈ బెల్లం నీటిని లేత తీగ పాకం వచ్చే వరకు ఉడికించాలి. బెల్లం మిశ్రమాన్ని నీటిలో వేసి చూస్తే మెత్తని ఉండలా అవ్వాలి. ఇలా పాకం రాగానే స్టవ్ ఆఫ్ చేసి ఇందులో రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి కలపాలి. తర్వాత వెంటనే ముందుగా తయారు చేసుకున్న బియ్యం పిండిని వేస్తూ కలుపుతూ ఉండాలి. పిండి మరీ గట్టిగా కాకుండా జారుడుగా ఉండేలా చూసుకోవాలి. పాకం ముదిరిన, పిండి గట్టిగా అయినా అరిసెలు గట్టిగా అవుతాయి. ఇలా తయారు చేసుకున్న పిండిని ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు కళాయిలో నూనె పోసి వేడి చేయాలి. నూనె బాగా వేడయ్యాక పాలిథిన్ కవర్‌కు నూనె రాసుకుంటూ ఒక్కో పిండి ఉండను తీసుకుని అరిసెల ఆకారంలో వత్తుకోవాలి. వీటిని నెమ్మదిగా సున్నితంగా మరీ పలుచగా కాకుండా వత్తుకోవాలి. తర్వాత ఈ అరిసెను నూనెలో వేసి మధ్యస్థ మంటపై రెండు వైపులా ఎర్రగా అయ్యే వరకు కాల్చుకోవాలి. తర్వాత అరిసె బయటకు తీసి నూనె పోయేలా అరిసెల గిద్దల్లో వేసి వత్తుకోవాలి. ఈ గిద్దెలు అందుబాటులో లేని వారు రెండు గంటెల మధ్య అరిసెను ఉంచి నూనె పోయేలా వత్తుకోని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇదే విధంగా మనం నువ్వుల అరిసెను కూడా చేసుకోవచ్చు. పిండి ఉండకు నువ్వులను అద్ది అరిసెలా వత్తుకుని కాల్చుకోవాలి. వీటిని కూడా అరిసెలను వత్తుకున్నట్టే వత్తుకుని ప్లేట్‌లోకి తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంతో రుచిగా, మెత్తగా ఉండే అరిసెలు తయారవుతాయి. వీటిని గాలి, తడి తగలకుండ నిల్వ చేసుకోవడం వల్ల చాలా రోజుల వరకు తాజాగా ఉంటాయి. అలాగే వీటిని కాల్చుకునేటప్పుడు నూనె వేడిగా ఉండేలా చూసుకోవాలి. కేవలం పండుగలకే కాకుండా తీపి తినాలనిపించినప్పుడు అప్పుడప్పుడూ ఇలా అరిసెలను తయారు చేసుకుని తినొచ్చు. వీటిని తినడం వల్ల రుచితో పాటు శరీరం కూడా బలంగా తయారవుతుంది.

కేంద్రం పెట్టదు.. అడుక్కోనివ్వదు

(మొదటిపేజి తరువాయి)

పూనుకుంది.

కేటాయింపులు ...ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వం గత ఏనిమిదేండ్లుగా సాగునీటి పథకాలకు భారీ కేటాయింపులు చేస్తూ వస్తున్నది. అయితే కేంద్రం సహకారం లేకపోవడంతో అనుకున్న మేర ఖర్చు చేయలేకపోయింది. నిధుల కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తెస్తున్నది. 2014-15 నుంచి 2022-23 దాకా 153508.97 కోట్లు కేటాయించి, రూ.118647.48 కోట్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 34861.49 కోట్లు తక్కువగా చేసింది. బడ్జెటేతర రుణాలను సైతం తెస్తున్నది. కాళేశ్వరం కార్పొరేషన్, పాలమూరు ఎత్తిపోతల, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం సంబంధించి 2015-16 సంవత్సరానికి రూ.80,190.46 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవంలో రూ. 2020-21లో ఈ అంచనాలు రూ.105790.72 కోట్లుగా పెంచారు. దాదాపు రూ. 25000 కోట్లు అధికంగా రివైజ్ చేశారు. 2020 మార్చి నాటికి కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు రూ.63,541.70 కోట్లు. ఇందులో బడ్జెట్ నుంచి రూ.23901.66 కోట్లు ఖర్చు చేశారు. మిగతావి కార్పొరేషన్ ద్వారా రూ.39,640.04 కోట్లు రుణాలు తెచ్చుకున్నవే. కాగా ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి మొత్తం బడ్జెట్ నుంచి రూ.59,413.30 కోట్లు ఖర్చు పెట్టాలని భావించారు. అలాగే రూ.46377.42 కోట్లు రుణాలు తేవాలని ప్రణాళిక.

మూడే కీలకం

కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం ప్రస్తుతం పెట్ ప్రాజెక్టులుగా పరిగణిస్తున్నది. ఈ మూడింటిని రీడిజైన్ చేసి పాత నీటి విధానానికి స్వస్తి చెప్పింది. కాళేశ్వరానికి సంబంధించి 18,25,700 ఎకరాలను కొత్తగా ఆయకట్టు కోసం ప్రాజెక్టును ప్రారంభించారు. ఏడు సెగ్మెంట్లుగా ప్రాజెక్టును నిర్మించారు. పాత ఆయకట్టు స్థిరీకణకు ఎస్ఆర్ఎస్పీ కింద 968640 ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నీటిని అందిస్తామని చెప్పారు. శ్రీరామసాగర్ వరదకాలువ నుంచి రెండు లక్షల ఎకరాలు, రెండో దశ నుంచి 4.40 లక్షల ఎకరాలు, నిజాంసాగర్ 2.34 లక్షల ఎకరాలు, సింగూరు కింద 40 వేల ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం నుంచి సాగునీటిని సమకూరుస్తామన్నారు. మొత్తం 38 లక్షల ఎకరాలకు సాగునీటిని ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ ఆయకట్టుకు 225 టీఎంసీల వినియోగంలోకి తేవాలని నిర్ణయించారు. ఇందుకోసం 20 ప్రాజెక్టులు కట్టారు. నీటి నిల్వ సామర్థ్యం 147.71 టీఎంసీలుగా ఉంది.

ఆ మధ్య అనుకోని అవాంతరాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పంపకాలపై పెట్టిన తగాదాల మూలంగా శ్రీశైలం నుంచి అదనపు నీటిని తీసుకోవడం వల్ల కేంద్రం ప్రభుత్వం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినా కేంద్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. కాగా కార్పొరేషన్ల ద్వారా అప్పులు సమకూర్చుకుని పూర్తిచేయాలని ప్రభుత్వం భావించింది. అయినా సాధ్యంకాలేదు. అప్పులు తిరిగి చెల్లించే గడువు సమీపించింది. సర్కారుకు బ్యాంకులు నోటీసులు సైతం ఇచ్చినట్టు తెలిసింది. అయినా కేంద్రానికి నిధులు ఇచ్చేందుకు మనస్సు రావడం లేదు.

కేంద్రానికి మేమే ఇస్తున్నాం : రాష్ట్ర ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు

రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి నిధులు ఇస్తున్నది. గత ఏనిమిదేండ్ల కాలంలో దాదాపు రూ. 3. 5 లక్షల కోట్లు కేంద్రానికి పన్నుల రూపంలో ఇస్తే, తిరిగి ఇచ్చింది. రూ. 1.5 లక్షల కోట్లు కూడా లేదు. అలాగే ఆయా పథకాల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన రూ. 45 వేల కోట్లను కేంద్రం ఆపేసింది. బోరుబావులకు మీటర్లు పెట్టడం లేదని ఏడాదికి రూ.6 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలోపు రూ. 30 వేల కోట్లు ఇవ్వలేదని ఇటీవల సంగారెడ్డిలో వ్యాఖ్యానించారు.

అనుమతులు తొందరగా ఇవ్వాలి : సాగునీటి శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్

రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. కొత్తవాటికి అనుమతులూ రావడం లేదు. దీంతో రోజురోజుకూ ఖర్చులు పెరిగిపోతున్నాయని రాష్ట్ర సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఇటీవల జీఆర్ఎంబీ భేటీలో ఈ విషయమై స్పష్టంగా మాట్లాడారు. ఇతర సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని విజప్తి చేశారు.

కేరళ తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఫెడరేషన్ (సీఐటీయూ) ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన 'రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర బుధవారం సంగారెడ్డిలో ముగిసింది. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి బస్టాండ్ వరకు ఆటోలు, ట్రాలీలు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నటరాజ్ థియేటర్ సెంటర్‌లో నిర్వహించిన ముగింపు సభలో చుక్క రాములు మాట్లాడారు. రాష్ట్రంలో ఆటో, కారు, టాక్సీ, ట్రాలీ, ప్రయివేట్ బస్సు, లారీ, డీసీఎం, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు.. ఇలా ప్రభుత్వ ప్రయివేటు రవాణా రంగంలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. నెలంతా పనిచేస్తే వచ్చే ఆదాయంలో ముప్పావు వంతు టోల్‌ఫీజులు, పెనాల్టీలు, చలాన్స్‌కే సరిపోతుందని, మిగిలినదాంట్లోనే కుటుంబ వైద్య ఖర్చులు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలకు ఉపయోగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ఆర్టీసీలో బస్సులు తగ్గించడం మానుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన రెండు వేతన ఒప్పందాల్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఎన్నికలు జరపకుండా నిరంకుశ ధోరణి ప్రదర్శించడం సరైంది కాదన్నారు. మరో పక్క కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు



ఉపయోగపడేలా మోటర్ వాహన చట్టం-2019 తీసుకొచ్చిందని, దీనివల్ల 15 ఏండ్ల తర్వాత ఏ వాహనమైనా రోడ్డుమీద నడిపే అవకాశంలేదన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి వాళ్ల పాత వాహనాలు కొని నడుపుకునే వీల్లేదన్నారు. మోడీ రోడ్లు, విమానయానాలు, పోర్టులు, వనరుల్ని కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. రవాణా కార్మికులు ఐక్యంగా పోరాడితే చట్టపరమైన సంక్షేమ బోర్డు, ఇతర సదుపాయాల్ని సాధించుకోవచ్చన్నారు.

ఆల్‌ఇండియా పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యలను అధ్యయనం చేసేందుకే చేపట్టిన సంఘర్షయాత్ర అనేక అనుభవాలను నేర్పిందన్నారు. ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమైన యాత్ర 24 జిల్లాలు, 49 పట్టణాల్లో 2780 కిలో మీటర్లు పర్యటించామన్నారు. రవాణా కార్మికుల ఇండ్లల్లోనే యాత్ర బృందం బస, భోజనం, టిఫిన్ చేసిందని, ఈ సందర్భంగా కార్మికుల కుటుంబాల స్థితిగతుల్ని పరిశీలించామన్నారు. కులం, మతం, ప్రాంతం అనే బేధబావాలు లేకుండా రవాణా కార్మికులందరూ యాత్రకు స్వాగతం పలికారన్నారు. మోడీ మాత్రం మతం పేరిట చిచ్చు రగిల్చుతూ కార్మికులు, కర్షకుల్ని విభజిస్తూ పాలిస్తున్నాడని విమర్శించారు.

ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2019 మోటర్ వాహన చట్టం వల్ల వాహనాలకు యజమానులుగా ఎవరున్నా వాటిని కంపెనీల్లోనే నడపాల్సి వస్తుందన్నారు. కనీసం వాహనం రిపేర్‌కు వస్తే కూడా కంపెనీలే చేస్తాయని, దీని వల్ల మెకానిక్, స్పేర్‌పార్ట్ వ్యాపారం దెబ్బతింటాయన్నారు. పోలీస్, ఆర్టీఎ అధికారుల వేధింపులు, పెనాల్టీలు, చలాన్స్ వ్యతిరేకంగా రాబోయే కాలంలో సమరశీలంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, బీరం మల్లేశం, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, రవాణా రంగ నాయకులు వెంకటేశ్, మధు, మహేందర్, అన్వర్, సాయి, మల్లేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ దాడి

(మొదటిపేజి తరువాయి)

మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు, భారత రాజ్యాంగానికి, పౌరులందరి సమాన హక్కులకు, చట్టపాలనకు బహిరంగ సవాల్ విసురుతున్నా యని పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించింది. భగవత్ తీరును నిరసిస్తూ దేశ పౌరులు, లౌకికవాద శక్తులు తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చింది. ఈ అంశంపై పొలిట్‌బ్యూరో బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, "ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని మోహన్ భగవత్ దారుణమైన వ్యాఖ్యలు చేశారు. మైనార్టీలు ఈ దేశంలో సురక్షితంగా ఉండాలంటే 'ఆధిపత్య ఆలోచనలను' వదులుకోవాల్సి ఉంటుందని బెదిరించాడు. హిందువులు యుద్ధంలో ఉన్నారని తెలుపుతూ, ముస్లింలపై విద్వేషాన్ని వెళ్లగక్కాడు. భారతదేశంలో ఒక వర్గానికి వ్యతిరేకంగా హింసకు దిగాలంటూ హిందువులకు పిలుపునిచ్చాడు. అణిగిమణిగి ఉండటానికి ఒప్పుకుంటేనే ముస్లింలు ఇక్కడ ఉండాలన్న గోవాల్కర్, హెగ్డేవార్ భావజాలాన్ని మోహన్ భగవత్ కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా తరుచూ ముస్లింలను టార్గెట్ చేస్తున్నాడు"అని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భగవత్ వ్యాఖ్యల్ని ప్రజలంతా ఖండించాలని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం ప్రాథమిక విలువలపై దాడిగా పేర్కొంది.

మందుకు సేఫ్ లిమిట్ లేదు

న్యూఢిల్లీ : మందు తాగేవారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) షాకింగ్ న్యూస్ చెప్పింది. ఆల్కహాల్‌కు సేఫ్ లిమిట్ (సురక్షిత పరిమితి) లేదని తెలిపింది. దానిని ఎంత తీసుకున్నా.. అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరించింది. ఈ విషయాన్ని డబ్ల్యూహెచ్‌ఓ ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో పొందుపర్చింది. డబ్ల్యూహెచ్‌ఓ తన అధ్యయనంలో పలు విషయాలను వెల్లడించింది.

నూతన విద్యావిధానంతో జాతివిభజన

(మొదటిపేజి తరువాయి)

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి **బొల్లె జగదీశ్వర్‌**కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయంటారు?

తెలంగాణ ఆవిర్భవించిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. గురుకులాలకు ఎక్కువ ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను గాలికొదిలేసింది. పర్ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ)లో తెలంగాణ 25వ స్థానానికి పడిపోయింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు 'మన ఊరు-మనబడి' పథకంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టింది. ఇది మంచి నిర్ణయం. రూ.7,289 కోట్లతో 12 రకాల మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించింది. మొదటి విడతలో 9,123 బడుల్లో రూ.3,497.62 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించింది. ఇప్పటి వరకు 30 శాతం బడుల్లోనూ పనులు పూర్తికాలేదు. ఇది ప్రచారార్భాటం కోసం కాకుండా ఆచరణలో అమలు జరగాలి. అవసరమైన నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేయాలి.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచేందుకు ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం ఎలాంటి ఫలితాలనిస్తున్నది?

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పడిపోయాయి. ఎనిమిదో తరగతి విద్యార్థులు మూడో తరగతి పాఠాలను చదవడం లేదు. అక్షరాలు, అంకెలు నేర్పించడం కోసమే తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే అభ్యసనా సామర్థ్యాలు పడిపోవడానికి ఉపాధ్యాయుల బోధన మాత్రమే కారణం కాదు. ఉపాధ్యాయుల కొరత, అధికారుల పర్యవేక్షణ, మౌలిక వసతుల కల్పన వంటివి ప్రభావం చూపుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాలి. ఇంగ్లీష్ మీడియం బోధన కోసం ప్రత్యేకంగా టీచర్లను నియమించాలి. ఏదైనా కార్యక్రమం ప్రవేశపెట్టే ముందు ఉపాధ్యాయులతో చర్చించాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉండే ఇబ్బందులు ప్రభుత్వానికి అర్థమవుతాయి. కానీ అధికారులు పెత్తందారీ పోకడలతో బలవంతంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం సరైంది కాదు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపడతామంటూ హామీ ఇచ్చినా అమలు చేయడం లేదు. అయినా పోరాటాలు నిర్వహించడం లేదన్న అభిప్రాయం బలంగా ఉన్నది. దీనిపై ఏమంటారు?

యూఎస్‌పీసీ, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నాం. చలో హైదరాబాద్, చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపట్టాం. అయితే ఉపాధ్యాయులు భౌతికంగా పాల్గొనడం లేదు. ఇంకోవైపు కొన్ని సంఘాలు పోరాట మార్గాన్ని ఎంచుకోవడం లేదు. అందుకే పోరాటాలు తగ్గాయన్న అభిప్రాయం ఉపాధ్యాయుల్లో ఉండొచ్చు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు మాకోసం కాదు. పదోన్నతులిస్తే ఖాళీలు ఏర్పడతాయి. వాటిని భర్తీ చేస్తే నిరుద్యోగులకు మేలు కలగడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ టీచర్లు, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి వచ్చారు. పండితులు, పీఈటీలకు మినహా ఉపాధ్యాయ పదోన్నతులకు ఎలాంటి న్యాయ వివాదం లేదు. అయినా వాటిని ఎందుకు చేపట్టడం లేదో అర్థం కావడం లేదు. పదోన్నతులు చేపడితే ఖాళీలు ఏర్పడతాయి కాబట్టి వాటిని భర్తీ చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేక ఇలా చేస్తున్నట్టుగా ఉంది. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

నూతన విద్యావిధానంతో మేలు కలుగుతుందంటూ కేంద్రం చెప్తున్నది. మీరేమో వ్యతిరేకిస్తున్నారు. ఎందుకని?

ఒకే దేశం ఒకే విద్యావిధానం పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్‌ఈపీని తెచ్చింది. మనది ఫెడరల్ వ్యవస్థ. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది. అయినా రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా ఎన్‌ఈపీని కేంద్రం తెచ్చింది. 1968లో కొఠారి కమిషన్ సిఫారసులొచ్చాయి. ఏ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఆ తర్వాత రాజీవ్‌గాంధీ హయాంలో విద్యావిధానం రూపొందించినా పూర్తిగా అమలు కాలేదు. ఈ రెండింటిపై సమీక్షించకుండానే బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్‌ఈపీని తెచ్చింది. విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలన్నదే లక్ష్యం. పరీక్షల నిర్వహణ పేరుతో కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తగ్గించి ప్రయివేటు, కార్పొరేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్నది. అంబానీ, అదానీలు విద్యారంగంలోకి వచ్చి వ్యాపారం చేస్తారు. అందులో భాగమే జియో యూనివర్సిటీ. మెడిసిన్‌ను కూడా హిందీలో చదవాలనడం సరైంది కాదు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, లౌకికత్వం ఎన్‌ఈపీలో ఎక్కడా లేవు. అందుకే దీన్ని వ్యతిరేకిస్తున్నాం. అయితే ప్రత్యామ్నాయం చూపిస్తున్నాం. శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేయాలి.

సీపీఎస్ విధానం రద్దు చేసే అధికారం రాష్ట్రాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఏమంటారు?

సీపీఎస్ విధానం రద్దు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్నది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు దీన్ని తెచ్చారు. యూపీఏ ప్రభుత్వం పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని చేసింది. ఉమ్మడి ఏపీలో 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకమైన ఉద్యోగులకు సీపీఎస్ విధానం వర్తిస్తుంది. అయితే వారికి సామాజిక భద్రత లేదు. ఉద్యోగులు, ప్రభుత్వ వాటాను షేర్‌మార్కెట్‌లో పెడుతున్నారు. అది ఫైనాన్స్ క్యాపిటల్‌కు ఉపయోగపడుతున్నది. ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదు. రాజస్థాన్, పంజాబ్, ఛత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని నిర్ణయించాయి. సీపీఎస్‌ను అమలు చేసే హక్కు ఉంది తప్ప వెనక్కి వెళ్లే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదంటూ కేంద్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం. రాష్ట్రంలో 1.50 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి. అనుమతించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేంద్రంపై దేశవ్యాప్తంగా పోరాడాలి.

ఈ మహాసభల్లో ఏయే అంశాలు చర్చిస్తారు. భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

భవిష్యత్ తరాలకు విద్యను దూరం చేసే ఎన్‌ఈపీ రద్దు, ఉద్యోగుల సామాజిక భద్రతకు వ్యతిరేకంగా ఉన్న సీపీఎస్ రద్దు కోసం నిర్దిష్టమైన కార్యాచరణను రూపొందిస్తాం. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, నియామకాల కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం. 317 జీవో బాధితులకు విశాల ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో టీఎస్‌యూటీఎఫ్‌కు ప్రాతినిధ్యం ఉంది. అందరి సమస్యలపై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో సమర్పిస్తాం.



అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దిర్సంపల్లిలో రెండో వార్డు సభ్యులు పిల్లి మొగులయ్య తండ్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి, తన అనుచరులతో రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎండీ.అఖీల్, రషీద్, పిల్లి మోగులయ్య, నర్సింలు, సత్తి, రమేష్, అంజీలయ్య రాములు రెడ్డి పాల్గొన్నారు.

తరగతిగది నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గుండాలలోని ప్రభుత్వ పాఠశాలలో 'మన ఊరు మన బడి' కార్యక్రమంలో భాగంగా దోమ మండల విద్యాధికారి హరిచందర్, సర్పంచ్ సుజాత వెంకటరెడ్డి నూతన తరగతి గది నిర్మాణనీకి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ దోమ బసయ్య, విద్యా కమిటీ చైర్మన్ పూర్ణయ్య, ప్రేమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేశవులు, గ్రామ పెద్దలు జగత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.



సీసీరోడ్లు, డ్రయినేజీలు ఏర్పాటు చేయాలి

- మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మున్సిపల్‌లోని 11వ వార్డులో సీసీరోడ్లు, డ్రయినేజీ నిర్మించాలని మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ మున్సిపల్‌లోని 11వ వార్డులో సీసీ రోడ్లు, డ్రయినేజీలు నిర్మించాలని తెలిపారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.

నిరు పేదలకు బీఆర్ఎస్ అండ



నవతెలంగాణ-చౌదాపూర్

నిరు పేదలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ యువ నాయకులు మఠం రాజశేఖర్ అన్నారు. బుధవారం చౌదాపూర్ మండలం మందిపాల్ గ్రామానికి చెందిన వడ్డే పోశయ్య మృతి చెందాడు. విషయాన్ని సర్పంచ్ మఠం ప్రేమీలా చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి తెలపడంతో తక్షణసాయంగా రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే కృష్ణయ్య, ఉపసర్పంచ్ సునీత బాలరాజ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నయ్య, శివకుమార్, విజయ్ కుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు



- జడ్పీటీసీ నాగిరెడ్డి

నవతెలంగాణ-దోమ

దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని దోమ జడ్పీటీసీనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాసుపల్లికి చెందిన శేఖరయ్యకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరైన చెక్కును బాధితునికి జడ్పీటీసీ నాగిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు పైరవిలు లేకుండా నేరుగా దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ పద్మ శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బ్లాస్టింగ్‌ను అడ్డుకున్న పోలీసులు

- ఒకరు అరెస్టు మరొకరు పరారీ
- బ్లాస్టింగ్ సామాగ్రి స్వాధీనం

నవతెలంగాణ-శంషాబాద్

అక్రమంగా బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని మదన పల్లి తండా సర్వేనెంబర్ 50 /164లో బండరాళ్లను బ్లాస్టింగ్ చేస్తున్న విషయాన్ని గురించి పోలీసులకు విశ్వాసనీయ సమాచారం అందింది. దీంతో పెట్రోలింగ్ పోలీసులు శనీశ్వర ఆలయం వెనకాల ప్రదేశానికి వెళ్లారు. అక్కడ బ్లాస్టింగ్ పాల్పడుతున్న నిందితుల్లో ఒక వ్యక్తి ఉపేందర్ పరార్ కాగా మరో వ్యక్తి సంపంగి శ్రీను పట్టుబడ్డాడు. ఘటన స్థలం వద్ద కంప్రెషర్ ట్రాక్టర్, డిటోనేటర్స్15, గెలీటిన్ స్టిక్స్ 25, మైగ్రేషన్ బాక్స్, 50 మీటర్ల బైండింగ్ వైర్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీసీరోడ్డు, డ్రయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-కొడంగల్

ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ మున్సిపల్‌లోని రెండో వార్డులో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ సీసీరోడ్డు, డ్రయినేజీ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సీసీరోడ్డు, డ్రయినేజీ పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నందారం వెంకట్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి స్వాగతం పలికిన అర్పీఐ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మెన్

నవతెలంగాణ-దోమ

కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రామ్ దాస్ అత్త వాలేకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అర్పీఐ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మెన్ పోరాటాల రామన్న, పెరం శివ నాగేశ్వర్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఆర్పీఐ రాష్ట్ర కార్యదర్శి బాబురావు, మహిళ అధ్యకురాలు రోజా రాణి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పూర్ణ అక్క, ఖమ్మం నల్గొడ జిల్లాల ఇన్‌చార్జి నకిరేకంటి సంజీవ్ రావు, రమేష్ బాబు, సునీల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం





- ఈ నెల 26 నుంచి 'హత్ మే హత్ జోడో' కార్యక్రమం ప్రారంభం
- మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు లాలూ కృష్ణ ప్రసాద్

నవతెలంగాణ-పరిగి

పరిగిలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరుశురాం రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశానికి పునాదులు వేసింది, పేదలకు అసైన్డ్ ల్యాండ్, ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. మోడీ మోసపూరితమైన హామీలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. జన్‌ధన్ ఖాతాలలో ఒక్కరికి 15 లక్షల వేస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా వేయలేదన్నారు. పెద్ద పెద్ద ప్రభుత్వ సంస్థలను అంబానికి, ఆదానికి అమ్ముకుంటూ, దేశ సంపదను వారికి దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చింది చర్చిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ఇక్కడి ప్రాంత రైతుల పుట్టలు కొట్టి గజ్వేల్, సిరిసిల్ల, ప్రాంతాలకు తరలించిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు పేరుతో వికారాబాద్ జిల్లాను ఏర్పాటు చేసి అత్యంత వెనుకబడిన జిల్లాగా చేశారన్నారు. 'హత్ మే హత్ జోడో' కార్యక్రమం ఉందని తెలిపారు.

ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుల్లా పని చేయాలి

డీసీసీ ఉపాధ్యక్షులు లాలుకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికలకు ముందు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తీసుకువచ్చి ఇక్కడ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పి, నాలుగేండ్లు గడుస్తున్నా పనులు కూడా ప్రారంభించకుండా రైతులను మోసం చేశారన్నారు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నారని తెలిపారు. ఇక్కడున్న కలెక్టర్ పేదలను పీల్చి పిప్పి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే, బీఆర్ఎస్ రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చిన ఏ ఒక్కసారి కూడా ఏకకాలంలో రుణమాఫీ చేయలేదన్నారు. పది సంవత్సరాల కాలంలో సర్పంచ్లకు ఏ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేంద్రం వేసిన 15 ఆర్థిక సంఘం నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం దుర్మార్గమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి పని చేయాలని సూచించారు. ఇప్పటి నుండి ప్రతినెలా ఓ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేస్తామని కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.

మచ్చలేని నాయకుడు రామ్మోహన్ రెడ్డి

డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు పండినా కార్యకర్తలు రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ పార్టీ అధ్యక్షులు పార్థసారథి పంతులు, కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ అశోక్, తౌర్య నాయక్, చిన్న నరసింహులు, యువజన నాయకులు నాగవర్ధన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డిలు అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వాలు ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం ఆలోచించలేదని ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా ఉండేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆడపడుచులకు అండగా ఉంటూ ఆడపిల్లల పెళ్లిళ్లకు లక్ష 116 రూపాయలు అందించి వారి కుటుంబంలో ఒకరిగా ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ కృష్ణయ్య, సర్పంచ్ శిరీష రమేష్, ఎంపీటీసీ శివమ్మ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రోత్సాహం అందజేస్తాం

- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవతెలంగాణ-చౌదాపూర్

క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. చౌదాపూర్ మండలం కిష్టంపల్లికి చెందిన క్రీడాకారులు సంక్రాంతి పండుగా సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కుగాను బుధవారం రూ. 15 వేలు అందజేశారు. కార్యక్రమంలో చౌదాపూర్ యువజన నాయకులు మేఘ్య నాయక్, క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలో

యువత క్రీడల్లో రాణించాలని చౌడపూర్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు చాకలి యాదయ్య అన్నారు. సంక్రాంతి పండుగా సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కుగాను క్రీడాకారులకు బుధవారం క్రికెట్ కిట్టును అందజేశారు. కార్యక్రమంలో ఏట విశ్వనాద్, నరసింహులు, యాదయ్, సేవ్య, రమేష్, సలీం, అశోక్, యాదయ్య, వెంకటేష్, రాము, శరత్, మొబీన్, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం త్రివేణి విద్యార్థుల విరాళం సేకరణ



- గవర్నర్ తమిళ సైకి అందజేసిన సంస్థ అధినేత వీరేంద్ర చౌదరి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతుల సహాయార్థం ప్రధాన మంత్రి సహాయ నిధికి త్రివేణి ఎడ్యుకేషనల్ విద్యార్థులు జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్షా నూట పదహారు రూపాయల విరాళాన్ని గవ ర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ కి అందజేశారు. త్రివేణి డైరెక్టర్ డా వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23న దేశ వ్యాప్తంగా దేశ 5వ ప్రధానమంత్రి, రైతుల విజేతగా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుం టారని అన్నారు. తమ విద్యా సం స్థలోని చిన్నారులు రైతులకోసం విరాళాలు సేకరించి గవ ర్నర్‌కు అందజేశారన్నారు. రైతు చేతులు భూమిలోకి వెళ్తేనే, మన వేళ్ళు నోటిలోకి వెళతాయని, రైతును కాపాడు కోవాలన్నారు. విద్యార్థులను, ప్రోత్సహించిన త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డా.వీరేంద్ర చౌదరిని, మార్గం చూపిన ఉపాధ్యాయ బృందాన్ని, విరాళాలను అందచేసిన విద్యార్థులను గవర్నర్ తమిళిసై సత్కరించారు. విద్యార్థులకు పుస్తకాలు బహుకరించి, అభినందించారు.

'కాంగ్రెస్ బలోపేతానికే పల్లె పల్లెకు'



నవతెలంగాణ-మర్పల్లి

కాంగ్రెస్ బలోపేతానికె పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టామని బ్లాక్ కాంగ్రెస్ 2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పిల్లిగుండ్ల, గుండ్ల మర్పల్లి, నర్సాపూర్, నర్సాపూర్ తండా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఇప్పటికీ గ్రామాల్లో ఉందని, ప్రస్తుత ప్రభుత్వాలు అభివృద్ధిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కలిముద్దీన్, సంజీవరెడ్డి, నగేష్ సలీం, అబ్రహం, సాయి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

- రైల్వే గేట్ ఎదుట బైఠాయించి బంధువులు ఆందోళన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వట్టేపల్లి రైల్వే క్రాసింగ్ వద్ద ఒక వ్యక్తి బైక్‌పై పట్టాలు దాటుతుండగా వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపోయిన ఘటన మైలార్దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొగల్స్ కాలనికి చెందిన ఫరీద్ (38) తన బైక్‌పై మైలార్దేవ్‌పల్లిలోని వట్టేపల్లి రైల్వే క్రాసింగ్ పైనుంచి వెళ్తుండగా ఫలక్‌నామ నుంచి శంషాబాద్ వెళుతున్న ట్రైన్ అతని ఢీ కొట్టింది. దీంతో అతడు రెండు ముక్కలుగా అక్కడికక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు అతని కుటుంబ సభ్యులు అక్కడ పనిచేస్తున్న రైల్వే సిబ్బందిపై దాడి చేశారు. ఫరీద్ చనిపోవడానికి రైల్వే సిబ్బంది కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వెంటనే అతని విధుల్లో నుంచి సస్పెండ్ చేయాలని రైల్వే గేట్ ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. సుమారు2 గంటల పాటు అక్కడే బైఠాయించడంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని అక్కడ నుంచి పంపించారు. రైల్వే పోలీసుల మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కొంతకాలంగా వట్టేపల్లి రైల్వే ఫ్లైఓవర్ పనులు నత్త నడక నడుస్తుండడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

'టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ- రాజేంద్రనగర్

ఈ నెల 13,14వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి యాదగిరి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యతో కలిసి యాదగిరి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ మహాసభలో ఉపాధ్యాయుల ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, ఆ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో చేయవలసిన పోరాటాల గురించి చర్చిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలక భూమిక పోషిస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా కౌన్సిలర్ సీతయ్య, కోశాధికారి రషీద్ అలీ, మండల కార్యదర్శులు మహేష్, అమరావతి, సుజాత, రుహీ, సుష్మ, సుభద్ర, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేద ప్రజలకు వరం





- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

కల్యాణ లక్ష్మి పథకం పేద ప్రజలకు వరమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.కుల్కచర్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 38 మంది లబ్దిదారులకు బుధవారం కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో గుడు కట్టుకున్నారన్నారు. తల్లిదండ్రులు ఆడ బిడ్డల పెళ్లి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి కష్టాలను తెలుసుకుని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో పెళ్లిళ్లకు అండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మ, జడ్పీటీసీ రాందాస్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నాగరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శేరి రాంరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, పలువురు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ మున్సిపల్‌లోని ప్రతి వార్డు ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ





- పాల్గొన్న ఎమ్మెల్యే కాలేయాదయ్య

నవతెలంగాణ-నవాబుపేట్

సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం నవాబ్ పేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్దిదారులకు రూ. 4,72,500 సీఎం సహాయనిధి చెక్కులను, 25మంది లబ్దిదారులకు రూ.25,02900 కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కాలేయాదయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలే భవాని, జడ్పీటీసీ కాలే జయమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, సీఏపీఎస్సీ చైర్మన్ రామిరెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రావుగారి వెంకటరెడ్డి, సర్పంచులు మొహమ్మద్ రఫీ, విమల రంగారెడ్డి, చిట్టెపు బాలమణి, శ్రీలత సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, నర్సింలు, పరమయ్య పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర సంఘం కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు వడ్డె ఓబన్న 216వ జయంతి వేడుకలు చందానగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు యాదయ్య, ముద్దంగుల మల్లేష్ పాల్గొని వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారిని ముప్పు తిప్పలు పెట్టి దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన మొట్టమొదటి భరతమాత రేనాటి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 216వ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతులతో పదివేల మందిని పోగు చేసి సైన్యాధిపతిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేసినారన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు వరికుప్పల కృష్ణ, ఇరుగదిండ్ల నర్సింలు, కొమ్మరాజుల రవికుమార్, సిద్దయ్య, శ్రీను, రాజు, అనిల్, మహేష్, గోపాల్, నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి సర్పంచ్ భారతమ్మ వితలయ్య గౌడ్ సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీడీఎఫ్ నిధుల నుంచి రూ.3 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకర్పల్లి : మున్సిపల్ పరిధిలోని పండిత్‌రావు, శ్రీనివాస్, ఎస్ వి ఫౌండేషన్, రాజేశ్వర్‌గౌడ్, మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించం

- మున్సిపల్ కమిషనర్ వీరేందర్
- వై జంక్షన్, తిమ్మాపూర్ చౌరస్తాలో అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు



నవతెలంగాణ-కొత్తూరు

ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించబోమనిమున్సిపల్ కమిషనర్ వీరేందర్ అన్నారు. బుధవారం జాతీయ రహదారిని అనుకుని వాణిజ్య సముదాయాల ఎదుట ఏర్పాటు చేసుకున్న సైన్ బోర్డులు, షెడ్లు, పాన్ డబ్బాలు, జ్యూస్ సెంటర్లను కూల్చివేశారు.కొత్తూరు మున్సిపాలిటీలోని వై జంక్షన్ బావర్చి హోటల్ సమీపంలో తిమ్మాపూర్ చౌరస్తాలలో రోడ్డును ఆక్రమించి నిర్మించుకున్న తాత్కాలిక నిర్మాణాలను జేసీబీ సాయంతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. అక్కడ రోడ్డుపైన తమ వాహనాలు నిలిపి హోటల్ లోకి వెళుతుండడంతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ సీఐ శ్రీశైలం ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కూల్చివేతలు చేపట్టారు. కొందరు దుకాణాల యజమానులు 'మాకు రేపటిలోగా సమయం ఇవ్వాలని, అంతలోపు మేము ఏర్పాటు చేసుకున్న బోర్డులను తీసివేస్తామని' వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫుట్ పాతులను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పెంజర్ల రోడ్డులో ఫుట్‌పాత్ అక్రమ నిర్మాణాలను తొలగించి రోడ్డు వెడల్పుకు స్థానిక దుకాణదారులు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వెంటనే తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.

పాడి ఆవులు పంపిణీ చేయాలని వినతి



నవతెలంగాణ-ఆమనగల్

డీడీలు కట్టిన రైతులకు పాడి ఆవులు పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం కడ్తాల్ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాడి రైతు వెంకటేష్ తదితరులు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రామచంద్ర నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. దేశ వ్యాప్తంగా పశువుల్లో వస్తున్న లంపి స్కిన్ వ్యాధి కారణంగా సబ్సిడీ పై రైతులకు పంపిణీ చేసే ఆవుల స్థానంలో గేదెలు కొనుగోలు చేయాలని పశు సంవర్ధక శాఖ నిర్ణయించింది. ఈవిషయాన్ని పాడీ ఆవుల కోసం డీడీలు కట్టిన రైతులు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి కల్వకుర్తి ప్రాంతం ఆవుల పోషణకు అనుకూలంగా ఉంటుందని ఈప్రాంతంలో లోని రైతులకు ఆవులనే పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే సలహా మేరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ రామచంద్ర నాయక్ కు వినతిపత్రం అందజేసినట్టు పాడి రైతు, ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ తెలిపారు.

బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలి

- ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవి సుధాకర్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ.వి.సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంచాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గఫార్, మల్గ మల్లేశ్ ఆధ్వర్యంలో మండల శాఖ రూపొంధించిన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వెంకట్ రెడ్డితో కలసి అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాశాఖ పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రతీ పాఠశాలకు ఒక స్కావెంజర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఓరుగంటి కృష్ణయ్య,జిల్లా ఉపాధ్యక్షులు రావుల రాజమల్లయ్య, నాయకులు నారాయణరెడ్డి, కేశవరావు, చంద్రశేఖర్, మల్గ పాండు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలకు సిద్ధం

- ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డానియల్ రత్నకుమార్



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జవహర్ నవోదయ విద్యాలయాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షలకు ఈ నెల 31వ తేదీ వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డానియల్ రత్నకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. అభ్యర్థులు ఏ జిల్లాలో నివసిస్తున్నారో అదే జిల్లాలో పని చేయుచున్న జవహర్ నవోదయ విద్యాలయాలో ప్రవేశానికై దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రభు త్వంచే గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతూ ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాలలలో 3, 4 తరగతులు పూర్తి విద్యా సంవత్సరాలు చదివి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. మే 1, 2011 నుంచి ఏప్రిల్ 30, 2013 మధ్య జన్మించి ఉండా లని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75శాతం సీట్లు కేటాయించనున్నట్టు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యంగులైన అభ్యర్థుల కొరకు రిజర్వేషన్లను వర్తింపచేయనున్నట్టు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా బాలి కల కోసం 33 శాతం సీట్లు కేటాయించబడుతుందని తెలిపారు.

మాదకద్రవ్యాల మత్తులో జీవితాన్ని పాడు చేసుకోవద్దు



- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

మాదకద్రవ్యాల మత్తులో పడి యువత జీవితాన్ని పాడు చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'ఆంటీ డ్రగ్స్- ఉమెన్స్ సేఫ్టీ' అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు (డ్రగ్స్) యువత దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో యువతీ,యువకులు నేరాలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మారవద్దన్నారు. డ్రగ్స్ వాడిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని అందుకు కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట ప్రకారం హెరాయిన్, కోకోయిన్, యువత చెడు దారుల్లో ఉండకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని సూచిం చారు. గంజాయి విక్రయిస్తున్నా, లేక రవాణా చేస్తూ పట్టుబడ్డా గరిష్టంగా 20 ఏండ్ల వరకూ శిక్ష పడుతుందన్నారు. కొన్ని సమయాల్లో మరణశిక్షలు పడే అవకాశం కూడా ఉందన్నారు. ఈ మత్తు పదార్థాలు మానవుని మెదడుపై నేరుగా ప్రభావం చూపుతుందనీ, విచక్షణ కోల్పోతున్నారన్నారు. విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదువుకుని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీ సన్ ప్రీత్ సింగ్, షి టీమ్స్ సలిమా, మీర్‌పేట్ మేయర్ దుర్గాదీప్ లాల్‌చౌహన్, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నేహా జైస్వాల్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, మోటివేషనల్ ఉపన్యాసకులు కృష్ణ చైతన్యరెడ్డి, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలు ప్రోత్సహించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, ఐద్వా ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడా కారుల్లో నైపుణ్యం వెలికితీసేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి, యువజన సమస్యలపై పోరాటాలు చేయటమే కాకుండా గ్రామీణ క్రీడాకారుల కోసం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాలు ప్రతీ సంవత్సరం క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వాలు ప్రోత్స హించాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లభించకపోవడంతో ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు కూడా గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో క్రీడారంగానికి సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మొదటి బహుమతి నంది వనపర్తి జట్టు, రెండవ బహుమతి సీతారాంపేట జట్టు గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్, పీఎన్ఎం నాయకులు గణేష్, ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్,తరంగ్, వంశీ, వినోద్, రాఘవేందర్,వర్షిత్, మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్‌ను రద్దు చేయాలి

- అంగన్‌వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి



నవతెలంగా-రంగారెడ్డి ప్రతినిధి

అంగన్‌వాడీ ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్‌ను రద్దు చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి అన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు సీడీపీఓ శాంతిశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని 25 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్ లేదని కేవలం పోషణ్ ట్రాకర్ యాప్ మాత్రమే ఉపయోగిస్తున్నారని చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ అమలు చేస్తూ అంగన్‌వాడీ టీచర్లను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు,గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వాలని స్థాపించారని, వాటికి నాణ్యమైన సరుకులు మాత్రం సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కానీ అనేక యాప్ ద్వారా అంగన్వాడీ టీచర్లను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తూ ఆందోళనకు పిలుపునిచ్చిందని తెలియజేశారు. అదే విధంగా 60 ఏండ్లకు పైబడిన అంగన్వాడి టీచర్లకు ఎలాంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం, ఈఎస్ఐ, పీఎఫ్ లేదన్నారు. కానీ వారితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని దుయ్యబట్టారు. అంగన్వాడీ టీచర్ల సమస్యలపై జనవరి 27న సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, మార్చి మొదటి వారంలో సీఎం క్యాంప్ ఆఫీస్ ప్రగతి భవన్ ముట్టడిని చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, నాయకులు పోచమోని కృష్ణ, టీచర్లు పద్మ, బేబీ, బాలమణి, అండాలు, వైదేవి, వరలక్ష్మి, అనురాధ, విజయలక్ష్మి, యాదమ్మ, పెంటమ్మ పాల్గొన్నారు.

గెలిచే వారికే టికెట్



- మల్ రెడ్డి నాయకత్వంలోనే పని చేస్తాం
- అధికార పార్టీ ఉచ్చులో పడొద్దు
- పార్టీ ఎవరికి టికెటిస్తే వారికే పని చేస్తాం
- అసమ్మతి నేతల వ్యాఖ్యల తీవ్ర ఖండన
- పీసీసీ ఎవరికి టికెట్ ఇస్తే వాళ్లకే పని చేస్తాం
- పలువురు కాంగ్రెస్ నేతల ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ ఎవరికి ఇచ్చినా పని చేస్తామని పలువురు కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. సీనియర్ల పేరుతో అధికార పార్టీ ఉచ్చులో పడొద్దని గుర్తు చేశారు. కావాలనే పార్టీలో గ్రూపులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని వైష్ణవీ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హయత్ నగర్‌లో జెడ్పీటీసీ దాస్, పార్టీ మండల అధ్యక్షులు జడల రవీందర్, నాయకులు ప్రవీణ్‌కుమార్, గురునాథ్‌రెడ్డి, ప్రేమాకర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేకుండా పని చేస్తున్నామన్నారు. కానీ ఇటీవల కోదండరెడ్డి, శేఖర్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, శివకుమార్ కావాలని గ్రూపులు సృష్టి స్తున్నారన్నారు. పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తామంతా మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలోనే పని చేస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పీసీసీ ప్రకటించే అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే పీసీసీ నాయకత్వం మల్‌రెడ్డి రంగారెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించారన్నారు. ఈ తరుణంలో పార్టీని బలహీనపర్చే ప్రయత్నం చేయొద్దనీ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఒకవేళ్ల పార్టీ బీ-ఫామ్‌ను ఎవరు టికెట్ తెచ్చుకుంటే వారికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. మూడు పార్యాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నదన్నారు. కానీ వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు అధికార పార్టీ చేస్తున్న కుట్రలో పడొద్దని కోరారు. ఈ ఎన్నికల్లో గెలిచే వారికే అధిష్టానం టికెట్ ఇస్తుందన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సింది పోయి పార్టీ నాయకులపై విమర్శలు చేయడం విడ్డూరంగా సరైంది కాదన్నారు. 2009లో స్వల్ప ఓట్లతోనే ఓటమి పాలయ్యామన్నారు. 2014 మహేశ్వరం నుంచి పోటీ చేయాలని పార్టీ చెబితే అక్కడి నుంచి పోటీ చేశారన్నారు. 2018లో పొరపాటునా వేరేవాళ్లకు మద్దతు ఇచ్చామని, పార్టీ గుర్తు లేకపోయినా మల్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని పార్టీ అధిష్టానం ప్రకటించిందన్నారు. కానీ పార్టీకి పని చేయకుండా వ్యతిరేకంగా పని చేశారన్నారు. ప్రజల, కార్యకర్త దష్టిని ఆకర్షించకుండా వేరు కుంపట్లు పెట్టుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కలిసి పని చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మంకాల కరుణాకర్, పాండు రంగారెడ్డి, శ్రీకాంత్, యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, కౌన్సిలర్ పసుల రాజేందర్ రెడ్డి, జయానంద్, నరేందర్ రెడ్డి, ఆకుల నందు, సాగర్ ఫిరోజ్ ఖాన్, రాజు, వెంకట్, సురేష్ ఉన్నారు.

వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో

రూ.3 వేల కోట్లు కేటాయించాలి

- చేతి వృత్తిదారుల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

వడ్డెర వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.3వేల కోట్ల నిధులు కేటాయించాలని చేతి వృత్తిదారుల రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీం పట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 216వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డె ఓబన్న స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్‌కు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తు చేశారు. నాటి బిటిష్ ప్రభుత్వం పెంచిన పన్నులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోరాటాలు చేశారని వివరించారు. సైరా నరసింహారెడ్డి ముఖ్య అనుచరుడుగా సర్వ సైన్యాధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు. జిల్లాలో వడ్డెర వృత్తిదారులు సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వేనుకబడి ఉన్నారన్నారు. వడ్డెరలు రెక్క అడితే గానీ డొక్కని బతుకులన్నారు. వడ్డెరలకు వడ్డెర బంధును వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. వడ్డెరలకు ప్రమాద భీమా కల్పించారన్నారు. 50 ఏండ్లు నిండిన వడ్డెరులకు రూ.3016 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విష్ణుశ్, రాష్ట్ర నాయకులు చేతివృత్తి సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గొరెకంకల గోరింకల నరసింహ, సీఐటీయూ సీహెచ్ ఎల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.కే బాటలో హెచ్‌ఎమ్‌డీఏ

- వారసత్వ కట్టడాల పరిరక్షణకు ఆయన కృషి అనిర్వచనీయం
- డాక్టర్ వి.కే కు ఘన నివాళి అర్పించిన హెచ్‌ఎమ్‌డీఏ యంత్రాంగం



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్‌లోని వారసత్వ కట్టడాల, జలవనరుల పరిరక్షణకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దివంగత డాక్టర్ వసంత్ కుమార్ చేసిన కృషి అనిర్వచనీయమైనదని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ కొనియాడారు. బుధవారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎమ్‌డీఏ) కార్యాలయంలో హుడా వ్యవస్థాపక వైస్ చైర్మెన్ దివంగత వి.కే సంస్మరణ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హెచ్‌ఎమ్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ అర్విండ్ కుమార్‌తో పాటు వీకేతో కలిసి పని చేసిన ఆనాటి హుడా డైరెక్టర్ శౌరే, ఆనాటి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభంజన్, హుడా సీపీఆర్ఓ కష్ణ బాజీ, ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ వ్యవస్థాపకులు వేదకుమార్, హుడా మాజీ డైరెక్టర్ విశ్వనాథ్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్.జి.సి.ఎల్)మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్, హెచ్‌ఎమ్‌డీఏ సెక్రెటరీ చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, డైరెక్టర్ శివశరనప్ప, ఎస్టేట్ ఆఫీసర్ గంగాధర్, ఓఎస్డి రాంకిషన్ లతోపాటు హెచ్‌ఎమ్‌డీఏ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది వికే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్ఏయుడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్‌ఎమ్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ ఆయన విజనరీ(దూరదష్టి) తోనే హుడా నేడు హెచ్‌ఎమ్‌డీఏగా ఎదిగిందని తెలిపారు. వార సత్వ కట్టడాల పరిరక్షణకు, చెరువుల పరిరక్షణకు ఆయన ఆధ్వర్యంలో జరిగిన కషి మరువలేనిదని, అదే దష్టితో దానిని హెచ్‌ఎమ్‌డీఏ నిరంతరంగా కొనసాగిస్తుందని వివరించారు.

బీజేపీ, బీఆర్ఎస్ కవలలు

- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
- పారిశ్రామికవాడలో హాత్ మే హాత్ జోడో సన్నాహక సమావేశం



నవతెలంగాణ-కొత్తూరు

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కవలలు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. జనవరి 26న ప్రారంభం కానున్న కాంగ్రెస్ హాత్ మే హాత్ జోడో సన్నాహక సమావేశం బుధవారం కొత్తూరు పారిశ్రామిక వాడలో మండలాధ్యక్షులు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఒకరు దేశ సంపదను కార్పొరేటుకు దోచిపెడుతుంటే, మరొకరు రాష్ట్ర సంపదను కుటుంబం కోసం పోగు చేసుకున్నారని విమర్శించారు. ఈ రెండు పార్టీలు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయే తప్ప అంతర్గతంగా మంచి మిత్రులనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకు కుట్రలు పన్నాయని తెలిపారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ చెరగని ముద్ర వేసుకుందని, ఆ గుర్తులు ఎన్నటికీ చెరిగిపోవన్నారు. ఇందుకు నిదర్శనమే షాద్‌నగర్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడ యాత్ర విజయవంతానికి సంకేతమని గుర్తుచేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చేరల నుంచి ప్రజలను కాపాడేందుకు రాహుల్ గాంధీ తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా దేశ పర్యటన చేపట్టారని అభినందించారు. మూలకున్న ముసలమ్మ కూడా రాహుల్ గాంధీని చూసేందుకు తరలివచ్చినట్టు వెల్లడించారు. 'భారత్ జోడో యాత్ర' అనంతరం కాంగ్రెస్ ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించుకుందని ఇందులో భాగంగానే హాత్ మే హాత్ జోడోకు శ్రీకారం చుట్టింది వివరించారు. పిరికిపందలు, స్వార్ధపరులే, పార్టీలు మారుతున్నారని వారిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడద్దని తెలిపారు. కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు చేరికలతో ఏమి సాధించలేరని దుయ్యబట్టారు. కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి లాభాపేక్ష లేకుండా తన వెన్నంటి ఉండటం గర్వంగా ఉందనీ, వారికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ యాదయ్య, బాబర్ ఖాన్, బి బ్లాక్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఎస్‌బీ పల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరిగూడెం శ్రీశైలం, నాయకులు వీరమని దేవేందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఆగిరి కుమార్ గుప్తా, గణేష్, కృష్ణ, అశోక్, తీగాపూర్ ఆంజనేయులు, నర్సింహా పాల్గొన్నారు.

సంక్రాంతి సెలవులకు వెళ్తున్నారా! జాగ్రత్తలు పాటించండి


- కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు



నవతెలంగాణ-కొత్తూరు

సంక్రాంతి వరస సెలవులపై ఊరు వెళ్తున్నారా అయితే మేం చెప్పే జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వరుస సెలవులు రావడంతో ప్రజలందరూ సొంతూళ్లకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలు పాటిం చాలన్నారు. విలువైన బంగారు ఆభరణాలు, నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. సెక్యూరిటీ అలారం ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం అమర్చుకోవాలని, కాలనీలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనాలు ఇంటి ఆవరణలో పార్కు చేయాలని ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలు తమ మొబైల్ ఫోన్లలో ఎప్ప టికప్పుడు చూసుకోవాలని కోరారు. ఇంటి ఆవరణలో చెత్తాచెదారం పాల ప్యాకెట్లు జమకాకుండా చూసుకోవాలి. 'మీ ఇంటి మెయిన్ డోర్‌కు వేసిన తాళం కనిపించకుండా కర్టెన్‌తో కవర్ చేయా లని' తెలిపారు. ఇంటి ఆవరణలో లోపల లైట్లు వేసి ఉండేలా చూసుకోండి. ఊరెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారికి తమ ఇంటిని చూడాలని తెలియజేయాలన్నారు. ఇంటి తాళం, చెవులు, కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్లు, అల్మర, డ్రెస్సింగ్ టేబుల్, కబోర్డ్ పైన ఉంచకుండా ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచు కోవాలన్నారు. మీరు ధైర్యంగా ఊరెళ్లి సంతోషంగా పండగ జరుపుకోవాలని రాత్రి వేళలో గస్తీ మరింతగా పెంచి నిఘా పెంచుతామని తెలిపారు.

జంగారెడ్డిపల్లిలో మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అంతర్గత మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ నాయకులు, మాజీ బీసీ కమి షన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై మాట్లాడారు. 15వ ఫైనాన్స్ నిధుల నుంచి రూ.6 లక్షలతో డ్రయినేజీ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, తల్లోజు విజయ్‌కృష్ణ, గోరటి నర్సింహ, భైకని శ్రీశైలం యాదవ్, కమలేష్, యాదయ్య, పాపయ్య, పాండయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి కృషి చేస్తా

● జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ పహిల్వాన్ షావలీ దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. బుధవారం దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జడల రాజేందర్ గౌడ్, వెంకట్ యాదవ్, సత్తార్, అజీమ్, మజీద్, ముక్మఖాన్, సలీం, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-శంకర్‌పల్లి



ప్రతి ఒక్కరూ అయ్యప్ప ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం అయ్యప్ప స్వామి ఆలయంలో మాజీ ఎంపీటీసీ, రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, పర్వేద సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్‌లు కలిసి రూ.3 లక్షలు ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. వెంకట్ రెడ్డి సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విశ్వేశ్వర్ తదితరులున్నారు.

సిల్వర్ మోడల్ సాధించిన అఖిల్ రెడ్డికి అభినందనలు

● విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నేదునూరు గ్రామానికి చెందిన సరుగారి అఖిల్ రెడ్డి తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 318 కేజీలు ఎత్తి, సాధించి సిల్వర్ మోడల్ దక్కించుకున్న అఖిల్ రెడ్డికీ బుధవారం మంత్రి నివాసంలో అభినందనలు తెలియజేశారు. వ్యాయామ బరువు ఎత్తడం మెదడు పనితీరు మెరుగుపడుతుందన్నారు. ఈ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు లక్ష్మి నరసింహ రెడ్డి, రైతుబంధు నాయకులు రాంభూపాల్ రెడ్డి, డైరెక్టర్లు సాద పాండురంగారెడ్డి, శేఖర్ రెడ్డి, సరుగారి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా



నవతెలంగాణ-కందుకూరు

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా కల్పిస్తుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. కందుకూరు మండల్ పులిమామిడి గ్రామానికి చెందిన వత్తుల యాదమ్మ, నారాయణలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జడ్పీటీసీ నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు వైద్యం చేయించుకోలేని వారందరూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మండలంలో అభివృద్ధి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఆనెగౌని సానుగౌడ్, సర్పంచ్ సాయిలు, నాయకులు గోరిగ రాజు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నవతెలంగాణ-కొత్తూరు

సీఎం సహాయనిధి పథకం నిరుపేదకులకు వరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆయన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన డి. సువర్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 36 వేల రూపాయల చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, నేతలు బాతుక దేవేందర్ యాదవ్, కమ్మరి జనార్దన్‌చారి, బ్యాగరీ యాదయ్య, రవి నాయక్, దేవేందర్ గౌడ్, బండి శ్రావణ్, జోగు బాలరాజు, జంగ గళ్ళ శివకుమార్, కర్రోళ్ళ లక్ష్మయ్య, సిటీ కేబుల్ వెంకటేష్, ఆంజనేయులు గౌడ్ తదితరులున్నారు.

ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను అభిమానులు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక జడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా అభి మానులు నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ వెంకటాపూర్ సర్పంచ్ పయ్యా వుల రమేష్ యాదవ్, వెల్జల్ గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 16 జట్ల క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రవి, యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి, కోర్ర కృష్ణ నాయక్, చౌదర్‌పల్లి ఎంపీటీసీ పెంటమ్మ కుమారుడు రామస్వామి పాల్గొన్నారు.

పొద్దుటూరులో ఎల్లమ్మ జాతర

నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు గ్రామంలో ఎల్లమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు బోనాలతో ఆటాపాటలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి, ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామమంతా పండుగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



● ఆహ్వాన సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ఈ.గాలయ్య

నవతెలంగాణ-తుర్కయాంజల్

ఈ నెల 13,14వ తేదీలలో బీఎమ్మార్ సార్థా కన్వెన్షన్ హాల్ మన్నెగూడలో నిర్వహించే ఉపాధ్యా యుల మహాసభలకు జిల్లాలోని ఉపాధ్యాయులు కదిలి విద్యారంగ వికాసం కోసం జరుగుతున్న చర్చలో భాగస్వాములు కావాలని ఆహ్వాన సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ఈ.గాలయ్య పిలుపు నిచ్చారు. బుధవారం ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, కోశాధికారి బింగి రాముల య్య, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ లతో కలిసి తుర్కయాంజల్‌లో విలేకరుల సమావేశం లో మాట్లా డుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల అవలంభిస్తున్న విధానాలను ఈ సందర్భంగా చర్చిస్తామని, పేద బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందాలంటే తీసుకోవాల్సిన మార్గాలను సూచిస్తామని తెలిపారు. ఈ మహాసభలు విద్యారంగా వికాసం కోసం మేథావులు, విద్యావంతులతో బహుముఖ చర్చలకు వేదిక కానున్నాయన్నారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ మాజీ మంత్రి కె.శైలజ టీచర్ ప్రారంభం ఉపన్యాసం చేయనున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని స్థానిక శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌లు పాల్గొననున్నారని పేరొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, జిల్లా కోశాధికారి జగన్నాథ్ శర్మ, జిల్లా కార్యదర్శులు కిషన్ చౌహాన్, బుగ్గ రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ, జిల్లా కమిటీ సభ్యులు రాములయ్య, ఆంజనేయులు, బండి అనిల్ కూమార్,సీఐటీయూ నాయకులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.





పండుగలు మన సంస్కృతికి నిదర్శనం

● మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

పండుగలు మన సంస్కృతికి నిదర్శనమని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి బాలుర ప్రాథమిక పాఠశాలలో సంక్రాంత్రి సంబురాల కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌సర్పన్ హాజరై, విద్యార్థులతో కలిసి సంక్రాంత్రి పండుగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో, వివిధ వేషాదారులతో పలువురిని అలరించారు. గంగిరెద్దుల విన్యా సాలతో కనువిందు చేశారు. దీంతో చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్వేత పాం డు రాంగారెడ్డి విద్యార్థులకు పతంగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సయ్యద్ అక్బర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- మంచాల

IN THE COURT OF HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE , RANGA REDDY DISTRICT : : AT IBRAHIMPATAN
OS. No. 372 of 2022

BETWEEN:- Smt. Yacharam Yadamma And others Rep.by their GPA Holder ...Plaintiffs

AND

Thipparthi Venkatesh and others ...Defendants

To, All concerned ... Defendants No 3

The above named Plaintiffs have filed the above suit for Declaration to declare them along with Defendant No.1 as the legal heirs of the deceased Thipparthi Laxmaiah, S/o Muthaiah in respect of agricultural land bearing Sy No 18/ admeasuring Ac 4-00 gts, situated at Mogullavampu Village, Yacharam Mandal, RR Dist and the same has been posted on 18-01-2023. If anybody is having any objection in declaring the above named Plaintiffs and Defendant NoI as legal heirs of the deceased Thipparthi Laxmaiah, may file their objections on the above said date and in the above said court. By the orders of the Court.

G Chandra Shekhar Reddy
Advocate
Plot No 66, RTC Colony, Champapet, Hyderabad- 79. Mob: 9391118889

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: IBRAHIMPATNAM : RANGAREDDY DISTRICT. AT. IBRAHIMPATNAM.
O.S.NO.528 OF 2021
(OLD O.S.NO.934 OF 2020)

Between:-
Sattar Krish Vrutti ... Plaintiff
AND
Sattar Panduranga Reddy & Others ....Defendants

To
Sattar Panduranga Reddy, S/o. Sattar Buchi Reddy, aged about 51 years, Occ: Nil, R/o. Kothur village, Kandukur Mandal, Rangareddy District - 501359.

Please take notice that, the Plaintiff has filed a suit against you & others for the relief of partition and Separate Possession, in respect of the suit schedule lands, the said suit is pending, before the Hon'ble Additional senior Civil Judge Court, Ibrahimpatnam, Rangareddy District, At. Ibrahimpatnam, vide O.S.No.528/2021, and the same is posted on 06-02-2023, at 10.30 a.m. for your appearance and filing of writen statement.

Hence, you have to appear before the Hon'ble Additional Senior Civil Judge Court, Rangareddy District. At. Ibrahimpatnam, on 06-02-2023, at 10.30 a.m. by personally or through an Advocate. If you fail to appear on the said date time the matter will be heard and decided on merits.

//BY ORDER OF THE COURT//
MOKILLA SRINIVAS REDDY
Advocate
H.No.7-742, Opp: Government Junior College, Ibrahimpatnam, Rangareddy District - 501506

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIKARABAD
O.S.NO.113/2019

Between:-
Rukum Bai & Others ... Plaintiffs
AND
Vittal & Others ...Defendants

NOTICE

Vittal S/o Late Narayana, Aged about 34 years, Occ: Agriculture, R/o. Mominpet Village & Mandal, Vikarabad District, Telangana State. ....Defendant No.3

Please take notice that the Plaintiff herein has file suit for partition and separate possession before the Hon'ble Prl.Junior Civil Judge at Vikarabad and the Hon'ble court was pleased to post the above matter for appearance on 19.01.2023 and the Defendant No.1 hereby called upon to appear before the Hon'ble Court by person or through counsel by 10.30 A.M. otherwise the matter will be heard exparte.

This is for your information

//BY ORDER OF THE COURT//
Mohd.Rafi
Advocate
Opp: Sub Collector Office, A.G.Road, Vikarabad District

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM-XV ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DIST AT : IBRAHIMPATNAM.
O.S.NO. 34 OF 2023

Between:
1. PITLA RAM MURTHY,S/o Ramulu, aged about 63 years, Occu: Book Binder
2. PITLA ARPANA @MORA ARPANA, D/o Pitla Ram Murthy, aged about 43 years, Occu:
3. PITLA SWETHANA@NEELAM SWETHANA, D/o Pitla Ram Murthy, aged about 40 years, Occu: House wife All are R/o H.No 4-1-243, Hanuman Tekdi,Troop bazar, Nampally, Hyderabad, Telangana ......Plaintiffs

AND

1. The Tahsildar, Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist., Telangana
2. All Concerned .....Defendants

To
All Concerned

NOTICE

The plaintiffs have filed a Suit being O.S.No. 34 of 2023, on the file of the Hon'ble Prl. Junior Civil Judge-cum-XV Addl.Metropolitan Magistrate at Ibrahimpatnam for grant of Legal Heir/Succession Certificate declaring them as legal heirs of Late Pitla Sujatha W/o Pitla Ram Murthy was an absolute owner and possessor of Open Plot bearing Unit No.TS-103 (Part-B), admeasuring 240 Sq.Yards, equivalent to 200.67 Sq. Merets, in T-Phase Sy.No.318,Dream City-II (Sagar Block), Situated at Polkampally Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist., under the Gram Panchyath of Polkampally Village, Under SRO Ibrahimpatanam, Ranga Reddy Dist. and bounded by North: Unit No.TS-104, South:Unit No.TS-103 (Part-A), East: 40' Wide Road, West: Unit No.TS- 106 (Part),

The said case is posted to 27-01-2023 at 10:30 a.m. for appearance. Therefore, in this connection if any body / bodies are having any objections or claims to grant said Certificate infavour of plaintiffs shall appear before the above Hon'ble Court on the afore said date and time along with relevant documents. Thereafter, no claims will be entertained and matter will be decided according to law.

(BY ORDER OF THE COURT)
M/S Y.SRINIVASA CHARY
M.Surya Prkash Rao,Y.Surya Theja
M.Mahender
Advocates
#16-2-835/A/10, Near Masjid Quadaria, Saidabad, Hyderabad-59, TS
040-24063635 (C) 099480-91919

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : IBRAHIMPATNAM
O.S.No.430 of 2022

Between :-
1. Nomula Vani, W/o.Late Nomula Venugopal, Aged about 35 years, Occ:Business.
2. Nomula Likitha, D/o. Late Venugopal Aged about 17 years, Occ:Student.
3. Nomula Jeevan, S/o. Late Venugopal, Aged about 14 years, Occ:Student.
(all are residents of R/o.18-7-658/5, Ayodhaya Nagar, Chatrinaka, Charminar, Hyd-500053) .....Appellant/Petitioner

And

1. The Tahsildar, Ibrahimpatnam Mandal, R.R.District.
2. All concerned. .....Respondent/Respondent

Take notice that the Appellant/petitioner filed the above suit in O.S.No.430 of 2022 the same allowed by this Hon'ble court. The above O.S. Suit case is posted to 18-01-2023. The Respondent should appear before the Hon'ble court, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the open plot in survey No.41/56/A, and 41/58/A and 41/62/A and 41/56/A, Plot No.439 south part, extent 100 square yards, at Ramdaspally Village, Ibrahimpatnam, Ranga Reddy District, and bounded by: Boundaries for land in No.41/56/A, and 41/58/A and 41/62/A and 41/56/A,
North : Plot No.439 northern part
South : Plot No.440, East : Plot No.436
West : 33'Feet Wide Road

// BY ORDER OF THE COURT //
RAVI ANKURI
R/o.H.No.8-8-476/1, Sriram Nagar Colony, Kharmanghat,Saroornagar, Hyderabad-500035
Mobile No.9493603108
Counsel for the Appellant/Petitioner

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 215 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Choutuppal Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District. ...DISPUTANT

AND

1. Pothagalla Kumar, S/o. Baswaiah, Age above 45 years, Occ: Pvt Employee, R/o. H.No.6-297/7, Hasthinapuram Colony, Pochampally Village & Mandal, Yadadri Bhongir District.
2. Pandi Srinivas, S/o. Devaiah, Age above 48 years, Occ: Pointsman-A (SCR), R/o.H.No.4-70, EWS Colony, Ghatkesar, Ranga Reddy District.
3. Pothagalla Rama Chandraiah, S/o. Basavaiah, Age above 51 years, Occ: Pvt employee,R/o.H.No.2-8/1, Vidhya Nagar Colony, Choutuppal Village & Mandal, Yadadri Bhongir District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982,for the chit series TCUT10F Ticket No.22 Which was sanctioned bearing prior sanction order No.75/2019 on 23-03-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs. 74,512 -00 .You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator,Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 259 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District. ...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Panuganti Rajyam, W/o. Venkata Narsaiah, Age about 67 years, Occ: Pensioner,R/o. H.No.1-2-270/10/3/C/7/5, Venkateshwara Colony, Suryapet Town & Dist.
2. Ananthula Sreenu, S/o. Narayana, Age about 52 years, Occ: Business, R/o. H.No. 11-14-350/1, Sri Nagar, L.B. Nagar, Saroornagar, Ranga Reddy District.
3. Nagarjuna Anand Kumar, S/o. Satyanarayana, Age about 44 years, Occ: Business,R/o. H.No.3-1-69, M.R.O Office Road, Suryapet Town & District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPS11F Ticket No.03 Which was sanctioned bearing Vide PSC No.184/2018 dated on 28-06-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.

As on the date of filing disputed Claim is Rs. 24,735-00 . You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT,AT NALGONDA.
FILE No. A.A/CF/No. 213 Of 2022

Between:
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Choutuppal Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District. ...DISPUTANT

AND

1. Maragoni Narasimha Goud, S/o. Peddulu, Age above 37 years, Occ: Business, R/o. H.No. 3-111, Shanthi Nagar, Hayath Nagar, RangaReddy District.
2. Surukanti Madhava Reddy, S/o. Pandu Reddy, Age above 51 years, Occ: Business,R/o.H.No. 4-12-58/1, Arunodaya Colony, Bagyalathaar, Hayath Nagar, RangaReddy District.
3. Pedditi Bhagya, W/o. Srinu Reddy, Age above 38 years, Occ: Business, R/o. H.No.5-100, Gundlabavi Village, Choutuppal Mandal, Yadadri Bhongir Dist.
4. Gopi Ramanaih, S/o. Ramulu , Age above 50 years, Occ: Business, R/o.H.No.3-96/2, Dwaraka Venkata Sai Nagar,Munaganoor Village, Hayath Nagar Mandal, RangaReddy District.
5. Maragoni VijayaLaxmi, W/o. Narasimha Goud, Age above 34 years, Occ: Business, R/o. H.No. 3-111, Shanthi Nagar, Hayath Nagar, RangaReddy District.
6. Maragoni Balaraju,S/o.Peddulu, Age above 46 years, Occ: Business, R/o.H.No.1-62, Yellagiri village, Choutuppal Mandal, Yadadri Bhongir District.
7. Kandakatla Janga Reddy, S/o.Lachi Reddy, Age above: 49 years, Occ: Business,R/o.H.No.13-72, Kaithapuram Village, Choutuppal Mandal, Yadadri bhongir District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fun Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TCUT02P Ticket No.48 Which was sanctioned bearing prior sanction order No.352/2017 on 06-09-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.4,55,115-00

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 168 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD, Suryapet Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District. ...Disputant,

AND

1. Lunavath Ramu, S/o. Lalu , Age about 30 years, Occ: Security Gurd, R/o.H.No.5-92/A, Suryanaikthanda (V),Jajireddy gudem (M),Suryapet District.
2. Loonavath Krishna, S/o. Lasya, Age about 35 years, Occ: Conductor (T.S.R.T.C)-176822,R/o.H.No.6-33, Suryanaikthanda (V),Jajireddygudem (M),Suryapet District.
3. Lunavath Kasna, S/o.Ooda, Age about 49 years, Occ: Conductor (T.S.R.T.C)-215990, R/o.H.No.91, Thurkayamjal, Hyathnagar, Ranga Reddy District.
4. Badharavath Balaji, S/o.Panchya, Age about 47 years, Occ: Business,R/o. H.No.1-6-141/29/6/B4, Ward No.07, Sriram Nagar, Suryapet Town & District.
5. Lunavath Lalu, S/o. Uada, Age about 57 years, Occ: Agriculture,R/o.H.No.5-92/A, Suryanaikthanda (V), Jajireddygudem (M), Suryapet District. ...Opponents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FSPT34F Ticket No.02. Which was sanctioned bearing Vide PSC No.330/2016 dated on 23-11-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 42,110-00 .You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
XDISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 192 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Choutuppal Branch, Represented by its Legal Officer Sri. M.Narsima Raju,S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda town and District. ...Plaintiff/Disputant/Petitioner,

AND

1. Sheni Shobha Rani, W/o. Nagaraju, Age above 33 years, Occ: Business, R/o.H.No.2-57,02nd Ward, Kadavedi Village, Devaruppala Mondal, Jangam District.
2. Sheni Nagarajua, S/o. Lokanadham, Age above 37years, Occ: Business, R/o.H.No.2-57,02nd Ward, Kadavedi Village, Devaruppala Mondal, Jangam District.
3. Guntipalli Narender, S/o. Mallaiah, Age above 38 years, Occ: Business, R/o.H.No.2-75, VenugopalaSwamy Temple, Narmeta Mandal, Warangal District.
4. Panneeru Srinivas, S/o. Murali, Age above 44 years, Occ: TSRTC Driver-236153,R/o.H.No.2-83, R.T.C.Colony, Chengi cherla , Rangareddy District.
5. Seni Srinivas, S/o. Uppalaiah, Age above 45 years, Occ: Business, R/o.H.No.15-30,Ekashila College, Thorrur Town, Warangal District.

...Defendants/Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FCUT15H Ticket No.31 Which was sanctioned bearing Vide PSC No.285/2016 dated on 29-09-2016 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.As on the date of filing disputed Claim is Rs. 17,060-00 .You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 176 Of 2022

Between:-
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri. M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda town and District. ...Disputant/Petitioner,

AND

1. Beeravelly Srinivas Reddy, S/o. Laxma Reddy, Age about 50 years, Occ: Advocate, R/o. H.No. 1-6-141/9/2/1/F, Vidhya Nagar, Suryapet Town & District.
2. Beeravelli Ravinder Reddy, S/o. Krishna Reddy, Age about 45 years, Occ: Advocate, R/o. H.No. 2-3-4014, Plot No. 64, Near Saibaba Temple, Nagole Tatti Annaram, Ranga Reddy District.
3. Devaram Linga Reddy, S/o. Ram Reddy, Age about 53 years, Occ: Business, R/o. H.No. 16-2-754/A/23/1, Apau Colony, Near Park, Saidabad, Hyderabad. ...Opponents/Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series FSPT23F Ticket No. 19. Which was sanctioned bearing Vide PSC No.182/2015 dated on 31-07-2015 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 7,682-00 . You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/No. 203 OF 2022

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Suryapet-2 Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age: 39 years, R/o. Nalgonda Town & District. ...Disputant

AND

1. Budige Narender, S/o. Venkateswarlu, Age above 39 years, Occ: Pvt. Employee, R/o. H.No.1-6-110/1/2, C/o.Morishetty Suribabu, Near 60 feet Road Suryapet Town & District.
2. Gundagani Karuna Sri, D/o. Prabhakar, Age above 58 years, Occ: Teacher, R/o.H.No.1-6-110/1/2, 60 Feet Road, Suryapet Town & District.
3. Gundagani Upagnya, D/o. Krupakar, Age above 35 years, Occ: Pvt Employee, R/o.H.No.1-6-110/1/2, C/o.Morishety SuriBabu, 60 Feet Road, Suryapet Town & District.
4. Dongari Pavan, S/o. Venkataiah, Age above 39 years, Occ: S. I of Police, R/o.H.No.1-6-110/1/1, Near Ramlingeswara Theater, R.L Road, Suryapet Town & District.
5. Ittimalla Praveen, S/o. Yohan, Age above 39 years, Occ: Ast Divisional Engineer,R/o.Plot.No.73, Road No.8, Mallikarjuna Nagar, Chinthakunta, Mansoorabad,Ranga Reddy District.
6. Vangapalli Ramesh, S/o. Bixam, Age above 54 years, Occ: Teacher,R/o. P.No.304,Noothankal Village & Mandal, Suryapet District.
7. Dr.Asfiya Jabeen, D/o. Syeed Saleem, Age above 34 years, Occ: Dental Surgen , R/o.H.No.1-4-207/A, Kudakuda Road, Suryapet Town & District.

.......Opponents

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSUT01P Ticket No.29 Which was sanctioned bearing Vide PSC No. 145/2017 dated on 28-03-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 1,73,155-00 .

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-01-2023 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as ex-parte.


DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
NALGONDA DISTRITCT
DISTRICT REGISTAR OFFICE
MUNCIPAL COMPLEX NALGONDA.



'బాధితులకు అండగా ఉంటా'

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మోత్కూరులో నిరుపేద కుటుంబానికి చెందిన మాణిక్య అనంతయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయి విరిగిపోయింది. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి, బాధితున్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో చపలగుడెం సర్పంచ్ లక్ష్మణ్, బీసీ జిల్లా నాయకులు ధ్యనమొని శ్రీనివాస్, కండక్టర్ మల్లయ్య యాదవ్, వార్డుమెంబర్ సిత్వ బాలరాజు, బుగ్గోజి, గుళ్ళ గుర్రప్ప, ఆంజనేయులు, మల్లేష్, ఆఫ్జల్, నరేందర్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సౌరమ్మ, బోనమ్మలకు బోనాలు

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండలం గౌతపూర్‌లో బుధవారం ఘనంగా సౌరమ్మ బోనమ్మలకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజప్పగౌడ్, ఎంపీటీసీల పురం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి (సాయి రెడ్డి), బీఆర్ఎస్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ శకుంతల, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్



- ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-మర్పల్లి

వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలూ అందుబాటులో ఉంచుకోవాలని ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలూ అందుబాటులో పెట్టుకోవాలని వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



- మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

నవతెలంగాణ-పరిగి

పరిగి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కానికి కృషి చేస్తామని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. బుధవారం పరిగి పురపాలక సంఘ పరిధిలోని 1వార్డులో కౌన్సిలర్ మౌలానాతో కలిసి మున్సిపల్ చైర్మన్ ముకుందా అశోక్ కుమార్ పర్యటించారు. కాలనీలలో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న నీటి సమస్య, అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఈనెల 18 నుంచి ప్రారంభం కాబోయే కంటి వెలుగు ప్రోగ్రాం గురించి డాక్టర్‌తో మాట్లాడి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్పల్లి

మండల విద్యాధికారి విద్యాసాగర్,మర్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం ఆధ్వర్యంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ బుధవారం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.అరవింద్, జిల్లా కౌన్సిలర్ ఖాజా మొయినుద్దీన్, మండలాధ్యక్షులు కే రమేష్, మండల ప్రధానకార్యదర్శి రవి, మండల కార్యదర్శిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యాసాగర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యభివృద్ధికి కృషి చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.

చైల్డ్ లేబర్‌కు విముక్తి

నవతెలంగాణ-శంషాబాద్

చైల్డ్ లేబర్‌కు విముక్తి కల్పించిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండల పరిధిలోని రామంజపూర్‌లో మహమ్మద్‌గౌస్ ఖాన్ అనే వ్యక్తి ఫామ్ హౌస్‌లో కొన్ని రోజులుగా పశువుల కాపరిగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ సోహెల్ షఫీ పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న శంషాబాద్ డివిజన్ స్పెషల్ టీం పోలీస్ ఆఫీసర్లు కలిసి రామాంజాపూర్‌లోని మహమ్మద్ గౌస్ ఫామ్ హౌస్‌లో దాడి చేశారు. అక్కడ పశువులు మేపుతున్న బాలుని పట్టుకుని జువెనైల్ హోంకు తరలించారు. బాలుడిని పనిలో పెట్టుకున్న గౌస్ పై చైల్డ్ లేబర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'విద్యార్థులకు క్రీడల నిర్వహణ'



నవతెలంగాణ- తాండూరు రూరల్

షేక్ ఫాతిమా జయంతిని పుష్కరించుకుని తాండూరు మండలం జినుగుర్తి మోడల్ స్కూల్లో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వారం రోజులపాటు విద్యార్థులకు క్రీడలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా బుధవారం క్విజ్ పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. బిఆర్ఎస్వి స్టూడెంట్ తాండూర్ ఇన్‌చార్జీ జిలాని మాట్లాడుతూ..సమాజంలో మహిళలు నిర్భయంగా చదువుతున్నారంటే దానికి కారణం షేక్ ఫాతిమా సావిత్రిబాయి పూలే అన్నారు. వారి జీవిత చరిత్రపై విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరముందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ నర్సింలు, న్యాయవాది మల్లు యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌గా 'మహేన' బాధ్యతలు

నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూరు మండలం కరణ్‌కోట్ గ్రామ సమీపంలో వెలిసిన సిమెంట్ ఫ్యాక్టరీకి జనరల్ మేనేజర్‌గా మహేన బాధ్యతలు స్వీకరించారు. విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శరణప్ప కార్మికులు ఉన్నారు.



'గడపగడపకూ కాంగ్రెస్'



నవతెలంగాణ-కొడంగల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ ప్రణాళికను ఇంటింటికీ తీసుకెళ్దామని 'హాత్‌సే హాత్ జోడో అభియాన్' సన్నాహక సమావేశం బుధవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో కొడంగల్ మండలం లోని నాయకులతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండి యూసుఫ్‌లు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చేయడం, దేశాన్ని సమైక్యంగా ఉంచడం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి, గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర జనవరి 26 వరకు 36వేల కిలోమీటర్లు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 'హత్ సే హాత్ జోడో అభియాన్' పాదయాత్ర చేయాలని ఎఐసీసీ, టీపీసీసీని ఆదేశించిందన్నారు. జనవరి 26న ప్రతి గ్రామంలో భారత్ జోడో యాత్ర సందేశాన్ని, కాంగ్రెస్ రైతు డిక్లరేషన్, ధరణి పోర్టల్ రద్దు తదితర అంశాలతో గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి 26వ తేదీ తర్వాత గ్రామాల్లో జెండా పండుగ కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, కొడంగల్ పట్టణ అధ్యక్షులు నయుం, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు అబ్దులప్ప, కౌన్సిలర్ శంకర్ నాయక్, కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ప్రకాష్ రాజ్, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, రాము, చిన్నారెడ్డి, మైనారిటీ సెల్ మండలాధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- అప్పు కిందికి పంట పెట్టుబడి డబ్బులు
- ఉపాధ్యాయులు సెల్ఫోన్ వాడకం మానాలి
- త్వరలో భూ సమస్యల పరిష్కారం
- బెల్ట్ షాపులు, మత్తు పదార్థాలు అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు విఫలం
- ఎంపీపీ బట్టు లలిత రమేష్



నవతెలంగాణ-మర్పల్లి

మండల జిల్లా స్థాయి అధికారులు స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఎంపీపీ బట్టు లలిత రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం హాల్లో ఎంపీపీ బట్టు లలిత రమేష్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. బ్యాంకు రుణాలపై చర్చ జరుగుతుండగా బ్యాంకర్లు లక్షలు కోట్ల అప్పులు ముంచిన వారిని వదిలి పేద రైతులపై కక్ష సాధింపులు చేస్తున్నారని జడ్పీటీసీ మధుకర్ అన్నారు. ప్రభుత్వం పేద రైతుల కోసం పంట పెట్టుబడి ఇస్తే రైతుల ఖాతా నంబర్లు లాక్ చేసి అప్పు కిందికి పంట పెట్టుబడి జమ చేసుకోవడం సరికాదన్నారు. విద్యావ్యవస్థ పై చర్చ జరుగుతుండగా సర్పంచ్ నూరుద్దీన్ పలువురు సభ్యులు ఉపాధ్యాయులు ఎల్లప్పుడు ఫోన్లో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం లేదని విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఫోన్ వాడకం మానుకోవాలి అన్నారు, మండలంలో పలు భూ సమస్యలు ఉన్నాయని త్వరలోనే పరిష్కారానికి అవకాశం వస్తుందని తహసీల్దార్ శ్రీధర్ అన్నారు. అసైన్మెంట్ భూమి కుటుంబంలో ఒకరిపైనే ఉంటుందని అసైన్మెంట్ భూముల్లో ప్లాట్లు చేయరాదన్నారు. సర్వే కోసం నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని బిల్కల్ సర్పంచ్ శ్రీనివాస్ తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు సోహెల్ షరీఫ్, సూపరింటెండెంట్ కృష్ణారావు, మల్లికార్జున్, రైతుబంధు అధ్యక్షుడు నాయబ్‌గౌడ్, ఈసీ విట్టల్ రావు, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం జరుగుతుండగా పలువురు గౌరవ సభ్యులు, ఆయాశాఖల అధికారులు సమావేశం మధ్యలో బయటకు వెళ్లిపోవడంతో సభలో ఖాళీ కుర్చీలు ఉండడం గమనార్హం.

బీఆర్ఎస్, బీజేపీల నాటకాలు ఇక చెల్లవు



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కేశంపేట

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పడుతున్న నాటకాలు ఇకపై చెల్లవని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీరులపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ నియోజక వర్గం కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కార్య కర్తలను ఉద్దేశించి శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ నాటకాలను కట్టి పెట్టేందుకే కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారన్నారు. ఈ రెండు పార్టీలు 'దొందు దొందే' నని, ప్రజలను వేరువేరుగా ఉన్నట్టు మభ్యపెడుతూ నమ్మిస్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎవరి రాజకీయాలకూ బెదిరే ప్రసక్తే లేదని, ఇక ముందు అధికార పార్టీ అన్యాయాలను ఎదిరిస్తామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తకు ఎవరికి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- దోమ/కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో కరోనా సమయంలో ఉత్తమ సేవలందించినటువంటి కేఎస్ఆర్ ట్రస్ట్ చెర్మన్ శరత్ కుమార్ రెడ్డినీ అవార్డు కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కొండ బాలకృష్ణారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరోనా సమయంలో ఉత్తమ సేవలను గుర్తించి కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డినీ మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఏ చంద్రశేఖర రావు, జడ్పీ చెర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి కెఎస్ఆర్ ట్రస్ట్ చెర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఇలాంటి సేవాలాందించడం గర్వించదగ్గ విషయమని జిల్లా, నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంతూర్ సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంలో సంతూర్ సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కోట్‌పల్లి కిరాణా అసోసియేషన్ వారి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి కోట్ పల్లి ఎస్సై సత్యనారాయణ రాజు, ఏఎస్సై అంబదాసు, ఉప సర్పంచ్ రియాజుద్దీన్, వార్డు మెంబర్ రమేష్ సంతూర్ కంపెనీ ప్రతినిధులు రమేష్ కిరాణా అసోసియేషన్ తరపున శివకుమార్, గండి సురేష్, అనిల్, బద్రేశ్వర్, మల్లికార్జున్, కిషోర్ పాల్గొన్నారు. గ్రామీణ మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

- సీపీఐ(ఎం)నాయకులు శ్రీనివాస్



నవతెలంగాణ-తాండూరు

ఇల్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం వెంటనే డబుల్ డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల వెంటనే పంపిణీ చేయాలన్నారు. ఈ నెల 23న తాండూర్ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తు, పేద ప్రజల కడుపులు కొడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ప్రజలు యువకులు మేధావులు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజా పంపిణీ వ్యవస్థను కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) పిలుపునిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జైపాల్ దస్తప్ప పాల్గొన్నారు.

ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు శంషాబాద్ డీసీపీకి ఆహ్వానం



నవతెలంగాణ-శంషాబాద్

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలంలో నిర్వహించే జిల్లా స్థాయి భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సూరంపల్లి శివరాం పల్లిలోని విజయ్ ఆనంద్ క్రికెట్ గ్రౌండ్‌లో నేడు బుధవారం జరుగనున్నది. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్యఅతిథులుగా సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్‌తో పాటు శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ జగదీశ్వర్ రెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దత్తునాయక్, నర్ర గిరి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కేఎస్ఆర్ ట్రస్ట్



- ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- కుల్కచర్ల

నిరుపేదలకు కేఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు.కుల్కచర్ల మండలం ఘనపూర్‌లో నిరుపేదకుటుంబానికి చెందిన కౌలు రైతు మేకల రాములు పంట నష్టం రావడంతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి బుధవారం రాములు కుటుంబాన్ని పరామర్శించి, రాములు భార్య చంద్రకళకు రూ.15వేల ఆర్థికసాయం అందించారు. శరత్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... రాముడు రెండో కుమార్తెకు చదువుకయ్యే ఖర్చులు తామే భరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్, ఉపసర్పంచ్ వీరయ్య, బీజేపీ మండలాధ్యక్షులు మహిపాల్, పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చాపలగుడెం సర్పంచ్ లక్ష్మణ్, జిల్లా బీసీ నాయకులు ధ్యానమొని శ్రీనివాస్, రాంచంద్రయ్య, నరేష్ బిజేవైఎం మహిపాల్, బి.వెంకటయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ఎస్సై రవి గౌడ్



నవతెలంగాణ- కొడంగల్

నంబరు ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్స్ వంచినా, అడ్డుగా స్టిక్కర్స్ వేసి వాహనదారులు తమ వాహనాలు నడిపితే సీజ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కొడంగల్ ఎస్సై రవి గౌడ్ హెచ్చరించారు. బుధవారం కొడంగల్ పట్టణ చివరలో చిట్లపల్లి తాండకు వెళ్లే ప్రధాన కూడళ్లీ వద్ద ఎస్సై రవి గౌడ్ ఆధ్వర్యంలో, సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 23 వాహనాల పెండింగ్ చాలాన్లను పదివేల రూ.500 కట్టించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 38 వాహనాలకు చాలన్లు వేశామన్నారు. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. కొడంగల్ పట్టణ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్,డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తమన్నారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'యువత ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి'



నవతెలంగాణ-షాద్‌నగర్

యువత ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆటలతో మానసిక ఉల్లాసం ఉంటుందని కాస్లాబాద్ సర్పంచ్ మొకర్ల గోపాల్ అన్నారు. బుధవారం కాస్లాబాద్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి సర్పంచ్ మొకర్ల గోపాల్ 20 వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి ఉపసర్పంచ్ రాజేష్ రూ.12500 అందజేశారు. బహుమతుల సరిపడ డబ్బులు నరేష్ అందజేశారు. టీ షర్టులకు సరిపడా డబ్బులు గణేష్ అందజేశారు. ఆటలతో గెలుపోటములు సహజమని, గెలిచిన ఒదిన ఇక్కడివరకె పరిమితం కావాలని పిలుపునిచ్చారు. మొదటి బహుమతి రాజస్థాన్ రాయల్స్, రెండవ బహుమతి గుజరాత్ టైటాన్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యప్రమోదరావు, ఏపిఎం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పిజ్జా బ్రాండ్ గోపిజ్జా ఔట్ లెట్‌ను ప్రారంభం



- పాల్గొన్న సినీ నటి మధుశాలిని

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అత్యంత ప్రాచుర్యం పొందిన కొరియన్ హెచ్య పిజ్జా గోపిజ్జా తమ మొట్టమొదటి స్టోర్‌ను హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని శరత్ సిటీ మాల్, రెండో అంతస్తులో బుధవారం ప్రముఖ నటి మధుపాలినీ ముఖ్య అతిథిగా హజరై గోపిజ్జా ఔట్ లెట్‌ను ప్రారంభించారు. దేశపు మార్కెట్‌లో వేగంగా విస్తరించాలని ప్రణాళిక సిద్ధం చేసిన గోపిల్స్, హైదరాబాద్‌లో ప్రారంభించడం ద్వారా తమ తొలి అడుగు వేసిందని, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా దిగటి పల్లిలో కూడా ఓ బెట్ ప్రారంభించామని నిర్వాహకులు తెలిపారు. గోపిజ్జా తమ ప్రస్తుతం 20వ విజయవంతమైన స్టోర్స్ నుంచి వృద్ధి చెందిందని, ఈ క్రమం లోనే 2023 సంవత్సరానికి దేశ వ్యాప్తంగా 100 ఔట్‌లెట్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దక్షిణ కొరియాలో ఈ సంస్థ ఫౌండర్ జే.డోన్ (టీ) లిమ్ ఫుడ్ ట్రక్ వద్ద ఓ ఆలోచనలా ప్రారంభమైందని పేర్కొన్నారు. పిజ్జా ఇప్పుడు దక్షిణ కొరియా, సింగపూర్, ఇండోనేషియా, ఇండియా, హాంగ్కాంలో 200కు పైగా ఎక్కువ మంది అభిమానించే పిజ్జా బ్రాండ్గా నిలిచిందన్నారు.

నవచిత్రం

వందకి వంద శాతం అలరించే సినిమా


చిరంజీవి

'ఒకప్పుడు జాతీయ స్థాయిలో సినిమా అంటే బాలీవుడ్ అనేవారు. సహజత్వం, ప్రయోగాత్మక చిత్రాలకు కేరాఫ్‌గా మలయాళం, కన్నడ, బెంగాలీ సినిమాలు చెప్పుకునేవారు. అయితే ఇప్పుడు జాతీయంగానే కాదు అంతర్జాతీయంగా కూడా తెలుగు సినిమా కేంద్ర బిందువుగా నిలిచింది. మధ్యలో కొన్ని ఒడిదుడుకులకు లోనైనప్పటికీ తెలుగు సినిమా స్వర్ణయుగాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ కొనసాగింపులో నేనూ భాగమవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని చిరంజీవి చెప్పారు. చిరంజీవి, రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర) కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మించారు. ఈనెల 13న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి మీడియాతో షేర్ చేసుకున్న పలు విశేషాల సమాహారం..

- ప్రేక్షకులు, అభిమానులు నా నుండి ఏం కోరుకుంటున్నారో అది వందకి వందశాతం ఇవ్వాలనే ప్రయత్నంతో ఈ సినిమా చేశాను. ఇది కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది. మరోసారి వింటేజ్ చిరంజీవిని గుర్తు చేస్తుంది. 'ముఠామేస్త్రీ, ఘరానామొగుడు, రౌడీ అల్లుడు' లాంటి చిత్రాలను రీ కలెక్ట్ చేసుకునే అవకాశం ఇచ్చిందీ సినిమా. దర్శకుడు బాబీ తను నా అభిమానిగా నన్ను ఎలా చూపించాలనుకున్నాడో, అలాగే ప్రేక్షకులకు, నా అభిమానులకు ఏం కావాలనుకున్నాడో వాటిని స్క్రీన్ మీద ప్రజెంట్ చేశాడు. ఈ సినిమాలో రవితేజ పాత్ర కథకు మరింత బలం చేకూరుస్తుంది. తన పాత్రలో చాలా ఎమోషన్ ఉంటుంది.
- అలాగే ఎంటర్‌టైన్‌మెంట్ విషయానికొస్తే, ఒక ముఠామేస్త్రీ, ఘరానామొగుడు, అన్నయ్యలో ఫస్ట్ హాఫ్ క్యారెక్టర్ రైజేషన్‌తో పోల్చుకోవచ్చు. ఫ్యామిలీ, పిల్లలతో వెళ్తే చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాలో తొలిసారి శృతిహాసన్ నా సరసన నటించింది. ఆమె చక్కటి డాన్సర్. దేవిశ్రీ ఈ సినిమా మ్యూజిక్ కోసం మనసు పెట్టి చేశాడు. జాతీయ అవార్డ్ పొందిన నటుడు బాబీ సింహా ఈ సినిమాలో అద్భుతంగా చేశాడు.
- మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు చాలా అరుదుగా ఉంటారు. ఈ సంస్థ నుండి ఒకేసారి 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' సినిమాలు వస్తున్నాయనేసరికి చాలా హ్యాపీగా ఫీలయ్యాను. పండగ ఎన్ని సినిమాలైనా తీసుకుంటుంది. ఒక రోజు గ్యాప్ ఇస్తే గనుక ఏ సినిమా రెవెన్యూ ఆ సినిమాకి ఉంటుంది. అందుకే నేనే వెనుకకు జరుగుతానని చెప్పాను.
- టికెట్ రేటుని రూ. 25 పెంచుకునే వెసులుబాటు ఏపీ ప్రభుత్వం కల్పించింది. అలాగే ఆరు షోలు వేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించినందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు ధన్యవాదాలు.
- జీవితాంతం సినిమాతో మమేకం అవ్వాలనే ఉంది. ఈ విషయంలో హాలీవుడ్ స్టార్, దర్శకుడు క్లింట్ ఈస్ట్‌వుడ్ నాకు స్ఫూర్తి. సందర్భం, అవకాశం లభిస్తే కచ్చితంగా దర్శకత్వం వహిస్తా.



'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు ప్రతిష్టాత్మక గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కడం ఆనందంగా ఉంది. చిత్ర టీమ్‌కు నా అభినందనలు. ఇదొక చారిత్రక విజయం. దేశం గర్వించే విజయమిది.
- చిరంజీవి

ఆర్‌ఆర్‌ఆర్‌కు అరుదైన గౌరవం



కీరవాణి, రామ్‌చరణ్, రాజమౌళి, ఎన్టీఆర్

అంతర్జాతీయ స్థాయిలో 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుంటూ ఆస్కార్ అవార్డులకు ఒక్క అడుగు దూరంలో ఉంది. ఇందులో భాగంగా ఈ సినిమా 'గోల్డెన్ గ్లోబ్' వంటి మరో విశిష్ట పురస్కారాన్ని తన ఖాతాలో వేసుకుని అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది.
ఒరిజినల్ సాంగ్ విభాగానికిగానూ 'ఆర్‌ఆర్‌ఆర్' నుంచి 'నాటు నాటు' పాటకు ఈ పురస్కారం వరించింది. బుధవారం కాలిఫోర్నియాలోని ది బెవర్లీ హిల్టన్ వేదికగా జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు.
'నాటు నాటు'కు పురస్కారం ప్రకటించిన తరుణంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి చప్పట్లు కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్న కీరవాణి మాట్లాడుతూ, 'గోల్డెన్ గ్లోబ్‌ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవడం మరింత ఆనందంగా ఉంది. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి. పాటలో భాగస్వామ్యమైన రాహుల్ సిప్లిగంజ్‌కి ధన్యవాదాలు. నా శ్రమను, నాకు మద్దతు ఇచ్చిన వారిని నమ్ముకున్నాను. ఈ పాట విషయంలో నా తనయుడు కాలభైరవ అద్భుత సహకారం అందించాడు' అని తెలిపారు.
'నాటు నాటు' పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించగా, ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు.

ఆటలు

సిరీస్‌పై కన్నేసి..!

- శ్రీలంకతో భారత్ రెండో వన్డే నేడు
- మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

ఈడెన్‌గార్డెన్స్‌లోనే వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. గువహటిలో ఏకపక్ష విజయం సాధించిన రోహిత్‌సేన.. నేడు కోల్‌కతలో శ్రీలంకపై మరో మెరుపు విజయానికి రంగం సిద్ధం చేసుకుంది. భారత టాప్ ఆర్డర్ దూకుడు ఆతిథ్య జట్టుకు ఉత్సాహం ఇస్తుండగా.. నాయకుడు శనక మెరుపు ప్రదర్శనలు శ్రీలంక శిబిరంలో ఆశలు చిగురింపజేస్తున్నాయి. సిరీస్ కోసం భారత్, సమం కోసం శ్రీలంక నేడు ఈడెన్ గార్డెన్స్‌లో రెండో వన్డేకు సిద్ధమవుతున్నాయి.



నవతెలంగాణ-కోల్‌కత :

భారత్, శ్రీలంక చివరగా ఈడెన్‌గార్డెన్స్‌లో తలపడిన వన్డే (2014) మ్యాచ్‌లో రోహిత్ శర్మ రికార్డు 264 పరుగుల ద్వి శతకం బాదాడు. గువహటి తొలి వన్డేలో రోహిత్ శర్మ మెగా ఇన్నింగ్స్ దిశగా సాగాడు. గాయం నుంచి కోలుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావటం భారత్‌కు సానుకూలం. ఇక బ్యాటర్లు మూకుమ్మడిగా విఫలమవుతున్న వేళ శ్రీలంక కెప్టెన్ దసున్ శనక అద్వితీయ ప్రదర్శన చేస్తున్నాడు. లోయర్ ఆర్డర్‌లో శనక మెరుపులకు.. టాప్ ఆర్డర్‌లో మరో బ్యాట్ జతకలిస్తే ఈడెన్‌గార్డెన్స్‌లో పోరు కాస్త ఆసక్తికరంగా మారనుంది. సొంతగడ్డపై భారత్ మరోసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. భారత్, శ్రీలంక రెండో వన్డే పోరు నేడు.

ఈడెన్‌లోనే ముగిస్తారా? :

బంగ్లాదేశ్ చేతిలో వన్డే సిరీస్ ఓటమి అనంతరం.. స్వదేశంలో భారత్ పూర్తి భిన్నమైన ప్రదర్శన చేసింది. సుదీర్ఘ విరామం అనంతరం టాప్-3 బ్యాటర్లు పరుగులు మోత మోగించారు. బౌలర్లు కలిసికట్టుగా వికెట్ల వేట సాగించారు. లోయర్ ఆర్డర్ విలువైన పరుగులు జోడించింది. కొంతకాలంగా పేలవంగా రాణిస్తున్న రోహిత్ శర్మ ప్రియ ప్రత్యర్థి శ్రీలంకపై జూలు విదిల్చాడు. అచ్చొచ్చిన ఈడెన్‌లో కలిసొచ్చే ప్రత్యర్థిపై నేడు మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు రోహిత్. ఇషాన్ కిషన్ స్థానంలో తుది జట్టులో నిలిచిన శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. పరుగుల వేటలో వేగం తగ్గినా.. రోహిత్‌తో కలిసి మెప్పించాడు. ఇక విరాట్ కోహ్లి కెరీర్ 45వ వన్డే సెంచరీతో అలరించాడు. ఆ జోరు ఈడెన్‌లోనూ చూపిస్తాడేమో చూడాలి. కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ సైతం మంచి ప్రదర్శన చేశారు. కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో చోటు కోసం వేచి చూడాల్సిందే. ఇక బౌలింగ్ విభాగంలో యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్ పురోగతి సాధించాడు. ప్రసిద్ కృష్ణ స్థానంలో జట్టులోకి వచ్చిన ఉమ్రాన్ మాలిక్ మిడిల్ ఓవర్లలో చక్కగా రాణించాడు. నియంత్రణ సాధించినా.. వైవిధ్యంపై దృష్టి పెట్టాల్సి ఉంది. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమిలతో కలిసి మాలిక్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. అక్షర్ పటేల్‌కు తోడుగా చాహల్ ఉంటాడా? లేదా కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి.

పుంజుకుంటారా? :

తొలి వన్డేలో శ్రీలంక తేలిపోయినా.. పర్యాటక జట్టు శిబిరంలో సానుకూల అంశాలు ఉన్నాయి. ఓపెనర్ నిశాంక అర్ధ సెంచరీ సాధించాడు. ధనంజయ డిసిల్వ 40 బంతుల్లో 47 పరుగులు చేశాడు. కెప్టెన్ దసున్ శనక అజేయ సెంచరీ కొట్టాడు. కొండంత లక్ష్య ఛేదనలో లంకేయులు రేసు నుంచి నిష్క్రమించినా.. 320-340 పరుగుల ఛేదన భిన్నంగా ఉండేది. నేడు ఈడెన్‌గార్డెన్ వన్డేకు శ్రీలంక తుది జట్టులో మార్పులు చేర్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. సిరీస్‌పై ఆశలు సజీవంగా నిలవాలంటే శ్రీలంక బౌలర్లు స్ఫూర్తిదాయక ప్రదర్శన చేయాలి. ఇక శ్రీలంక స్పిన్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగ అంచనాలను అందుకోలేదు. వన్డే ఫార్మాట్‌లో హసరంగ గణాంకాలు ఆకట్టుకునేలా లేవు. 35 వన్డేల్లో 36.51 సగటుతో 39 వికెట్లు పడగొట్టాడు. అయినా, జట్టులో అతడే అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్. దీంతో శ్రీలంకకు హసరంగ అటు బ్యాట్‌తో, ఇటు బంతితో కీలకం కానున్నాడు. మహీశ్ తీక్షణ, చామిక కరుణరత్నె సైతం అంచనాలకు తగినట్టుగా రాణించాల్సి ఉంది.

పిచ్, వాతావరణం :

సుమారు ఐదేండ్ల విరామం అనంతరం ఈడెన్ గార్డెన్స్ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ మ్యాచ్‌లో భారత్ 252కు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా ఛేదనలో 202 పరుగులకే కుప్పకూలింది. నేడు వన్డే మ్యాచ్‌కు వర్షం సూచనలు లేవు. కానీ అతి శీతల వాతావరణం ఉండనుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, మహ్మద్ షమి, ఉమ్రాన్ మాలిక్, మహ్మద్ సిరాజ్, యుజ్వేంద్ర చాహల్.

శ్రీలంక : నిశాంక, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వ, దసున్ శనక (కెప్టెన్), వానిందు హసరంగ, దునిత్ వెల్లెంగె, చామిక కరుణరత్నె, కసున్ రజిత, దిల్షాన్ మధుశంక.

హైదరాబాద్ చిత్తు చిత్తుగా!

- ఇన్నింగ్స్ 57 పరుగుల తేడాతో ఓటమి



నవతెలంగాణ,హైదరాబాద్

రంజీ ట్రోఫీలో హైదరాబాద్ నాల్గో పరాజయం మూటగట్టుకుంది. మ్యాచ్ మ్యాచ్‌కు మరింత దిగజారిన హైదరాబాద్ ప్రదర్శన.. ఎలైట్ గ్రూప్-బిలో సౌరాష్ట్రతో మ్యాచ్‌కు మరింత దిగజారింది. జింఖానా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ రెండు రోజుల్లోనే పరాజయం పాలైంది. తొలుత తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 79 పరుగులకు కుప్పకూలింది. సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 327 పరుగుల భారీ స్కోరు చేసింది. హార్విక్ దేశాయ్ (81), చిరాగ్ జాని (68), షెల్డన్ జాక్సన్ (59), ధర్మేంద్రసిన్హ జడేజా (40)లు రాణించటంతో తొలి ఇన్నింగ్స్‌లో సౌరాష్ట్ర భారీ ఆధిక్యం దక్కించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. లంచ్‌కు ముందు రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన హైదరాబాద్ లంచ్ విరామ సమయానికి ఐదు వికెట్లు చేజార్చుకుంది. టీ విరామానికి ముందే హైదరాబాద్ ఆలౌట్ ఇన్నింగ్స్ 57 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. టి. సంతోష్ గౌడ్ (58, 125 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), చందన్ సహాని (49, 40 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), భవేశ్ సేత్ (30), రవితేజ (20) హైదరాబాద్ ఓటమి అంతరాన్ని తగ్గించారు. ఐదు మ్యాచుల్లో నాలుగు ఓటములతో హైదరాబాద్ ఎలైట్ గ్రూప్-బిలో చివరి స్థానానికి పరిమితమైంది.

సింధు పరాజయం

- మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్



కౌలాలంపూర్ : భారత స్టార్ షట్లర్ పి.వి సింధు పునరాగమనంలో తడబాటుకు గురైంది. గాయంతో కామన్‌వెల్త్ గేమ్స్ తర్వాత నుంచీ షటిల్ కోర్టుకు దూరమైన సింధు.. సుదీర్ఘ విరామం అనంతరం మలేషియా ఓపెన్‌లో రీ ఎంట్రీ ఇచ్చింది. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు మూడు గేముల మ్యాచ్‌లో పరాజయం పాలైంది. తొలి రౌండ్ మ్యాచ్‌లో 12-21, 21-10, 15-21తో రియో ఒలింపిక్స్ చాంపియన్ కరోలినా మారిన్ (స్పెయిన్) చేతిలో ఓటమి చెందింది. తొలి గేమ్‌లో ఓడిన సింధు.. రెండో గేమ్‌లో పుంజుకుంది. కానీ నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మారిన్ పైచేయి సాధించింది. 21-16తో మూడో గేమ్ నెగ్గి తర్వాతి రౌండ్‌కు చేరుకుంది. ఆరో సీడ్‌గా బరిలోకి దిగిన సింధుపై విజయంతో అన్‌సీడెడ్ మారిన్ ముఖాముఖి రికార్డును 10-5కు మెరుగుపర్చుకుంది. కిదాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్ సైతం మలేషియా ఓపెన్ నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

పృథ్వీ షా 379

అస్సాంతో ముంబయి రంజీ మ్యాచ్



గువహటి : ముంబయి చిన్నోడు పృథ్వీ షా (379, 383 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్స్‌లు) ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో అస్సాం బౌలర్లను ఊచకోత కోసిన పృథ్వీ షా 49 ఫోర్లు, 4 సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించాడు. కెప్టెన్ అజింక్య రహానె (191, 302 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ సెంచరీతో కదం తొక్కటంతో అస్సాంపై రంజీ మ్యాచ్‌లో ముంబయి భారీ స్కోరు సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో 687/4 వద్ద ముంబయి డిక్లరేషన్ ప్రకటించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి అస్సాం తొలి ఇన్నింగ్స్‌లో 129/1తో ఎదురీదుతుంది. అస్సాం మరో 558 పరుగుల తొలి ఇన్నింగ్స్ వెనుకంజలో కొనసాగుతోంది.



భారత్, న్యూజిలాండ్ వన్డే మ్యాచ్
13 నుంచి ఆన్‌లైన్‌లో టికెట్లు

హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు అజహరుద్దీన్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్ :

'గతంలో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకున్నాం. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భారత్, న్యూజిలాండ్ వన్డేకు మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఆన్‌లైన్ పద్ధతిలోనే పూర్తి టికెట్లు అమ్మకానికి ఉంచుతాం. బ్లాక్‌మార్కెట్‌లోకి టికెట్లు వెళ్లకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉన్నాయనే విషయం అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేస్తామని' హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అజహరుద్దీన్ అన్నారు. జనవరి 18న హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ తొలి వన్డేలో తలపడనున్నాయి. వన్డే మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను బుధవారం జరిగిన మీడియా సమావేశంలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అజహరుద్దీన్, మాజీ కార్యదర్శి ఆర్. విజయానంద్, సుప్రీంకోర్టు నియమిత పర్యవేక్షణ కమిటీ సభ్యుడు వంక ప్రతాప్‌లు వెల్లడించారు. రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్, క్రీడాశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలను కలిసిన అజహరుద్దీన్, విజయానంద్, వంక ప్రతాప్‌లు వన్డే మ్యాచ్‌ను సజావుగా నిర్వహించేందుకు సహాయ, సహకారం అందించాలని కోరారు.

జనవరి 13 నుంచి టికెట్లు : భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే టికెట్లను జనవరి 13 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు. జనవరి 13 నుంచి 16 వరకు నాలుగు విడతలుగా టికెట్లను పేటీఎం వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో అందుబాటులోకి తేనున్నారు. జనవరి 13న సాయంత్రం 5 గంటలకు తొలి విడతగా 6 వేల టికెట్లు, జనవరి 14న సాయంత్రం 5 గంటలకు రెండో విడతగా 7 వేల టికెట్లు, జనవరి 15న సాయంత్రం 5 గంటలకు మూడో విడతగా 7 వేల టికెట్లు సహా జనవరి 16న సాయంత్రం 5 గంటలకు నాల్గో విడతగా మిగిలిన మొత్తం టికెట్లను ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచనున్నారు.

ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఎల్బీ స్టేడియం, గచ్చిబౌలి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఫిజికల్ టికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ కౌంటర్ల వద్దకు ప్రవేశం కల్పించనున్నారు. ఆన్‌లైన్‌లో ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు టికెట్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉంది.

కాంప్లిమెంటరీ టికెట్లు 9695 : ఉప్పల్ క్రికెట్ స్టేడియం సీటింగ్ సామర్థ్యం 39112. ఇందులో నుంచి కాంప్లిమెంటరీ (ఉచితం) పాసుల రూపంలో 9695 టికెట్లు ఇవ్వనున్నారు. ఇవి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండవు. హెచ్‌సీఏ స్వయంగా అందిస్తుంది. మిగిలిన 29417 టికెట్లను ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టనున్నారు. సెప్టెంబర్‌లో భారత్, ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్ అనుభవాల దృష్ట్యా ఈ వన్డే మ్యాచ్‌కు ఆఫ్‌లైన్ పద్ధతిలో టికెట్లను అమ్మటం లేదు. హెచ్‌సీఏ క్లబ్ కార్యదర్శులు సైతం గరిష్టంగా 10 టికెట్లను మాత్రమే కొనుగోలు చేసేలా పరిమితి విధించారు.

టికెట్ ధర రూ.850 నుంచి.. : భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే మ్యాచ్‌కు పలు విభాగాలుగా ధరలను నిర్ణయించారు. పెవిలియన్ టెర్రస్ టికెట్ల ధరలను రూ.850, రూ.1000, రూ.1250గా నిర్ణయించారు. ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ టికెట్ ధరలను రూ.2500, రూ.5000, రూ.7500, రూ.9000, రూ.10000లుగా సీటింగ్ పొజిషన్ ఆధారంగా తేల్చారు. ఇక కార్పోరేట్ బాక్సుల టికెట్ ధరలు రూ. 17,700, రూ.20,650గా నిర్ణయించారు.

14న రానున్న కివీస్ ఆటగాళ్లు : హైదరాబాద్‌లో జనవరి 18న జరుగనున్న తొలి వన్డే కోసం న్యూజిలాండ్ జట్టు ఈ నెల 14న హైదరాబాద్‌కు చేరుకోనుంది. 15 సాయంత్రం నుంచి కివీస్ క్రికెటర్లు ప్రాక్టీస్ సెషన్‌లో సాధన చేయనున్నారు. జనవరి 16న భారత జట్టు గువహటి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రానుంది. 17న న్యూజిలాండ్ మధ్యాహ్నం సెషన్లో ప్రాక్టీస్ చేయనుండగా.. భారత జట్టు అదే రోజు సాయంత్రం సెషన్లో సాధన చేయనుంది. ఈ మేరకు ఇరు జట్ల బస, సాధనకు హెచ్‌సీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815